తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

గురువారం 19.02.2026 | సంపుటి : 12 సంచిక : 211 | పేజీలు : 12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698






## బంధుప్రీతి, పక్షపాతం ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపం లాంటివి

- హౌసింగ్ సొసైటీ ప్లాట్‌ల కేటాయింపులో అధికార దుర్వినియోగం ఆరోపణలు
- పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్యలు

దుస్తులను లాగడమూ అత్యాచార యత్నం కిందకే వస్తుంది : సుప్రీంకోర్టు

వార్త 2 లో

న్యూఢిల్లీ(జనంసాక్షి):బంధుప్రీతి అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓ శాపమని సుప్రీం కోర్టు పేర్కొంది. హౌసింగ్ సొసైటీ ప్లాట్‌ల కేటాయింపులో అధికార దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ విధంగా వ్యాఖ్యానించింది. వీటికి సంబంధించి పంజాబ్, హరియాణా హైకోర్టు ఇచ్చిన మిగతా 2లో..



## భారతీయ విద్యార్థులకు వీసా ప్రక్రియను సులభతరం చేస్తాం

- ఆంగ్లంలో బోధించాల్సిన కోర్సుల సంఖ్యను పెంచుతాం
- భారత విద్యార్థులకు ఫ్రాన్స్‌లో విద్యా అవకాశాలు పెంపొందించేందుకు వీసా, సోర్సింగ్ విధానాలను క్రమబద్ధీకరిస్తాం
- ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారతీయ విద్యార్థుల కోసం వీసా, అడ్మిషన్ ప్రక్రియను సరళీకరిస్తామని, అలాగే ఫ్రాన్స్‌లో ఇంగ్లీష్ మాధ్యమంలో బోధించే కోర్సులను పెంచుతామని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ బుధవారం ప్రకటించారు. 2030 నాటికి భారతీయ విద్యార్థుల సంఖ్యను ఏడాదికి 30,000కు పెంచడమే లక్ష్యంగా ప్రధాని మోదీతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. భారతదేశ మిగతా 2లో..



## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

- ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి
- నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

హైదరాబాద్(జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా మిగతా 2లో..

# గ్రీన్ ఎనర్జీతో సరికొత్త విప్లవం

### పట్టణాభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

- నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణలో గ్రీన్‌ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సాహిస్తున్నాం.ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే మా ప్రధాన లక్ష్యం.వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవు.తెలంగాణలో 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. - సీఎం రేవంత్ రెడ్డి

ముంబయి(జనంసాక్షి): గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తు న్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు మిగతా 2లో..



## భారత్–అమెరికా మధ్య సబ్–సీ కేబుల్ కనెక్టివిటీ

### ప్రధాని మోదీతో సుందర్ పిచాయ్ భేటి

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్–అమెరికా మధ్య సబ్–సీ కేబుల్ కనెక్టివిటీని (సముద్రగర్భంలో కేబుళ్లు) ఏర్పాటు చేయనున్నట్లు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య ఏఐ అనుసంధానత పెంచేందుకు సబ్‌సీ కేబుల్ రూట్‌లను వేయనున్నట్లు పేర్కొన్నారు. భారత్‌లో జరుగతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొన్న ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. భారత్–అమెరికాతో పాటు దక్షిణార్ధగోళంలోని పలు ప్రాంతాలను ఈ కేబుల్ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానత పెంచనున్నట్లు తెలిపారు. "ఏఐ అనేది అతిపెద్ద మార్పు. వైద్య రంగంలో పరీక్షలు, మిగతా 2లో..

## బాల్క సుమన్ అరెస్టు

14 రోజుల డిమాండ్ • బీఆర్ఎస్ ఆందోళనతో క్యాతన్‌పల్లిలో తీవ్ర ఉద్రిక్తత



మంచిర్యాలప్రతినిధి(జనంసాక్షి): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు. అయితే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తల ఆందోళనల మధ్యే మిగతా 2లో..

## కాంగ్రెస్‌వి అప్రజాస్వామిక, అహంకార చర్య

ఖండించిన బీఆర్ఎస్

## మంత్రి కాన్వాయ్ మీద దాడి చేయొచ్చా?

కాంగ్రెస్ కౌంటర్

2 లో..


## బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా యూనస్?



ఢాకా(జనంసాక్షి):బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన బీఎన్‌పీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ నూతన ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఇప్పటివరకు తాత్కాలిక ప్రభుత్వ సారథిగా ఉన్న మహమ్మద్ యూనస్ భవితవ్యంపై సందిగ్ధత ఏర్పడింది. ఈ క్రమంలోనే ఆయన బంగ్లాదేశ్ మిగతా 2లో..

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు • మంత్రి పొంగులేటి హెచ్చరిక



హైదరాబాద్(జనంసాక్షి): తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతిరతికరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మిగతా 2లో..



## దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

- రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం
- విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- లక్ష కోట్లకు పైగా నిధులతో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా మిగతా 2లో..

## చిన్నారి హత్యకేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య


చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసుల గుర్తింపు

అతనిది ఆత్మహత్యే అని ఎస్పీ నిర్ధారణ

అన్నమయ్య(జనంసాక్షి): మదనపల్లిలో ఏడేళ్ల చిన్నారి దారుణ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కులవర్ధన్ మృతదేహం కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో లభ్యమైంది. అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా గుర్తించారు. చిన్నారి హత్య కేసుపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియాతో మాట్లాడుతూ.. కురబలకోట మండలం కనసానిపల్లె చెరువులో మిగతా 2లో..

## ఇటు చర్చలు.. అటు యుద్ధ సన్నాహాలు

### పశ్చిమాసియాకు అమెరికా యుద్ధ విమానాలు



న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా– ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. అణుఒప్పందానికి సంబంధించి ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతున్న క్రమంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. 24 గంటల్లో దాదాపు 50 అత్యాధునిక ఫైటర్ జెట్లను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. దీంతో అగ్రరాజ్యం ఏ క్షణాన ఎలాంటి చర్యలకు దిగుతుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది.చర్చలు విఫలమైతే సైనిక చర్యకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి నుంచి ఇరాన్‌ను హెచ్చరిస్తున్నారు. జెనీవా వేదికగా ఇరుదేశాల మధ్య జరిగిన రెండో రౌండ్ చర్చలు కూడా ముగిశాయి. ఈ క్రమంలో యూఎస్ తన ఫైటర్‌జెట్లను పశ్చిమాసియాకు పంపడం గమనార్హం. ఈ తాజా చర్యలను అమెరికా అధికారిణి ఒకరు ధ్రువీకరించినట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. యూఎస్‌కు చెందిన ఎఫ్–22, ఎఫ్–16, ఎఫ్–35 వంటి ఫైటర్ జెట్‌లతో పాటు గగనతలంలోనే ఫ్యూయల్ నింపుకునే యుద్ధ విమానాలు మధ్యప్రాచ్యం వైపునకు వెళ్తున్నట్లు కొన్ని ఫ్లైట్ ట్రాకింగ్‌లు కూడా నివేదించాయి. ఇదిలా ఉండగా.. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ కరేబియన్ సముద్రం నుంచి పశ్చిమాసియా దిశగా వెళ్తుందని ఓ నేవీ అధికారి తెలిపారు. యుఎస్ఎస్ మహాన్, యూఎస్ఎస్ బెయిన్‌బ్రిడ్జ్, యూఎస్ఎస్ విన్స్టన్ చర్చిల్ వంటి మూడు గైడెడ్ క్షిపణి డిస్ట్రాయర్‌లతో మిగతా 2లో..

## భారత్ సాయం మాకు అత్యంత కీలకం

- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆ దేశం చేయూతనిస్తోంది
- భద్రతా మండలి వైఫల్యంవల్లే ఐరాసపై విమర్శలు
- ఐరాస చీఫ్ గుటెరెస్ స్పష్టీకరణ

న్యూయార్క్(జనంసాక్షి):అంతర్జాతీయ సమాజ అభ్యున్నతి కోసం శాశ్వత ప్రాతిపదికన భారత్ అందిస్తున్న సాయం తమకెంతో కీలకమని ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ స్పష్టం చేశారు. ప్రపంచంలో ఇప్పుడు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్రను పోషించే అత్యంత సానుకూల ధోరణి నడుస్తోందని మిగతా 2లో..

## ఇబ్రహీంపట్నం ఛైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

- స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ
- కిడ్నాపైన కౌన్సిలర్ యాదగిరి హాజరు
- స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు



ఇబ్రహీంపట్నం(జనంసాక్షి):ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ మిగతా 2లో..

## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ కుమ్మక్కయ్యారు

- తరచూ వారితో సమావేశం అవుతున్నారు
- విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది : కిరణ్ రిజిజు

వార్త 9 లో

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

రంగంలోకి దగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు

హైదరాబాద్/అమరావతి (జనంసాక్షి): ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 19.02.2026

# గ్రీన్ ఎనర్జీతో సరికొత్త విప్లవం

విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం, ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు.

## బంధుప్రీతి, పక్షపాతం ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపం లాంటివి

ఉత్తర్వులను పక్కనబెట్టిన న్యాయస్థానం.. ఆ కేటాయింపులను రద్దు చేసింది. హరియాణా అర్బన్ హౌసింగ్ సొసైటీలో రెండు లగ్జరీ ఫ్లాట్‌ల కేటాయింపులో అధికార దుర్వినియోగం జరిగిందంటూ స్థానిక ప్రభుత్వ ఉద్యోగి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు విచారించింది. "బంధుప్రీతి, పక్షపాతం అనేవి ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపం లాంటివి. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో ఈ వైఖరి అసహ్యకరంగా ఉంటుంది" అని జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

## దుస్తులను లాగడమూ అత్యాచార యత్నమే: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహిళ దుస్తులను పట్టుకొని లాగటం, వక్షోజాలను తాకడం అత్యాచారం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరిపింది. అసలేం జరిగిందంటే..?2021 నవంబరులో ఉత్తర్‌ప్రదేశ్ లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో అమ్మాయిని అసభ్యంగా తాకుతూ కల్వర్టు కిందకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడినుంచి పరారయ్యారు. ఈ కేసుపై గతేడాది అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పు వివాదాస్పదమైంది. మహిళ వక్షోజాలను తాకడం, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన అత్యాచారం కిందకు రాదంటూ కేసును కొట్టివేశారు.

## ఇటు చర్చలు..
## అటు యుద్ధ సన్నాహాలు

ఇది ప్రయాణిస్తుందని ఆయన వెల్లడించారు. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు పలు యుద్ధ విమానాలను ఇప్పటికే ఈ ప్రాంతంలో మోహరించిన సంగతి తెలిసిందే.

## భారతీయ విద్యార్థులకు వీసా ప్రక్రియను సులభతరం చేస్తాం

పర్యటనలో భాగంగా బుధవారం దిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి విద్య, శాస్త్రీయ సమావేశంలో మేక్రాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ క్యాంపస్‌లో ఆయన ప్రసంగిస్తూ, భారత్–ఫ్రాన్స్ విద్యా సంబంధాలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేక్రాన్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి, 'ఇండో–ఫ్రెంచ్ క్యాంపస్ ఆన్ ఏఐ ఇన్ గ్లోబల్ హెల్త్'ను ప్రారంభించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంచడానికి ఇది ఒక కీలక అడుగు అని అన్నారు. పరిశోధన, ఆవిష్కరణ, సామర్థ్య నిర్మాణం వంటి అంశాల్లో పరస్పర సహకారాన్ని మరింతగా పెంచడం దీని లక్ష్యమని పేర్కొన్నారు.మరోవైపు, ఫ్రాన్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారత విద్యార్థులకు ప్రపంచ స్థాయి బోధన, ప్రముఖ పరిశోధనా కేంద్రాల్లో పని చేసే అవకాశాలు లభిస్తాయని మెక్రాన్? చెప్పుకొచ్చారు. ఆంగ్ల మాధ్యమంలో విభిన్న కోర్సులు అందుబాటులో ఉంచడం ద్వారా భారత విద్యార్థులకు మరింత సౌలభ్యం కల్పిస్తామని వెల్లడించారు. 'మా వద్ద ఉత్తమ బోధన సదుపాయాలు ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పరిశోధనా కేంద్రాలు ఉన్నాయి. విద్యార్థులకు ఆంగ్లంలో కూడా విభిన్న కోర్సులు అందిస్తాం. ఉన్నత విద్యలో వారికి అవసరమైన అన్ని విధాల సహాయ, సహకారాలను అందిస్తాం' అని మెక్రాన్ హామీ ఇచ్చారు.అంతకుముందు, కూడా ముంబయిలో జరిగిన 'ఇండియా–ఫ్రాన్స్ ఇన్నోవేషన్ ఫోరమ్'లో మెక్రాన్ మాట్లాడారు. భారత్‌తో కుదిరిన రక్షణ సంబంధాలపై ఆయన ప్రస్తావించారు. 'నేల, నీరు ఆకాశం ఇలా అంతటా భారత్– ఫ్రాన్స్ ఒకరికొకరం సహాయ సహకారాలు అందించుకుంటున్నాం' అని మెక్రాన్? తెలిపారు. ఆవిష్కరణ అంటే కేవలం సాంకేతిక రంగంలో సాధించే విజయాలు మాత్రమే కాదని, అవి సామాన్య ప్రజల ప్రయోజనం కోసం, వారి జీవితాలను మెరుగుపరచడం కోసమని మెక్రాన్? పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మరింత ఆరోగ్యకరంగా, సురక్షితంగా మార్చడం కోసం అనే ఉమ్మడి ఆకాంక్షతోనే ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని వ్యాఖ్యానించారు.

## భారత్ సాయం మాకు అత్యంత కీలకం

తెలిపారు. దక్షిణార్ధ గోళ దేశాల పరిధిలో తొలిసారిగా భారత్ నిర్వహిస్తున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్–2026లో పాల్గొనేందుకు అమెరికాలోని న్యూయార్క్ నుంచి బయలుదేరే ముందు ఆయన పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో ఐరాస నిర్వహిస్తున్న పీస్ కీపింగ్ మిషన్లలో అత్యధికంగా 5వేల మంది భారత భద్రతా సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇందుకోసం భారత్‌కు ఐరాస సదా రుణపడి ఉంటుందని చెప్పారు. 2007లో లైబీరియాలో పీస్ కీపింగ్ మిషన్ కోసం పూర్తిగా మహిళలతో కూడిన తొలి పోలీస్ యూనిట్‌ను అందించిన ఘనత భారత్‌కే దక్కుతుందని తెలిపారు. జీ20 సదస్సును భారత్ నిర్వహించిన సమయంలోనే పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకున్నారని గుర్తు చేశారు. 'ఒక బాధ్యతాయుత ప్రజాస్వామిక దేశంగా, ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత్ చేయూత అందిస్తోంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మెజారిటీ వాటాను కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యధిక వాటాను భారత ఆర్థిక వ్యవస్థే కలిగి ఉంది' అని గుటెరస్ వ్యాఖ్యానించారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సంక్షోభాలు, అన్యాయాలు, అసమానతలు, పేదరికం, ఆకలి పెరుగుతున్నాయి. చాలా దేశాల్లో ఉగ్రవాద భూతం వేళ్లూనుకుంటోంది. ఈ నేపథ్యంలో యావత్ ప్రపంచం ఐక్యరాజ్య సమితివైపు చూస్తోంది. అయితే ఐరాస అంటే కేవలం భద్రతా మండలి ఒక్కటే కాదు. 193 దేశాలకు ప్రాతినిధ్యం ఉంది. వీటికి సమానమైన ప్రాధాన్యం ఉంటుంది. కానీ.. భద్రతా మండలి కొన్ని దేశాలకే పరిమితం అయినందువల్లే ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అది సరైన నిర్ణయాలను తీసుకోలేకపోతోంది. కేవలం భద్రతా మండలి వైఫల్యం కారణంగానే ఐరాస విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది' అని ఆంటోనియో వ్యాఖ్యానించారు. దిల్లీ వేదికగా జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమిట్–2026' వస్తున్న గుటెరస్.. దిల్లీ వేదికగా జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమిట్–2026' వస్తున్న గుటెరస్.. రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీలతో భేటీ కానున్నారు. సదస్సులో పాల్గొనే అంతర్జాతీయ టెక్ కంపెనీల ప్రముఖులతోనూ ఆయన సమావేశమవుతారు. ఐరాస ఏర్పాటు చేసిన 'ఇంటర్నేషనల్ సైంటిఫిక్ ప్యానల్ ఆన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' సభ్యులతో దిల్లీలో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. ఈ ఐరాస విభాగంలో ఉన్న 40 మంది టెక్ నిపుణుల్లో ఐఐటీ మద్రాస్‌కు చెందిన బాలరామన్ రవీంద్రన్‌కు చోటు లభించింది.

## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.కాగా రంజాన్ నెలవంక భారత్‌లో ఇవాళ కనిపించింది. దీంతో నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. మొత్తం నెల పాటు ప్రత్యేక నమాజ్‌లు జరగనున్నాయి.

## బాల్క సుమన్ అరెస్టు

సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ఆస్పత్రికి తరలించారు. దీంతో క్యాతనపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మంగళవారం ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై క్యాతనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు పోలీసులు భారీగా తరలివచ్చారు. ఆయన నివాసం చుట్టూ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకుని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. చివరకు బీఆర్ఎస్ శ్రేణులను చెదరగొట్టిన పోలీసులు సుమన్‌ను అరెస్ట్ చేశారు.

బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో జరిగిన ఘటనల్లో బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం మంచిర్యాల మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా.. బాల్క సుమన్ సహా నలుగురికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసులపై దౌర్జన్యం చేశారని, విధులను అడ్డుకున్నారని మంగళవారం బాల్క సుమన్‌పై శ్రీరాంపూర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులోనే పోలీసులు అరెస్టు చేశారు.

## కాంగ్రెస్‌వి అప్రజాస్వామిక, అహకారం చర్య

**హైదరాబాద్ (జనంసాక్షి):**క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసన సభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు.

## మంత్రి కాన్వాయ్ మీద దాడి చేయొచ్చా?:కాంగ్రెస్

మంచిర్యాల(జనంసాక్షి):బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ తీరుపై తెలంగాణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమన్ తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఇదేం పద్ధతని.. ఈ విషయంలో బాల్క సుమన్‌ని హరీశ్‌రావు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. బుధవారం క్యాతనపల్లిలో మీడియాతో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. క్యాతనప్లలెలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. సుమన్ దౌర్జన్యం అందరూ చూశారన్నారు. సుమన్ ఆరోపణలన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. ఆయన రెచ్చగొట్టి డ్రామాలు చేస్తున్నారని ఆగ్రహించారు.

## భారత్-అమెరికా మధ్య సబ్-సీ కేబుల్ కనెక్టివిటీ

చికిత్సలు, రైతులకు రియల్ టైమ్ హెచ్చరికలతో అలర్ట్‌లు ఇవ్వడం వంటి వాటిలో ఏఐ సహాయపడనుంది. ఎన్నో సవాళ్లను పరిష్కరించనుంది" అని చెప్పారు. భారతదేశ ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో గూగుల్ భాగస్వామ్యం కానుందన్నారు. భారతదేశ వైవిధ్యం, లాంగ్వేజ్ ఎకోసిస్టమ్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్నోవేషన్‌కు బలమైన పునాది అని పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణలో భాగంగా గూగుల్ ఏఐ ప్రొఫెషనల్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఏమిటీ సబ్–సీ కనెక్టివిటీ?

భారత్– అమెరికా మధ్య కనెక్టివిటీలో భాగంగా కొత్త సబ్‌సీ కేబుల్ రూట్లు, ఫైబర్–ఆప్టిక్ రూట్లు, అంతర్జాతీయ ల్యాండింగ్ స్టేషన్లను అభివృద్ధి చేస్తారు. ఇందుకోసం రాబోయే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లను భారత్‌లో గూగుల్ వెచ్చించనుంది. దీనివల్ల భారత్– అమెరికాతో పాటు దక్షిణార్ధగోళంలోని ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్‌కు కూడా కనెక్టివిటీ పెరుగుతుంది. నెట్‌వర్క్ రీచ్, రియబలిటీ పెరుగుతుంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా భారత్ నుంచి సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాకు మూడు సబ్‌సీ రూట్లు ఏర్పాటు చేయనున్నారు. అమెరికా– భారత్ మధ్య దక్షిణర్ధగోళంలోని ఇతర ప్రాంతాలను కలుపుతూ నాలుగు స్ట్రాటజిక్ ఫైబర్ ఆప్టిక్ రూట్లను ఏర్పాటు చేస్తారు. ముంబయి, చెన్నైలో ఉన్న ల్యాండింగ్ పాయింట్లపైనే పూర్తిగా ఆధారపడకుండా విశాఖపట్నంలో కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వేను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల డేటా ట్రాన్స్‌ఫర్ వేగం పెరుగుతుంది. నెట్‌వర్క్ అంతరాయాలు తగ్గుతాయి. భారతదేశ డిజిటల్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా యూనస్..?

అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ పదవి నుంచి దిగిపోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ పదవీకాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. గతంలో పలుమార్లు యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం గౌరవం ఇవ్వట్లేదని.. ఫిబ్రవరిలో బంగ్లా ఎన్నికలు జరిగిన అనంతరం పదవికి రాజీనామా చేస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే యూనస్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

# దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ పక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించా లని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకు మార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷–దదెలు చెల్లిస్తుంది. ఈసారి బ్జడెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మీ నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యా యులను గుర్తించి హైదరాబాద్ నుంచి పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబో తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మిం చి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని మంత్రి అడ్లూరి తెలిపారు.

## చిన్నారి హత్యకేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య

బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని కులవర్ధన్‌గా అతని బంధువులు గుర్తించారని ఎస్పీ చెప్పారు. మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. కులవర్ధన్ బంధువులు వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. మంగళవారం కులవర్ధన్‌ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా.. పోలీసుల నుంచి తప్పించుకుని అతడు పారిపోయాడని తెలిపారు. అతని ఆచూకీ కోసం మూడు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం ఉదయం చెరువులో కులవర్ధన్ మృతదేహం తేలినట్లు తెలిసిందన్నారు. ప్రాథమిక విచారణలో అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడించారు.అన్నమయ్య జిల్లా మదనపల్లిలో దారుణ హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలు మధ్య ముగిశాయి. మదనపల్లిలో ఏడేళ్ల బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ హత్యకు గురైన బాలిక అంత్యక్రియలు ఆమె స్వగ్రామమైన కడప జిల్లా వీరబల్లి మండలం రాగిమానుదిన్నెపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియలకు బంధువులు, స్థానికులు, అన్నమయ్య, కడప జిల్లాల టీడీపీ నేతలు హాజరయ్యారు. అందరూ కన్నీటితో బాలికకు చివరి వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు ముందే, ఈ కేసులో నిందితుడు కులవర్ధన్ మృతిచెందాడు. అన్నమయ్య జిల్లా కరసానివారిపల్లి చెరువులో అతడి మృతదేహం లభించింది. స్థానికుల సమాచారంతో ముదివేడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తున్నారు.

## ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహా ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ–మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

తెలంగాణ రాజ పత్రం
The Telangana Gazette
PART- 1 EXTRAORDINARY PUBLISHED BY AUTHORITY
District Gazette No.A3/20/2026 Dated: 16.02.2026
తెలంగాణ ప్రభుత్వము
భూసేకరణ అధికారి మరియు సబ్ కలెక్టర్, కల్లూరు వారి ప్రాథమిక ప్రకటన
ఫారం-6
భూసేకరణ పునరుపాధి కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు సబ్ రూల్ (1) ఆఫ్ రూల్ (19) అనుసరించి
కలెక్టర్ ఫైల్ నెం.ఐ1/75654/2024 తేది: 16-02-2026
ఉప కలెక్టర్/ఎల్ఏఓ, కల్లూరు ఫైల్ నెం.ఎ/1202/2025 తేది: 11-02-2026
తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, ఖమ్మం గారు దిగువ నిర్దిష్టపరిచిన ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని పెనుబల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము ఎ. 2.39 1/2 గుం. నిమిత్తం అనగా SRLIP (సీతారామ లిఫ్ట్ నీటి పారుదల ప్రాజెక్టు) కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినది.
RFCTLA & R&R (తెలంగాణ సవరణ), 2016 (చట్టం నెం. 21 2017)లో III.ఎ లోని సెక్షన్ 10ఎ(బి) ద్వారా అందించబడిన అధికారాలను అమలు చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం G.O.Ms. No. 38 నీటి పారుదల & CAD (LA R&R/A2), తేది 30.06.2017, భూసేకరణ, పునరావాసం మరియు పునరుపాధి చట్టం, 2013లో న్యాయమైన పరిహారం పారదర్శకత హక్కు యొక్క అధ్యాయం II మరియు III యొక్క నిబంధనల దరఖాస్తు నుండి సీత రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మినహాయింపు ఇవ్వబడింది.
కావున ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని పెనుబల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు ఎ. 2.39 1/2 గుం.గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం, ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.
షెడ్యూలు
గ్రామము:పెనుబల్లి మండలము: పెనుబల్లి జిల్లా: ఖమ్మం

| క్ర. సం | సర్వే నెంబరు | [illegible] | [illegible] | సేకరించవలసిన విస్తీర్ణం ఎ. గుం | అనుభవదారు/ పట్టేదారు యొక్క పేరు మరియు చిరునామా | తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 45/2 | పట్టా | మెట్ట | 0.17 1/4 | చిన్నం శ్రీను తండ్రి వీరయ్య | 42/2 | 45/1 | 45/1 | 45/1 | మామిడిచెట్లు-8, పైప్‌లైన్-160 అడుగులు |
| 2 | 45/2 | పట్టా | మెట్ట | 0.03 | చిన్నం మల్లయ్య తండ్రి వీరయ్య | 42/2 | 45/1 | 45/1 | 45/1 | మామిడిచెట్లు-3, పైప్‌లైన్-70 అడుగులు |
| 3 | 45/2 | పట్టా | మెట్ట | 0.00 3/4 | బోలా వీరప్ప తండ్రి వెరయా | 42/2 | 45/1 | 45/1 | 45/1 | లేవు |
| | మొత్తం | | | 0-21 | | | | | | |
| 4 | 42/2 | పట్టా | మెట్ట | 0.13 3/4 | బోలా వీరప్ప తండ్రి వెరయా | 41/2 | 45/2 | 42/1 | 42/3 | టేకు చెట్లు-9, జామున్(గిన్నె)-3, తాటి-2, వేప-2, చింత-1. అడవికర్జూరం-4 |
| 5 | 42/2 | పట్టా | మెట్ట | 0.00 1/2 | బోలా ముత్తయ్య తండ్రి వీరయ్య | 41/2 | 45/2 | 42/1 | 42/3 | టేకు చెట్లు-5, చింత-1 |
| 6 | 42/2 | పట్టా | మెట్ట | 0.15 3/4 | మాయర వెంకటేశ్వరరావు తండ్రి శ్రీను | 41/2 | 45/2 | 42/1 | 42/3 | లేవు |
| | మొత్తం | | | 0-30 | | | | | | |
| 7 | 41/2 | పట్టా | మెట్ట | 0.13 3/4 | మాయర వెంకటేశ్వరరావు తండ్రి శ్రీను | 40/2 | 42/2 | 41/1 | 41/3 | ఆయిల్ పామ్-65, టేకు-11, అడవి ఖర్జూరం-1, వేప-1, పైప్‌లైన్-70 అడుగులు,డ్రిప్ పైప్‌లైన్-120 అడుగులు |
| 8 | 41/2 | పట్టా | మెట్ట | 0.12 1/2 | మాయర శ్రీను తండ్రి వెంకయ్య | 40/2 | 42/2 | 41/1 | 41/3 | లేవు |
| 9 | 41/2 | పట్టా | మెట్ట | 0.10 1/4 | అచ్చాని విజయ లక్ష్మి భర్త నాగేశ్వరరావు | 40/2 | 42/2 | 41/1 | 41/3 | లేవు |
| | మొత్తం | | | 0-26 | | | | | | |
| 10 | 40/2 | పట్టా | మెట్ట | 0.19 1/2 | అచ్చాని విజయ లక్ష్మి భర్త నాగేశ్వరరావు | 38/2 | 41/2 | 40/3 | 40/1 | తాటిచెట్లు-6, టేకు-1, వేప-1 |
| | మొత్తం | | | 0-19 1/2 | | | | | | |
| 11 | 38/2 | పట్టా | మెట్ట | 0.14 | సానిక వెంకటేశ్వరరావు తండ్రి వెంకయ్య | 38/2 | 40/2 | 38/3 | 38/1 | మామిడిచెట్లు-9,ఫెన్సింగ్-16 రాళ్లు,పైప్‌లైన్-70 అడుగులు, డ్రిప్ పైప్‌లైన్-120 అడుగులు |
| 12 | 38/2 | పట్టా | మెట్ట | 0.09 | సానిక పాపయ్య తండ్రి ముత్తయ్య | గ్రామ హద్దు | 40/2 | 38/3 | 38/1 | మామిడిచెట్లు-1,పైప్‌లైన్-180 అడుగులు డ్రిప్ పైప్‌లైన్-180 అడుగులు పైప్‌లైన్-90 అడుగులు |
| | మొత్తం | | | 0-23 | | | | | | |
| | మొత్తం విస్తీర్ణం | | | 2.39 1/2 | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013), 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.
భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, ఖమ్మం మరియు భూసేకరణ అధికారి మరియు ఉప కలెక్టర్, కల్లూరు వారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళల్లో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, ఖమ్మం వారు, భూసేకరణ అధికారి మరియు ఉప కలెక్టర్, కల్లూరు వారిని మరియు సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ -12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుంచి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు / అమ్మకాలు / తాకట్టుకు మొదలగు చర్యలు చేపట్టరాదు.
భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్-(15) ప్రకారం, జిల్లా కలెక్టర్, ఖమ్మం / భూసేకరణ అధికారి, మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, కల్లూరు గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (6) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి యున్నది.
సం/- సబ్ కలెక్టర్ కల్లూరు
సం/- అదనపు కలెక్టర్, ఖమ్మం
సం/- కలెక్టర్ ఖమ్మం జిల్లా
DIPR RO.No.1199/LA/PP/Advt/Pub/2025-26

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY


# ఏఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

- ప్రధాని మోడీతో భేటీ అయినట్లు వెల్లడి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగంగా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు. ఈ సదస్సులో 110కి పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి.

# అట్రాసిటీ బాధితులకు ఇండ్ల పంపిణీ

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నేరాలపై మంత్రి అడ్లూరి సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు మంత్రి అడ్లూరి. లక్ష్మణ కుమార్ ఇళ్ల ను పంపిణ్ణ చేశారు. ఈ కార్యక్రమం మల్కాజ్గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక నేరాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులకు మంత్రి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం బాధితులకు దళిత, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు, న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరిస్తూ వారికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం బాసటగా నిలుస్తుందని మంత్రి శ్రీ లక్ష్మణ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ బాధితులకు తగు న్యాయం చేసేలా చొరవ తీసుకోవాలని మంత్రి కోరారు. అనుకోకుండా దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగినప్పుడు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అన్నారు. కేవలం డబుల్ బెడ్ రూమ్ లతో కాకుండా సంక్షేమ శాఖ ద్వారా బాధితులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాలతో పాటు ఇతర సహాయం, సబ్సిడీ పరంగా అందించేందుకు, జీవనోపాధి కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. కనుండి బాధితులకు ఎలాంటి ఆలస్యం జరగకుండా టైం బౌండ్ ప్రోగ్రాం రూపొందించుకొని వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పక్కదారి పట్టకుండా బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవమానం నష్టం జరిగిన బాధితులకు పిసిఆర్ పిఓఏ ఆక్ట్ చట్టం ప్రకారం న్యాయం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బాధితుల పక్షాన నిరంతరం వారికి సహాయ, సహకారాలు అందిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి దాడులు గాని ఇబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పడితే, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికా రులకు ఆదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి వాస్తవంగా నష్టపోయిన వారికి వీలైనంత త్వరగా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అడ్లూరి ఆదేశించారు. దళిత, గిరిజన వర్గాలు చదువు వల్ల గొప్పగా రాణించగలుగుతారని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను నిర్మాణం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో బృహతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మంత్రి అన్నారు. మంచి భవిష్యత్తు ఇవ్వటం మూలానే ఈ వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకుంటారని మంత్రి తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి, బ్జడెట్లో నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ పిల్లలు గొప్పగా చదువుకుని రాణించగలరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తీకరించారు. చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీలకు ఎలాంటి నష్టం ఇబ్బంది కలిగిన తాను ఎల్లప్పుడూ అండగా మంత్రి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా 194 మంది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 30 లక్షల విలువగల ఇళ్లను మంత్రి చేతుల మీదుగా బాధపెట్లకు అందజేయడం జరిగింది. ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాంస్కృతిక సారధి గుమ్మడి వెన్నెల, కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్కాజ్గిరి అవినాష్ మహంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చౌదరి, ఉప్పల్ జోన్ డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, మల్కాజ్గిరి జోన్ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీధర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఎన్జీవో బిట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ



- ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి
- ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం

విశాఖపట్నం, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# గొంతునులిమి భార్య హత్య

ఇస్రో మాజీ ఉద్యోగి అరెస్ట్

బెంగళూరు, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ ఉద్యోగి ఒకరిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరులోని తమ అపార్ట్‌మెంట్‌లో భార్యను గొంతునులిపి హత్య చేశారనే కారణంగా ఈ అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడుని 65 ఏళ్ల నాగేశ్వరరావుగా గుర్తించారు. అవలహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బొమ్మెలహళ్లి ఏరియాలో ఉంటున్న నాగేశ్వరరావు తన భార్య సంధ్యశ్రీని టవలుతో గొంతు నులిమి హత్య చేశారని, ఘటనా స్థలిలోనే ఆయనను కస్టడీలోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, నిందితుడు తీవ్ర మానసిక ఒత్తిడితో ఉన్నారని, చికిత్స కూడా తీసుకుంటున్నారని తెలుస్తోంది. మొదట తన భార్యను చంపి తాను కూడా చనిపోవాలని ఆయన ప్లాన్ చేశారని, ప్రస్తుతానికి వేరే ప్రధాన కారణమేదీ కనిపించడం లేదని డీసీపీ (వైట్‌ఫీల్డ్) సైదులు తెలిపారు. హత్య అనంతరం నిందితుడు అపార్ట్‌మెంట్ నుంచే ఆ సమాచారాన్ని తెలిసిన వ్యక్తికి చెప్పడంతో పోలీసులకు సమాచారం వెళ్లినట్టు తెలుస్తోంది. అవలహళ్లి పోలీసు బృందం ఘటనా స్థలికి చేరుకుని సంధ్యశ్రీ హత్యను ధ్రువీకరించింది. రావును కస్టడీలోకి తీసుకుంది. కాగా, ఈ దంపతులకు ఒక కుమార్తె ఉన్నారు. అమెరికాలో ఉంటున్న ఆమెకు పోలీసులు సమాచారం తెలియజేశారు. ఈ ఘటనను హత్య కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తండ్రీకూతురు ఎంపిక



పాలకుర్తి, ఫిబ్రవరి 18(జనంసాక్షి) మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన బాలబోయిన సందీప్, బాలబోయిన స్మైలిక రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జనగాం లో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్బాల్ పోటీల్లో తండ్రి సందీప్, కూతురు స్మైలిక పాల్గొన్నారు. పురుషుల విభాగంలో పాల్గొని సందీప్ మంచి ప్రతిభ కనబరచగా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. మహిళల విభాగంలో పాల్గొన్న స్మైలిక ఉత్తమ ప్రతిభ కనబరచగా ఎంపికైంది. తండ్రి, కూతురు ఇద్దరు ఈ నెల, మెదక్లో 20 నుంచి 23 వరకు జరుగనున్న సీఎం కప్ చాంపియన్ షిప్లో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎం పికైన సందీప్, స్మైలికను గ్రామస్తులు అభినందించారు.

# వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమయపాలన పాటించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి




వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది బయోమెట్రిక్ విధానం ద్వారా సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు, వైద్య సలహాలు సమగ్రంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధుల నివారణ, మాతా-శిశు సంరక్షణ, రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం, కిశోర ఆరోగ్య కార్యక్రమం తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించ ుకోవాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనధికారిక సిజేరియన్ ఆపరేషన్లు, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వైద్య రంగంలో పారదర్శకత, నాణ్యత, ప్రజలకు సులభ ప్రాప్తి లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ, విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా. ప్రకాష్, డా. కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డా. ఇగ్భత్ అహ్మద్, డా. సరిత, డా. ప్రసన్నలక్ష్మి, డా. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగుబోతు భర్తను హత్య చేసిన భార్య

- చున్నీతో ఉరి బిగించి హత్య

హైదరాబాద్, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : హైదరాబాద్ పాతబస్తీలో దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను భార్య దారుణంగా హత్య చేసింది . పాతబస్తీ భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు మహమ్మద్ ఇషాక్‌గా పోలీసులు గుర్తించారు. అతడు ఆటోనడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇషాక్ మద్యానికి బానిసవడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేవని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే గత రాత్రి కూడా ఇరువురి మధ్య వాగ్వివాదం చెలరేగినట్లు తెలుస్తోంది. దీతో, మద్యం సేవించి రోజూ గొడవపడుతున్న భర్తను నిద్రలో ఉండగానే చున్నీతో గొంతు బిగించి హత్య చేసింది భార్య నూర్జహాన్ బేగం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద పట్టణంలో చేపట్టి కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# పెన్షనర్ల ధర్నాతో ఉద్యోగులకు కనువిప్పు కలిగించాలి

- ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి
- ఇందిరాపార్కు వద్ద ఆల్ పెన్షనర్స్ మహాధర్నా



హైదరాబాద్ (జనంసాక్షి) : పెన్షనర్ల ధర్నాతో ఉద్యోగులకు కనువిప్పు కలిగించాలని ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. ధర్నా చౌక్, ఇందిరా పార్కు వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. టిజిఈ జేయేసీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు, పూర్వ ఎంఎల్ సి ఏ నర్సిరెడ్డి, టియస్ యుటియఫ్ అధ్యక్షులు చావా రవి, ఆల్ ఇండియా ఈపీయస్ పెన్షనర్స్ అసోసియేషన్స్ చైర్మన్ ఎం. ఎన్ రెడ్డి, మెడికల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షులు భరత్ సత్య నారాయణ, రేవా ప్రతినిధులు సి జయరాం, ఆర్ఇఏటి కన్వీనర్ కె చంద్రమౌళి, టాప్ర రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం నాగేశ్వర్, సీతారాం, డా ఎల్ అరుణ, లక్ష్మీనారాయణ, పి శ్యాంసుందర్, కె. రాందాస్, ఎం క్రిష్ణారావు జిల్లాల ప్రతినిధులు సభ్యులు ఇతరులు దాదాపు 800 మంది దాదాపు హాజరు అయినారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి ధర్నా శిబిరాన్ని ప్రారంభించారు. పెన్షనర్ల ధర్నా ఉద్యోగులకు కనువిప్పు కలిగించాలని చెప్పారు. అవసరం అయితే అప్పు అయినా చేసి పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాన్నారు. హెల్త్ స్కీం కు 1శాతం కాంట్రిబ్యూషన్ సరి పోతుందన్నారు. ఏ నర్సిరెడ్డి మాజి ఎంఎల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా దిగిరాకపోతే రిలే నిరాహార దీక్షలకు వెళ్లాల్సిందే అన్నారు.

టిజిఈ జేయేసి అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలనుండి మరో 7వందల కోట్ల బడ్జెట్ కేవలం పెన్షనర్ల బకాయిల చెల్లింపుకే కేటాయించేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తున్నామన్నారు. టిజిఈ జేయేసీ ప్ర.కా. శ్రీనివాస రావు మాట్లాడుతే పెన్షనర్ల సమస్యలను మా సమస్యలు గా పరిగణించి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. హెల్త్ స్కీం కు సంబంధించి ప్రస్తుతం 1.5శాతం కాంట్రిబ్యూషన్ అనేది శాశ్వతం కాదని ప్రతి నెల ట్రస్టు సభ్యులు సమీక్షించి అవసరం అయితేనే 1.5 శాతం కొనసాగుతుందనీ, లేదంటే 1శాతానికి కావాలంటే .75 శాతానికి కూడా తగ్గించేవీలు ఉన్నదని చెప్పారు.

పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, బకాయిల విడుదలకు నెలకు కనీసం రు 1000 కోట్లు విడుదల చేయాలని, ట్రెజరీ కి మొదట వచ్చిన బిల్లులను మొదట చెల్లించాలని డిమాండ్ చేవారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వమే వహించాలని, సమగ్ర ఆరోగ్య పథకాన్ని రూపొందించి అమలు చేయాలని, ఉద్యోగులు పెన్షనర్లను మూడు కేటగిరీ లుగా విభజించి వారి నుండి 0.5, 0.75 మరియు 1శాతం కాంట్రిబ్యూషన్ మాత్రమే తీసుకోవాలని, అన్ని ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించాలని తెలిపారు. మొదటి వేతన సవరణ కమిషన్ సిఫారసుల ప్రకారం 20 సం. ల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించాలని, 398 సం. ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షనరీ బెనిఫిట్స్ కు వర్తింప జేయాలని కోరారు.

# ప్రభుత్వాల వైఫల్యం వల్లే హత్యాచారాలు

- మదనపల్లిలో బాలికపై జరిగిన దారుణానికి చైతన్య మహిళా సంఘం ఖండన

హైదరాబాద్ (జనంసాక్షి) : ప్రభుత్వాల వైఫల్యం వల్లే హత్యాచారాలు జరుగుతున్నాయని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కో-కన్వీనర్లు రాధా, శ్రీదేవి అన్నారు. అన్నవరం జిల్లా మదనపల్లిలో ఏడు సంవత్సరాల బాలికను ఇంటి పక్కన ఉన్న కులవర్ధన్ అనే వ్యక్తి అత్యాచారం హత్య చేయడాన్ని ఖండించారు. ఇది అత్యంత హేయమైన చర్య అని, యువకులు మద్యం గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం మద్యం, మత్తు లాంటి పదార్థాలను నిషేధించడంలో పూర్తి వైఫల్యం చెందడం వల్లనే బాలికలు,మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలు పదేపదే జరుగుతున్నాయని, ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పలుచవలసిన పోలీసులు నిందితుడు తప్పించుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కట్టు కథలు అల్లి చేతులు దులుపుకుంటున్నారని, దీనిని ఎస్పీ ,ఏపీ హోమ్ శాఖ మంత్రి ఇద్దరు సమర్థించడం సిగ్గుచేటని, అత్యాచారాలను అరికట్టవలసిన ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా మద్యం నిషేధించి, గంజాయి మత్తు పదార్థాలపై పూర్తి నిఘా పెట్టి వాటిని అమ్ముతున్న వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేవారు. కేంద్ర ప్రభుత్వం పోర్న్ వెబ్సైట్ ను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వేగంగా అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

- ప్రమాదంలో మెదక్ వ్యాపారి మృతి

మెదక్, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల షాపు యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50) గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా గుర్తించారు. వీరు విజయవాడకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. యాక్సిడెంట్ గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.



# నా మిలియన్ మార్చ్ జ్ఞాపకాలు

ఆ రోజు 2011మార్చి 9 నిజాం హాస్టల్ సాయంత్రం 5 గంటలకు నిజాం కళాశాలలో తెలంగాణ ఉద్యమకారుడిగా న మీద పోలీసులకు ప్రత్యేక దృష్టి ఉండేది అందువల్ల మఫ్టీ పోలీసులు అరెస్టు చేయడానికి నిజాం హాస్టల్ వస్తే పోలీసుల నుండి తప్పించుకోని ఉస్మానియా యూనివర్సిటీకి NRSH హాస్టల్ సుమన్ అన్న రూమ్ కి ఆ రోజు రాత్రి రావడం జరిగింది. ఉదయమే లేచి హాస్టల్ ముందు ఉండే సైకిల్ బండి మీద టిఫిన్ చేసి ఆర్ట్స్ కాలేజీకి బయలుదేరడం అక్కడి నుంచి మిగతా సహా ఉద్యమకారులతో చీజజ గేటు వైపు ర్యాలీగా వెళ్లడం జరిగింది నాతోపాటు ఉద్యమ మిత్రులు తుమూ నవీన్ యాదవ్ మరియు పొన్నం మహేందర్ యాదవ్ తో కలవడం జరిగింది. తరువాత పోలీసులతో వాగ్వివాదం శాంతి యుతంగా ర్యాలీగా వెల్లుతామ్ అంటే మమ్మల్ని అడ్డుకోవడం ఆపై మా మీద దాడి చేయడం తో ఒక్కసారిగా వేడెక్కింది లాటి ఛార్జి, టీయర్ గ్యాస్ లతో ఉద్యమ0 తీవ్రం అయ్యింది చాలా మంది సహా ఉద్యమ కారులు గాయపడ్డారు .మధ్యాహ్నం వరుకు అక్కడే ఉండి హాస్టల్ కి వచ్చి అన్న0 తిని మళ్లీ ఎలాగైనా ట్యాంక్ బండ్ వెళ్లాలని నిర్ణయం తీసుకున్నాం .చీజజ గేటు నుండి వెళ్ళడం వీలుకాదు కాబట్టి ఒకవేళ వెళ్లిన అరెస్ట్ కాయం కాబట్టి లేడీస్ హాస్టల్ పక్కన ఉన్న రోడ్డు నుండి నేను నా సహా ఉద్యమ కారులు కలిసి ఎలాగైనా వెళ్లాలని ఉక్కు సంకల్పంతో అరెస్ట్ ఐతే అరెస్టు అయితం అనే ధైర్యం తో భయంగా రెండు బైక్ ల పై ఇగ మా ప్రయాణం ట్యాంక్ బండ్ వైపుగా పయనం సందులలో నుంచి వెళ్లే క్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థులతో కలిసి ట్యాంక్ బండ్ చేరుకోవడం జరిగింది. అప్పటికే అక్కడికి చాలా మంది ఉద్యమకారులు కెసిఆర్ పిలుపు మేరకు జనసంద్రంగా చేరుకున్నారు. ముగ్గురం అంబేద్కర్ విగ్రహం పక్కన ఫ్లైఓవర్ కింద ఒక విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది అప్పటికే అక్కడ తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. గుండెల నిండా ఆక్రోశం ఎదో చేయాలి అని తపన మా ముగ్గురి ఆలోచన విధానం ఒక్కటే కావడంతో అక్కడే మాతో ఉన్న తెలంగాణ న్యాయవాదుల జేఏసీ నాయకులు రంగారావు అన్న శ్రీనివాస్ గౌడ్ అన్న నరేందర్ కురుమ అన్నలతో .. మా ఆలోచన వాళ్లతో పంచుకోవడం జరిగింది అన్న ఇట్లయితే నడువదు ఈ విగ్రహాలు కూల్చేద్దాం అనే ఆలోచన మాకు రావడం జరిగింది, వాళ్ళుకూడా మాకు ధైర్యం చెప్పారు ఇగ మా పనిని మొదలు బ్రాహ్మ నాయుడు విగ్రహం నుండి మహేందర్ యాదవ్ మరియు మేము ఇద్దరం మా పనిని ప్రారంభించడం జరిగింది. వెనువెంటనే అక్కడ అప్పటికి శాంతియుతంగా ఉన్న ఉద్యమ కారులు వాళ్లు తమవంతుగా మిగతా విగ్రహాల పై వాళ్ళ పనిని వాళు ళ్ళ మొదలు పెట్టారు. విజయవంతంగా అన్ని విగ్రహాలు కూల్చడం జరిగింది , ఇగ మళ్ళీ మాకు వచ్చిన ఆలోచన విగ్రహాలు నిమజ్జనం చేయాలి అని .... ఆ కార్యక్రమం కూడా మొదలు పెట్టాము అలా చివరి విగ్రహాలు వరకు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది, అక్కడ ఉన్న పోలీసులపై రాళ్లు రువ్వటం వెంటనే లాఠీ ఛార్జ్ జరిగింది, మేము మళ్లీ ఖజ కాలేజీ వరకు నడుచుకుంటూ వచ్చి ఆటోలో యూనివర్సిటీ కి జంపు , తెల్లారి మళ్ళీ నిజాం హాస్టల్‌కి వెళ్ళాను అప్పటికే నా రూమ్ లో ఉండే సాయికిరణ్ కాలేజి కి వెళ్లే క్రమంలో మఫ్టీ పోలీసులు వాడిని పోలీసు వాహనం లోకి లాక్కొని కొట్టి నా గురించి ఎక్కడ ఉన్నాడు అని అడిగి వాడి ద్వారా నాకు ఫోన్ చేయించడం జరిగింది, అప్పుడు వాడు నాకు ఎక్జాం ఉన్నది నన్ను విడిచి పెట్టండి లేకపోతే మీ పేరు రాసి చచ్చిపోతా అనేసరికి వాళు ళ్ళ వాడిని వదిలిపెట్టారు, వాడు కాలేజీ కి వెళ్ళగానే జరిగిన విషయం నాకు ఫోన్ లో చెప్పడం జరిగింది, నేను మళ్లీ యూనివర్సిటీకి వెళ్దాం అనుకునే లోపు హాస్టల్ వెనుక వైపు పోలీసులు దొంగళ్ల కాపలా మళ్ళీ నేను మెస్ స్టోర్ రూమ్ లో మా మెస్ వార్డెన్ రెడ్డిగారు రెండు గంటలు నన్ను దాచడం జరిగింది, సాయంత్రం కాగానే న మిత్రుడు బయట నుండి బైకు తెప్పించి నేను వాడితో యూనివర్సిటీ కి హెల్మెట్ సహాయంతో విజయవంతంగా చేరుకున్నాను, నేను మా అన్న దగ్గర రాం నగర్ లో ఉన్నాను అనికొని అక్కడి కి కూడా పోలీసులు వెళ్లి మా అన్నను బెదిరించడం జరిగింది అయితే మా అన్న నాకు తెలియదు అనడంతో పోలీసులు వెనుదిరిగారు, ఇగ పోలీసులు దొరకకుండా సుమన్ అన్న రూమ్ లో ఉన్నాను చివరి డిగ్రీ పరీక్ష అవగానే ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళి కలసి తమ్ముడు డాకురి వెంకట్ తో బయటకు వచ్చే క్రమంలో సీసీఎస్ పోలీసులు నన్ను అదుపులోకి తీసుకున్నారు, 14 రోజులు జైలు మా పెద్ద నాన్నా కుమారుని పెళ్ళికి కూడా వెళ్లలేక పోయాను.. చివరి గా ఒక్క మాట మా అమ్మతో.... జైలు కు వెళ్లకన్న ముందు అమ్మా ఇలా ఉంది పరిస్థితి ఉంది అని చెప్పిన బయటకు వెళ్తే అరెస్ట్ చేస్తారు అని చెప్పాను అప్పుడు మా అమ్మ నువ్ ఎం తప్పు చేయలేదు కదరా నువ్ తెలంగాణ కోసమే చేశావ్ కదా మళ్ళీ అన్న పెళ్లి కూడా ఉంది కదా ధైర్యంగా జైలు కు వెళ్లిరా అని చెప్పిన మాటలు ..ఆ ధైర్యం ఆ తెగువ ఆ స్ఫూర్తి ఎప్పటికి మరువలేను .. జై తెలంగాణ

**చింత శ్రీకుమార్ MA (PHD)**
**9848772228**

# బ్యాంకుల రిస్క్ భారం మార్కెట్లకు మళ్లింపు



బడ్జెట్ 2026 భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో ఒక ముఖ్యమైన మార్పుకు సంకేతంగా నిలిచింది. ఇది ఒక్కసారిగా సంచలనాత్మక సంస్కరణలను ప్రకటించిన పత్రం కాకపోయినా, దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్మాణాత్మక అసమతుల్యతను గుర్తించిన విధాన ప్రకటనగా భావించవచ్చు. ముఖ్యంగా దీర్ఘకాలిక పెట్టుబడులకు అవసరమైన నిధుల సమీకరణలో ఉన్న లోపాలను సరిచేయాలనే ప్రయత్నం ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది.భారతదేశంలో ప్రభుత్వ అప్పు మార్కెట్ గణనీయమైన లోతును సాధించింది. 2025 నాటికి ప్రభుత్వ అప్పుల మొత్తం పరిమాణం స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 90% వరకు ఉంది. ఇది అనేక అభివృద్ధి చెందిన దేశాలకు సమానంగా నిలుస్తుంది. ప్రభుత్వ రుణాల విడుదల పద్ధతి క్రమబద్ధంగా ఉండటం, కేంద్ర బ్యాంకు పర్యవేక్షణ స్థిరంగా ఉండటం వల్ల ఈ విభాగం బలంగా ఎదిగింది.

అయితే అదే స్థాయి లోతు ప్రైవేటు సంస్థల అప్పు మార్కెట్‌లో కనిపించడం లేదు. 2025 నాటికి ప్రైవేటు సంస్థల బాండ్ల మొత్తం పరిమాణం స్థూల దేశీయోత్పత్తిలో కేవలం 15% నుండి 16% మధ్యలోనే ఉంది. పోల్చి చూస్తే అమెరికాలో ఇది 80% కంటే ఎక్కువ. జర్మనీలో 55% నుండి 60% మధ్యలో ఉంది. చైనాలో 45% నుండి 50% వరకు ఉంది. ఈ గణాంకాలు ఒక స్పష్టమైన నిర్మాణాత్మక లోటును సూచిస్తున్నాయి.

దీర్ఘకాలిక పెట్టుబడుల అవసరం ఏ దేశంలోనూ తగ్గదు. రహదారులు, విద్యుత్ ప్రాజెక్టులు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక పార్కులు, సమాచార వసతులు వంటి రంగాలకు భారీ మూలధనం అవసరం అవుతుంది. అభివృద్ధి చెందిన దేశాలలో ఈ రిస్క్ విస్తృత పెట్టుబడిదారుల మధ్య పంచబడుతుంది. బాండ్ల రూపంలో దీర్ఘకాలిక అప్పులు తీసుకుని, ఆ ప్రమాదాన్ని మార్కెట్లు గ్రహిస్తాయి. భారత్‌లో మాత్రం ఈ బాధ్యత ప్రధానంగా బ్యాంకులపైనే పడింది. ప్రస్తుతం దేశంలో ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన మొత్తం రుణాలలో సుమారు 60% నుండి 65% వరకు బ్యాంకులదే వాటా. అమెరికాలో ఈ వాటా 30% మాత్రమే. యూరప్ దేశాలలో ఇది 40% చుట్టూ ఉంటుంది. అంటే భారత్‌లో బ్యాంకులు మోయాల్సిన బాధ్యత అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే దాదాపు రెట్టింపు.

బ్యాంకులు ప్రధానంగా స్వల్పకాలిక జమలపై ఆధారపడుతాయి. ప్రజలు బ్యాంకుల్లో జమచేసే డబ్బు ఎక్కువగా తక్షణ ఉపసంహారణకు అనుకూలంగా ఉంటుంది. అలాంటి నిధులతో 15 సంవత్సరాలు లేదా 20 సంవత్సరాల తర్వాత మాత్రమే ఆదాయం వచ్చే ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడం ఒక కాలవ్యవధి అసమతుల్యతను సృష్టిస్తుంది. దీన్ని కాల పరిమాణ విరోధం అని చెప్పవచ్చు. ఈ పరిస్థితి బ్యాంకులను ఆర్థిక షాకులకు మరింత సున్నితంగా మారుస్తుంది. 2010 నుండి 2016 మధ్య కాలంలో అనేక మౌలిక సదుపాయ ప్రాజెక్టులు నిలిచిపోయాయి. భూసేకరణ సమస్యలు, అనుమతుల ఆలస్యం, ఖర్చుల పెరుగుదల, ఆదాయ అంచనాల్లో పొరపాట్లు కారణాలయ్యాయి. ఫలితంగా ఆ ప్రాజెక్టులకు ఇచ్చిన రుణాలు తిరిగి రాకపోవడం ప్రారంభమైంది. దాంతో చెడు రుణాల శాతం వేగంగా పెరిగింది. 2018 ప్రాంతంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల చెడు రుణాల శాతం 11% దాటింది. ఇది బ్యాంకింగ్ వ్యవస్థకు తీవ్రమైన హెచ్చరికగా మారింది.

ఈ పరిస్థితిని సరిచేయడానికి 2017 నుండి 2024 మధ్య కాలంలో ప్రభుత్వం సుమారు ₹3.5 లక్షల కోట్లకు పైగా మూలధనాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు అందించింది. ఈ నిధులు బ్యాంకులను నిలబెట్టాయి. అయితే ఈ ప్రక్రియలో ప్రైవేటు రంగంలో జరిగిన నష్టాలను పరోక్షంగా ప్రజాధనంపైకి మళ్లించినట్టయింది. ఇది ప్రత్యక్ష పన్నుగా కనిపించకపోయినా, ప్రభుత్వ అప్పు భారం పెరగడానికి కారణమైంది.

మరో ముఖ్యమైన అంశం అవకాశ వ్యయం. దీర్ఘకాలిక ప్రాజెక్టుల్లో బంధించబడిన బ్యాంకు మూలధనం చిన్న వ్యాపారాలు, మధ్య తరహా పరిశ్రమలు, కొత్తగా వ్యాపారం ప్రారంభించే యువతకు అందుబాటులో ఉండదు. 2023 నాటికి చిన్న, మధ్య తరహా పరిశ్రమల వాటా దేశీయ ఉపాధిలో 30% కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, వాటికి లభించే బ్యాంకు రుణాలు మొత్తం రుణాలలో సుమారు 20% చుట్టూ మాత్రమే ఉన్నాయి. ఇది ఆర్థిక నిర్మాణంలో ఉన్న అసమతుల్యతను సూచిస్తుంది.

ద్రవ్య విధానం ప్రసారం కూడా ఈ పరిస్థితి వల్ల బలహీనమవుతుంది. వడ్డీ రేట్లు పెరిగినప్పుడు దీర్ఘకాలిక రుణ భారం ఉన్న బ్యాంకులు వెంటనే వడ్డీ పెంపును పూర్తిగా అమలు చేయలేవు. వడ్డీ రేట్లు తగ్గినప్పుడు కూడా కొత్త రుణాలివ్వడంలో జాగ్రత్త పడతాయి. దీని వల్ల విధాన మార్పులు ఆర్థిక వ్యవస్థ అంతటా సమానంగా చేరవు. ఈ నేపథ్యంలో బడ్జెట్ 2026లో ప్రకటించిన చర్యలు ప్రాధాన్యత పొందుతున్నాయి. ప్రైవేటు సంస్థల బాండ్ మార్కెట్‌లో లావాదేవీలను పెంచడం, పెట్టుబడిదారుల వర్గాన్ని విస్తరించడం, దీర్ఘకాలిక రిస్క్‌ను మార్కెట్ల ద్వారా పంచే వేదికలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు సూచించబడ్డాయి. మౌలిక సదుపాయ ప్రాజెక్టులకు భాగస్వామ్య భరోసా నిధి ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ఈ దిశలో ఒక అడుగు.

దేశ ఆర్థిక వ్యవస్థ 2024-25లో సుమారు 7% వృద్ధిని నమోదు చేసినప్పటికీ, భవిష్యత్తు 10 సంవత్సరాలలో మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు స్థూల దేశీయోత్పత్తిలో కనీసం 8% నుండి 9% వరకు ఉండాలని అంచనాలు చెబుతున్నాయి. ఈ స్థాయి పెట్టుబడులకు అవసరమైన నిధులు కేవలం బ్యాంకుల ద్వారా సమకూర్చడం సాధ్యం కాదు. దీర్ఘకాలిక పెట్టుబడులను భరించగలిగే మార్కెట్ నిర్మాణం అవసరం. కార్పొరేట్ బాండ్ మార్కెట్ పరిమాణం 15% నుండి 30% వరకు పెరిగితే, బ్యాంకులపై ఉన్న రుణభారం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. దీని వల్ల బ్యాంకులు తమ మూలపాత్ర అయిన క్రెడిట్ విశ్లేషణ, పర్యవేక్షణపై దృష్టి పెట్టగలవు. చిన్న వ్యాపారాలకు నిధుల ప్రవాహం మెరుగుపడుతుంది. ప్రభుత్వ పునర్మూలధనీకరణ అవసరం తగ్గుతుంది.

భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం ఇకపై బ్యాంకుల ఒంటరి భుజాలపై ఆధారపడకూడదు. ప్రమాదాన్ని విస్తృతంగా పంచగలిగే మార్కెట్ నిర్మాణం అవసరం. బడ్జెట్ 2026 ఆ దిశగా ఒక సంకేతం ఇచ్చింది. ఈ సంకేతం అమలులోకి వచ్చి, స్థిరమైన నిర్మాణ మార్పుగా మారితేనే దీని అసలు ప్రయోజనం కనిపిస్తుంది. లేకపోతే బ్యాంకులే మళ్లీ ఆర్థిక షాకులను భరించే ప్రధాన యంత్రాంగంగా మిగిలిపోతాయి.దీర్ఘకాలికంగా చూస్తే, బ్యాంకులపై కేంద్రీకృతమైన ప్రమాదాన్ని మార్కెట్లకు మళ్లించడం భారత ఆర్థిక భవిష్యత్తుకు కీలకమైన సంస్కరణగా నిలవవచ్చు. ఇది కేవలం ఆర్థిక రంగ సంస్కరణ కాదు. ఇది దేశ ఆర్థిక నిర్మాణాన్ని సమతుల్యం చేసే మార్పు. భారత ఆర్థిక వ్యవస్థలో బ్యాంకులపై ఏర్పడిన అధిక భారాన్ని తగ్గించకపోతే భవిష్యత్తులో సంక్షోభాలు పునరావృతమయ్యే ప్రమాదం తప్పదు. గత అనుభవాలు ఇదే విషయాన్ని స్పష్టంగా సూచిస్తున్నాయి. ఒక వ్యవస్థ ఒకే రంగంపై అధికంగా ఆధారపడినప్పుడు, ఆ రంగంలో చిన్న లోపం కూడా మొత్తం ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. భారత్‌లో ఈ పరిస్థితి బ్యాంకింగ్ వ్యవస్థ విషయంలో స్పష్టంగా కనిపిస్తోంది.దేశ ఆర్థిక వృద్ధి వేగం పెరిగిన ప్రతి దశలోనూ మౌలిక సదుపాయాల అవసరం గణనీయంగా పెరిగింది. 2003 నుంచి 2008 మధ్యకాలంలో ఆర్థిక వృద్ధి సగటున 8%కి పైగా నమోదైన సమయంలో భారీ ప్రాజెక్టులకు నిధుల అవసరం పెరిగింది. ఆ సమయంలో కూడా దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం ప్రత్యేకమైన మార్కెట్ వ్యవస్థ లేకపోవడంతో బ్యాంకులే ప్రధాన వనరులుగా మారాయి. అప్పటి నిర్ణయాల ప్రభావం 2012 తర్వాత చెడు రుణాల రూపంలో బయటపడింది.ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రత్యేక రంగం దీర్ఘకాలిక రిస్క్‌ను పూర్తిగా భరించాల్సి రావడం అనారోగ్యకరమైన పరిస్థితి. బ్యాంకులు మూలంగా మధ్యవర్తులుగా పనిచేయాలి. ప్రజల నుంచి వచ్చిన డిపాజిట్లను ఉత్పాదక రంగాలకు పంపిణీ చేయాలి. ఈ ప్రక్రియలో బ్యాంకులు రిస్క్ అంచనా వేయాలి. రిస్క్‌ను పూర్తిగా తమపై మోసుకోవడం వాటి ప్రాథమిక పాత్ర కాదు. అయినప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాణం బ్యాంకులను అదే దిశగా నెట్టింది.బ్యాంకింగ్ వ్యవస్థపై ఈ ఒత్తిడి కేవలం ఆర్థిక గణాంకాల్లోనే కాదు, పాలనా నిర్ణయాల్లో కూడా కనిపిస్తోంది. చెడు రుణాల భయం కారణంగా బ్యాంకులు కొత్త రుణాలివ్వడంలో తీవ్ర జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దీని ప్రభావం ముఖ్యంగా చిన్న వ్యాపారాలపై పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సృష్టికి కీలకమైన రంగాలకు నిధులు అందకపోవడం వల్ల ప్రాంతీయ అసమానతలు మరింత పెరుగుతున్నాయి.

2020 తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసిన ఆరోగ్య సంక్షోభం ఈ నిర్మాణాత్మక లోపాన్ని మరింత బహిర్గతం చేసింది. ఆ సమయంలో ప్రభుత్వం భారీ వ్యయ కార్యక్రమాలను చేపట్టాల్సి వచ్చింది. బ్యాంకులు ఇప్పటికే బలహీనంగా ఉండటంతో రుణాలిచ్చే సామర్థ్యం పరిమితమైంది. ఆర్థిక పునరుద్ధరణ వేగం ఆశించిన స్థాయిలో లేకపోవడానికి ఇది ఒక ప్రధాన కారణంగా మారింది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం ప్రత్యేకమైన అప్పు మార్కెట్ నిర్మాణం అత్యవసరంగా మారింది. దీర్ఘకాలిక పొదుపులు ఉన్న వర్గాలను ఈ మార్కెట్‌తో అనుసంధానం చేయడం కీలకం. ఉద్యోగ విరమణ నిధులు, బీమా నిధులు, దీర్ఘకాలిక పొదుపు పథకాలు ఈ ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించగలవు. ఈ నిధులు సహజంగా దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలంగా ఉంటాయి. ఈ నిధులను బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా కాకుండా నేరుగా అప్పు పత్రాల ద్వారా వినియోగించగలిగితే రిస్క్ పంపిణీ సమతుల్యంగా మారుతుంది.

భారతదేశంలో గృహస్థుల పొదుపు శాతం 2022 నాటికి సుమారు 30% చుట్టూ ఉంది. ఈ పొదుపులు ప్రధానంగా బ్యాంకు జమల రూపంలోనే ఉన్నాయి. ఈ డబ్బు తిరిగి బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక రుణాలుగా మారడం వల్ల అదే రిస్క్ మళ్లీ బ్యాంకులపైనే పడుతోంది. ఈ చక్రాన్ని విచ్ఛిన్నం చేయాలంటే ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాలు విస్తరించాల్సిన అవసరం ఉంది.అప్పు పత్రాల మార్కెట్ విస్తరణ వల్ల మరో ప్రయోజనం పారదర్శకత. మార్కెట్ ద్వారా అప్పులు తీసుకునే సంస్థలు నిరంతర సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. పెట్టుబడిదారులు ఆ సమాచారాన్ని ఆధారంగా పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటారు. ఈ ప్రక్రియ సంస్థలపై క్రమశిక్షణను పెంచుతుంది. బ్యాంకు రుణాల వ్యవస్థలో ఈ స్థాయి పారదర్శకత చాలా సందర్భాల్లో కనిపించదు.

దీర్ఘకాలికంగా చూస్తే ఆర్థిక స్థిరత్వానికి అవసరమైనది రిస్క్ విభజన. ఒకే సంస్థ, ఒకే రంగం, ఒకే వ్యవస్థపై అధిక భారం మోపకుండా ప్రమాదాన్ని విస్తృతంగా పంచడం అవసరం. ఇది సాధ్యమయ్యే ఏకైక మార్గం బలమైన అప్పు మార్కెట్ నిర్మాణం. బడ్జెట్ 2026 ఈ దిశగా ఒక ప్రారంభ సంకేతం ఇచ్చింది. అయితే ఇది కేవలం విధాన ప్రకటనలతోనే పరిమితం కాకూడదు. అమలు స్థాయిలో నిరంతర చర్యలు అవసరం. నియంత్రణా సరళీకరణ, పెట్టుబడిదారుల రక్షణ, లావాదేవీల సౌలభ్యం, సమాచార పారదర్శకత వంటి అంశాల్లో స్థిరమైన పురోగతి సాధించాల్సి ఉంటుంది.

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. వృద్ధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. అదే సమయంలో నిర్మాణాత్మక లోపాలు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ లోపాలను సరిచేయకపోతే వృద్ధి స్థిరంగా ఉండదు. బ్యాంకులపై కేంద్రీకృతమైన ప్రమాద భారాన్ని తగ్గించడం ఈ మార్పులో ప్రధాన అంశం. భవిష్యత్తులో దేశానికి అవసరమైన మౌలిక సదుపాయాల పెట్టుబడులు 2035 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో 9% నుంచి 10% వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ స్థాయి పెట్టుబడులను కేవలం బ్యాంకుల ద్వారా సమకూర్చడం సాధ్యం కాదు. అప్పు మార్కెట్ వ్యవస్థ బలపడితేనే ఈ లక్ష్యం సాధ్యమవుతుంది. ముగింపుగా చెప్పాలంటే, బ్యాంకులు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా ఉండాలి. అవి ఒంటరిగా భారం మోసే యంత్రాంగాలుగా మారకూడదు. ప్రమాదాన్ని విస్తృతంగా పంచే వ్యవస్థే ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థకు పునాది. బడ్జెట్ 2026 ఆ దిశగా ఇచ్చిన సంకేతాన్ని కార్యరూపంలోకి తీసుకువెళ్లగలిగితే భారత ఆర్థిక భవిష్యత్తు మరింత స్థిరంగా మారే అవకాశం ఉంది.




డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ‘ఆర్తి’కి అక్షర రూపం బైరెడ్డి కృష్ణారెడ్డి కవిత్వం

తెలుగు కవితా లోకానికి ఆర్తికవిగా సుపరిచితుడైన బైరెడ్డి కృష్ణారెడ్డి పుట్టింది 1954లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా అనంతారం ఒక మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో. చిన్నతనంలోనే అమ్మ చనిపోయింది. నాయినమ్మ, తాతలే అమ్మానాన్నలై పెంచారు. పదవ తరగతి వరకు సొంత వూరిలో మొదలైన చదువు కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్ వరకు కొనసాగింది. పట్టుబట్టి ఇంగ్లీష్ లిటరేచర్ చదవడానికి తన హైస్కూల్ అధ్యాపకుడు కుందూరు వెంకటరెడ్డి స్ఫూర్తి అంటాడు కృష్ణారెడ్డి. 1980లో సూర్యాపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా చేరి నల్లగొండ నాగార్జున డిగ్రీ కాలేజీ నుండి 2012లో పదవీ విరమణ చేశారు.

తన సాహిత్య నేపథ్యానికొస్తే, తన సాహిత్య సృజనకు మూలాలు తన ఊరు, తన మట్టి, తన బాల్యం అంటాడు కృష్ణారెడ్డి. పనివాళ్ళతో కలసి ఎలగటి దుక్కుల్లో, బురద పొలాల్లో అరకలు దున్నుతున్నప్పుడు, తెల్లారగట్ల తండ్రితో కూడి మోట కొడుతున్నప్పుడు, సావాసగాళ్లతో కలిసి పశువులు కాస్తున్నప్పుడు తత్వాలు, రేలపాటలు, జానపదాలు అతనికి అలవోకగా ఒంటబట్టాయి. రాత్రిళ్ళు శార్దగాండ్ల భాగోతాలు, బైండ్లోల్ల కథలు, చిరుతల రామాయణాలు, కోలాటమాటలు, గొల్లసుద్దులు, సుట్టుకాముళ్ళు. శ్రీరామ నవమి రోజుల్లో అఖండం చుట్టు తిరుగుతూ చిరుతల భజనలల్లో సంకీర్తనలు ఆయన రక్తంలో నరనరాల్లో ఇంకిపోయాయి. తాత చెప్పిన బుర్రకథలు, పొలాల నాట్లప్పుడు ఆడవాళ్ళు ఆశువుగ కట్టి ఉయ్యాలపాటల్లో పరవశించిన బాల్యపు రోజులు తాజాగా ఆయన స్మృతిపథంలో మెదులుతూ వచ్చాయి. స్ఫూర్తి నింపుతూ వచ్చాయి. కృష్ణారెడ్డి తాత ఎండకాలం పగటివేళల్లో జనాల్ని చుట్టూ కూర్చోపెట్టుకొని భారతం, భాగవతం, రామాయణం గ్రంథాల నుంచి పద్యాలు ఎలిగెత్తి పాడుతూ వాటి అర్థాన్ని విడమర్చి చెప్పిన మాటలు ఆయన సాహిత్య, సాంస్కృతిక జీవితం పైన ప్రగాఢ ప్రభావాన్ని చూపాయి.

హైస్కూల్లో చదువుకుంటున్నప్పుడే రామాయణం బుర్రకథగా రాశాడు కృష్ణారెడ్డి. అట్లా, అడపాదడపా ఏవేవో రాస్తూ వొచ్చినా, సిసలైన కవిత్వ వ్యాసంగం మొదలయ్యింది ఎనభైలలో ఉద్యోగంలో చేరిన తరువాతే. ఓ ఇరవయ్యేళ్ళుగా రాస్తూ వొచ్చిన కవిత్వాన్ని 2000 సంవత్సరంలో ‘ఆర్తి’ అనే పేరుతో ప్రచురించారు. మిత్రుడు దామోదరరావు, ఇంకొందరు చేసిన సూచన మేరకు పరిచయ వాక్యాలు రాయండని ప్రముఖ సాహితీ శిఖరమైన సదాశివ గారికి పంపితే వారు చాలా హృద్యమైన ముందుమాట రాశారు. దానికి తోడు, తనకు అత్యంత గౌరవనీయ గురువు ప్రొఫెసర్ శ్రీలక్ష్మణమూర్తి గారు ఆదే సంపుటికి రాసిన ప్రవేశిక కూడా కృష్ణారెడ్డి తరువాతి సాహిత్య ప్రస్థానానికి ఒక ప్రోత్సాహాన్ని, సాహసాన్ని ఇచ్చింది. 2002 నాటి “ఆర్తి” రొండో సంపుటిలో చేర్చిన ‘వీడ్కోలునామా’ అనే కవిత పైన ఉత్తరం ద్వారా పంపిన తన స్పందనను, ఆ సంపుటి ప్రచురణకన్నా ముందే సదాశివ గారు ఆయన ‘యాది’ లో ఒక వ్యాసంగా ప్రచురించడం ద్వారా కృష్ణారెడ్డి తెలుగు కవితా చమక్కులు పాఠక లోకానికి విస్తృతంగా పరిచయం కావడానికి దోహదం అయింది. కృష్ణారెడ్డి రాసిన అన్ని కవితా సంపుటాలకు ‘ఆర్తి’ అనే పేరునే నిర్ధారించుకో డానికి కూడా సదాశివ గారే స్ఫూర్తి ప్రదాత అయ్యారు. ఆ క్రమంలో 2025 నవంబరులో ప్రచురించిన మరో కవితా సంపుటితో పాటు ఇప్పటి వరకు ‘ఆర్తి’ పేరుతో ఐదు సంపుటాలు వెలువరించారు. తన ఎం.ఏ. రోజుల జ్ఞాపకాలను పొందుపరుస్తూ రాయాలనుకున్న ప్రణాళిక కోసం చేసిన రచన క్రమక్రమంగా ఎనభై తొంభై పేజీల నిడివికి చేరుకుంది. తన క్లాస్మేట్స్ సలహా మేరకు దాన్ని కూడా ఎష్ట్రవ ఖఅట్ఝుఽఅఅస్త్ర ఖఅటశీశ్రీః (ఖ ఎవఎశీఱతీ శీట్ ష్ట్రవ ఝుఽఱఅస్త్ర శీట ఎవ) పేరిట ఒక స్వతంత్ర గ్రంథంగా ‘ఆర్తి’ ఐదవ సంపుటితో పాటు వెలువరించాడు. కృష్ణారెడ్డి వైకం మహమ్మద్ బషీర్ లాంటి కొందరి కథల్ని అనువదించాడు. థామస్ గ్రే, జాన్ కీట్స్, పీబీ షెల్లీ, ఎమిలీ డికిన్సన్, మార్గరెట్ ఎట్వుడ్, మాయా ఏంజలోల కవితలకు తన అనువాదాల్ని ఎప్పటికప్పుడు తన కవితా సంపుటాల్లో చేర్చుతూ వొచ్చాడు.





మరికొందరు ఇంగ్లీష్ రచయితల బలమైన రచనలను అనువాదం ద్వారా తెలుగు సాహితీ ప్రియులకు అందించడం మీద దృష్టి సారించాలనేది కృష్ణారెడ్డి ప్రస్తుత మనోగతం. తను సృజించిన కవిత్వం విషయానికొస్తే, ఏదో ఒక సందర్భానికి పూనుకొని ప్రత్యేకంగా కవిత్వం రాసింది లేదు అంటాడు. ఒక కవిత ఒక కవిని తానే ఎంచుకొని తనను తాను ఆవిష్కరించుకుంటుందనేది ఆయన బలమైన నమ్మకం. ఈ అంశం మీద ఇప్పటికే కృష్ణారెడ్డి కవితా సంపుటాలకు రాసుకున్న ముందు మాటల్లో కొంత చర్చ లోతుగా చేశాడు. ఇక మీదటి తన కవిత్వ సృజన విషయానికొస్తే, పనిగట్టుకొని రాసే అలవాటు లేదు కనుక కవిత్వం దాని పని అది చూసుకుంటుంది అంటాడు.

రాసిన ప్రతి అక్షరంలోనూ ఒక ఆర్తి, ఆవేదన నిండి ఉండడం కృష్ణారెడ్డి కవిత్వం ప్రత్యేకత. ఆయనను సాహితీ లోకం ఆర్తి కవిగా గుర్తించడం వెనుక ఒక సహజమైన కారణం ఉంది. ఆయన చూసే ప్రతి సన్నివేశంలోనూ, తాకే ప్రతి అనుభూతిలోనూ ఒక లోతైన మానవీయ స్పందన ఉంటుంది. ఆ స్పందనే కవిత్వ రూపంగా మారి పాఠకుల గుండెల్లోకి చొచ్చుకుపోతుంది. ఇక్కడ ఎంపిక చేస్తున్న కొన్ని కవితలు ఉదాహరణకు మాత్రమే. వీలునామా, నాన్నా అమ్మనడిగి చెప్పు, సడి లేని గోస, వీలునామా, ఒక యోగి భాషించిన మౌనం, దిగంతంలో మిణుగురు మాయ, తుదిలేని దిగులు వంటివి ఆయన కవితా శక్తికి మచ్చు తునకలు. కృష్ణారెడ్డి కవిత్వంలో మృత్యువు ఒక భయానక సంఘటనగా కాకుండా, జీవితం లోంచి విడిపోయే ఒక సహజ ప్రక్రియగా కనిపిస్తుంది. ‘వీలునామా’ కవితలో “మెడల తాళిబొట్టు కాలివేళ్ళ మెట్టెలు / నుదుటి కుంకుమ బొట్టు ముంజేతి గాజులు / నేను పోయిన గాని అమె బతుకంత / నా గురుతుగా తోడుగా కడదాక మిగలాలె” అనే పంక్తుల్లో భర్త చనిపోయిన తర్వాత కూడా భార్య తనను విడరాని బంధంగా మిగలాలనే తపన కనిపిస్తుంది. ఇది మృత్యువు మీది విజయం కాకపోయినా, ప్రేమకు మృత్యువు లేదని చెప్పే ప్రయత్నం. ఈ కవిత కవి సంస్కరణ దృక్పథానికి కూడా తార్కాణం. మన సమాజంలో వితంతువుల పట్ల చూపించే దౌర్భాగ్యపు వైఖరిని ఆయన తన కవిత్వంలో ప్రశ్నించారు. “తెల్ల చీరలు వొద్దు ముండ గాజులు వొద్దు” అని స్పష్టంగా చెప్పడం ద్వారా ఒక కొత్త ఆలోచనను ముందుకు తెచ్చారు. ఇది కేవలం ఒక భర్త తన భార్య కోసం చేసే అభ్యర్థన మాత్రమే కాదు. సమాజంలోని వితంతువుల పట్ల అమానవీయంగా వ్యవహరించే సంప్రదాయాలపై ఒక తిరుగుబాటు కూడా.

‘నాన్నా అమ్మనడిగి చెప్పు’ కవితలో “అనంత వాయువుల్లో కలిసిపోయిన / అమ్మ అసువుల సాక్షిగా / అక్షరాలా ఒట్టేసుకున్నాను” అనే పంక్తులు తల్లిని కోల్పోయిన కొడుకు మనోవేదనకు అద్దం పడతాయి. అలాగే “మిన్ను విరిగి మీద పడ్డా / నాన్నా నీ మనసు నొప్పించవద్దని” అనే మాటల్లో తండ్రిని కాపాడుకోవాలనే తపన కనిపిస్తుంది. “అమ్మ తోడు ఎడబాసి / ఎండమావైన నైరాశ్యపు నిశీధిలో / క్షణాలు యుగాలుగా గడిపిన / మీ జీవిత శేష కాలాగ్నికి / నేనేనూ ఆజ్యం పోసానని / నా అంతరాత్మ ఘోషిస్తున్నది” అనే వాక్యాలు పాఠకుల హృదయాన్ని కదిలిస్తాయి. ‘సడి లేని గోస’ దీర్ఘ కవిత గురించి రాస్తూ సాహితీవేత్తలు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మేరెడ్డి యాదగిరిరెడ్డి, కవి ఈ కవితలో మానవీయ బంధాలను చాలా గొప్పగా వ్యక్తీకరించారని అభిప్రాయపడ్డారు. సున్నిత మనస్కుడు కావడం వల్లే ఈ కవి ఇంతటి దుఃఖభరిత కవిత్వాన్ని రాయగలిగారని వారు ప్రశంసించారు. బైరెడ్డి కృష్ణారెడ్డి కవిత్వంలోని ప్రత్యేకతలను అర్థం చేసుకోవాలంటే ఆయన శైలి, వస్తువు ఎంపిక, భాషా ప్రయోగాలు వంటి అంశాలను కొంత మేరకు అయినా పరిశీలించాలి. ‘వీలునామా’ కవితలో బైరెడ్డి గారి శైలిలోని పరిణామ క్రమాన్ని గమనించవచ్చు. ఇక్కడ కవి మరింత సంక్లిష్టమైన మానసిక స్థితిని వ్యక్తం చేశారు. ఆయన శైలిలోని ముఖ్య లక్షణం సంభాషణాత్మకత. తనతో తాను, తన ప్రియులతో సూటిగా, స్పష్టంగా ఉంటాయి. తాళి, కుంకుమ, గాజులు వంటి సంస్కృతిక చిహ్నాల ద్వారా ఆయన తన భావాలను మరింత ప్రభావవంతంగా చెప్పగలిగారు. ఈ కవితలో కవి వస్తువు ఎంపికలోని ప్రత్యేకత కనిపిస్తుంది.

బైరెడ్డి కృష్ణారెడ్డి కవిత్వం మనిషి జీవితంలో ఎదురయ్యే విషాద సన్నివేశాలను, ఆనందాన్ని, బాధను, ప్రేమను, వియోగాన్ని చాలా సహజ పద చిత్రాలను చిత్రీకరిస్తుంది. బైరెడ్డి కవితల శీర్షికలు చాలా సూచనాత్మకంగా ఉంటాయి. బైరెడ్డి కవిత్వం మొత్తం మీద ఒక సమగ్ర దృష్టితో చూస్తే, ఆయన కవిత్వంలోని శిల్పం, భాష, వస్తువు ఎంపిక, శీర్షికలు అన్నీ కలిసి ఒక సమగ్ర కవితా ప్రపంచాన్ని సృష్టించాయి అని అర్థమౌఇతుంది. ఈ కవిత్వం మనిషిలోని సున్నితత్వాన్ని, మానవీయ విలువలను మేల్కొల్పేదిగా ఉంటుంది. బైరెడ్డి కృష్ణారెడ్డి తమ కవిత్వంలో మృత్యువును కూడా ఒక స్నేహితుడిలా, ఒక అనుభవంలా మన ముందు ఉంచారు. ఆయన రాసిన ప్రతి పదం, ప్రతి వాక్యం ఒక ఆర్తిని , ఒక సంవేదనను మోసుకొస్తుంది. అందుకే ఆయన్ని తెలుగు సాహిత్య లోకం ‘ఆర్తి కవి’గా గుర్తించి గౌరవిస్తుంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

## కొత్త ఏసాల్ల..

సిద్ధ నందులూ..దుష్ట దున్నలూ..
దుంకుడుగల్లాలో..జెర్రి కొక్కులో..
పాడు పేరు లెన్ని జెప్పుదు గాని
బదుమాషి లపూటు లేకమైంద్రు
మందంతా మాయం అయ్యాక
కాపలా గాయాల్సిన కుక్కలన్నీ
ఊళలు మాని తోకలూపవట్టినై
పాత ముసుగుల్దీసి కొత్త ఏసాల్ల
ధగధగా ఎలిగెలిగిపో తెలంగాణా
దినదిన రైతు సావుల పాడెలతో
పల్లెలెల్లా శోకాల మోడాలు గమ్మె
ఉరుం మెరుపుల పిడుగు వీణా..

డా. ఇక్బాల్ పాషా
9440775732



ఆజామ్ అలీ
అమరత్వం.18-02-2001

## జోహార్లు పౌర హక్కుల నాయకుడు ఆజామ్ అలీ

నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ, ఉపాధ్యాయుడు, భవిష్యత్ తరాల కోసం గొంతు విప్పాలని గొంతెత్తిన పౌర హక్కుల నాయకున్ని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు సంస్కరణలను అమలుపరుస్తూ ప్రజా ఉద్యమాలను క్రూరంగా అణిచివేస్తున్న కాలంలో రాజ్య ప్రేరేపిత హంతక ముఠాచే 18 ఫిబ్రవరి 2001న హత్యగావించబడ్డ, అమరుడు ఆజామ్ అలీకి జోహార్లు..

## మసీదులు, ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించండి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ మాసం ఉపవాస దీక్షలను దృష్టిలో ఉంచుకొని అధికారులు మసీదులు, ఈద్గా ల వద్దా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధికారులను ఆదేశించారు. బుధవారం కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన రంజాన్ మాస ఉపవాస దీక్ష సందర్భంగా ఏర్పాట్లపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం శాంతి ,సహనం ,సౌభ్రాతృత్వానికి కి ప్రతీకగా పేర్కొన్నారు. అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయము, వీధి దీపాల ఏర్పాటు, రహదారి శుభ్రత, వీధి కుక్కల బెడద వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ఉపవాస దీక్షలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు శంకర్ సింగ్, శ్రీపాదరావు, లావణ్య, సాబీర్ అలీ, కృష్ణారెడ్డి, ఎమ్మార్వోలు అశోక్, రాజేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డీజీఎం రవి నాయక్, వికాస్, విద్యుత్ శాఖ ఏడి ఈ శ్రీకాంత్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, మసీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాదర్శకంగా ప్రగతి సాధించాలి

● ఘనంగా కౌన్సిలర్లకు సన్మానం



**తాండూరు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** వార్డుల్లో రాజకీయాల కతీతంగా పారదర్శకంగా ప్రగతి పనులు నిర్వహించాలని తాండూరు అయ్యప్ప ఆలయ సంఘం అధ్యక్షులు మనోజ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బాకారం జైపాల్ రెడ్డి ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు సురేష్ నాయక్ రుద్రూ పాటిల్ యోగానంద నవీనగౌడ్లను ఆలయ సంఘ అధ్వర్యంలో బుధవారం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం బెన్నూరు బాలరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సంఘం ప్రతినిధులు గాజుల బసవరాజు, నవీన్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, కొంపల్లి రమేష్, భీంచారి, గోపాల్, వరాల శ్రీనివాసరెడ్డి, అరుణ్, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి



**తాండూరు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ప్రజలంతా సారే కావాలని బిఆర్ఎస్ పాలనలోనే అనేక సంక్షేమ పథకాలు లభించాయని గుర్తుచేశారు. మంగళవారం యాలాల మండలం దేవనూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ కేసీఆర్ ను గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువకులు మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలోనే అనేక సంక్షేమ పథకాలు లభించాయని తెలిపారు. కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమం కొనసాగిందని తెలిపారు. రైతులకు నిరంతరం విద్యుత్తు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని తెలిపారు. అదేవిధంగా రైతులను రాజు చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా ముందుకు సాగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ 2026లో త్రివిద్య విద్యార్థుల ప్రభంజనం



**కాప్రా, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2026 మొదటి దశ ఫలితాల్లో హైదరాబాద్‌కు చెందిన త్రివిద్య జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఫలితాలలో జాతీయ స్థాయిలో అద్భుత పర్సంటైల్స్ సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారని కళాశాల చైర్మన్ పి. శ్రీధర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ ఘన విజయం సాధ్యమైంది" అన్నారు. మొత్తం 20 మందికి పైగా విద్యార్థులు 95 పర్సంటైల్‌కు పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. అత్యధికంగా ఎం. నాగ ప్రద్యుమ్నారెడ్డి 99.94 పర్సంటైల్ సాధించగా, అజయ్ సమేద్ వర్కాడే 99.61 పర్సంటైల్ సాధించి ప్రతిభ చాటారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు కూడా ఉన్నత శ్రేణి ఫలితాలు సాధించి జాతీయ స్థాయిలో పోటీకి సిద్ధమయ్యారు. ఫలితాల నేపథ్యంలో కళాశాల ఆవరణలో సంబరాలు వెల్లివిరిశాయి. యాజమాన్యం, డీన్, ప్రిన్సిపల్స్, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించి టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించిన విద్యార్థులు మరింత కృషి చేసి దేశంలోని ప్రముఖ ఐఐటీలు, ఎన్ఐటీలు వంటి సంస్థల్లో ప్రవేశం సాధించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# కంటోన్మెంట్ ప్రాంతంలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో తక్షణమే ఎన్నికలు నిర్వహించి ప్రజలచేత ఎన్నుకోబడిన పాలక మండలి ఏర్పాటు చేయాలనీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే ప్రజాప్రతినిధులు ఉండా ల్సిన అవసరముందన్నారు. కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ గా రెండవసారి ప్రమా ణస్వీకారం చేసిన బానుక నర్మదా మల్లి కార్జున్ ప్రమాణ స్వీకార కార్య క్రమానికి హాజరై ఆమెకు శుభా కాంక్షలు తెలి యజేశాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని కంటో న్మెంట్ లలో ఎన్ని కలు పెండింగ్ ఉన్నాయనీ అన్నారు.కేవలం సికింద్రాబాద్ లో మాత్రమే కాకుండా వివిధ రాష్ట్రాల్లో కంటోన్మెంట్ ప్రాంతాల అభి వృద్ధి, పరిపాలనలో పారద ర్శకత కోసం ఎన్నికలు జరగాలని డిమాండ్లు పెరుగు తున్నాయన్నారు.ప్రజల మధ్య లో ఉండి సమస్యలను పరిష్క రించేందుకు బానుక నర్మద కృషి అభినందనీయం అన్నా రు. అయితే నామినేటెడ్ సభ్యులతో కాకుండా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధుల ద్వారానే అన్ని వార్డుల ప్రజల సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం అవుతాయని ఈటల పేర్కొన్నారు. కంటోన్మెం ట్ అంటే కేవలం మిలటరీ ప్రాంతమనే భావన తప్పు అన్న ఈటల కంటోన్మెంట్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఇతర పట్టణ ప్రాంతాల ప్రజలకుఉన్న హక్కులు,సదు పాయాలు సమానంగా ఉండాలి అన్నారు.రోడ్లు, మౌలిక సదుపాయాలు, పాత ఇండ్ల సమస్యలు వంటి అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాప్రతినిధుల సలహాలు లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ప్రజాస్వామ్యంలో అది ఆమోదయోగ్యం కాదు అన్నారు.కంటోన్మెంట్ లోని అన్ని డివిజన్ లలో అన్ని వర్గాల ప్రజల సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు బీజేపీ కట్టుబడి ఉందని ఎంపీ చెప్పా రు.అధికారులు ఈ రోజు ఉంటారు, రేపు వెళ్తారు. కానీ మేము ఇక్కడే ఉంటాం.. కంటోన్మెంట్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్క రించేం దుకు మా వంతు కృషి చేస్తాం.. దేశ వ్యాప్తంగా కంటోన్మెంట్ ప్రాం తాల్లో ప్రజాస్వా మ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి పారద ర్శక పరిపాలనను అమలు చేయాలని బీజేపీపునరుద్ఘా టించిం దని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.ఈ సమా వేశంలో బోర్డు మెంబర్ బానుక నర్మద, బీజేపీ నాయ కులు బానుక మల్లి కార్జున్, టోపి శంకర్, నాభభూషణం, డాక్టర్ వంశా తిలక్, బీజేపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



**ఫరూఖ్‌నగర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం లోని బూర్గుల రైతు వేదికలో రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకంలో భాగంగా బూర్గుల గ్రామంలో 125 మంది రైతులను ఎంపిక చేయడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, లాభాలు మరియు అమలు విధానాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం అనేది రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, దేశీ ఆవు పేడ, మూత్రం, జీవామృతం,ఘనజీవామృతం, బీజామృతం వంటి సహజ పదార్థాలను ఉపయోగించి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచే విధానమని వివరించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతం పెరుగుతుందని,నీటి వినియోగం తగ్గుతుందని పంట వ్యయాలు తగ్గి రైతులకు లాభాలు పెరుగుతాయని,పర్యావరణ కాలుష్యం తగ్గి భూసారము దీర్ఘకాలం నిలుస్తుందని వినియోగదారులకు రసాయన అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని తెలిపారు. సదస్సులో పాల్గొన్న రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, పురుగుల నియంత్రణకు సహజ పరిష్కారాలు, ప్రభుత్వ సబ్సిడీలు మరియు శిక్షణా కార్యక్రమాలపై కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాంబాబు, తేజ్ కుమార్, రిసోర్స్ పర్సన్స్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతులతో ఉత్తమ విద్యా ప్రమాణాలు

కలెక్టర్ రాహుల్ రాజ్



**కౌడిపల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ఆహార పదార్థాలను పరిశీలించారు. తరగతి గదులలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిబంధనలు పాటించాలని రుచి సూచితో కూడిన ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి జిల్లాలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెంపొందించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లక్ష్యంగా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జక్లేర్ పాఠశాలలో 'ఎక్స్‌పర్ట్ టాక్'

● విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన ఐసీఎంఆర్ సైంటిస్ట్ డాక్టర్ భానుప్రకాష్ రెడ్డి



**మక్తల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** మండలంలోని జక్లేర్ పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పి.ఎం.శ్రీ కంపోనెంట్స్‌లో భాగంగా విద్యార్థుల కోసం 'ఎక్స్‌పర్ట్ టాక్' (నిపుణుల ప్రసంగం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీఎంఆర్ – నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ డైరెక్టర్ గ్రేడ్ సైంటిస్ట్, బయోకెమిస్ట్రీ విభాగం హెడ్ డాక్టర్ భానుప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ భానుప్రకాష్ రెడ్డి తన విద్యార్థి జీవితంలోని అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ, పట్టుదల, అభిరుచితో పరిశోధనా రంగంలో ఏ విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చో వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. నిత్య జీవితంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను, దాని ఉపయోగాన్ని ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన సమతుల ఆహారం, విటమిన్లు, పోషకాల లోపం వల్ల కలిగే అనర్థాల గురించి ఆయన సుదీర్ఘంగా చర్చించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేస్తూ, రోజువారీ ఆహారంలో ఏయే పదార్థాలను ఎంత మోతాదులో తీసుకోవాలో సూచించారు. అనంతరం పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ అభివృద్ధికి తన వంతుగా అవసరమైన పరికరాలను విరాళంగా అందజేస్తానని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా రాబోయే వేసవి సెలవుల్లో విద్యార్థులు హైదరాబాద్‌లోని ఎన్.ఐ.ఎన్ ల్యాబ్‌లను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహించే 'విద్యార్థి విజ్ఞాన్ మంథన్' పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతిభ చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. చంద్రకళ, ఉపాధ్యాయ బృందం, గ్రామ ఉపసర్పంచ్ సాబెన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం



**సదాశివపేట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.అనంతరం గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైంది అన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని చెప్పారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, హౌసింగ్ ఏఈ రేష్మ, గ్రామ సర్పంచ్ దేవుల నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్,సర్పంచులు ఆశిరెడ్డి ,శేఖర్,మోహన్ గౌడ్,మాజీ సర్పంచులు,గ్రామ మాజీ ఎంపీటీసీ మమతా, మండల పార్టీ ఉపాధ్యక్షుడు విటల్, పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా..

● నూతన మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్



**నర్సాపూర్, ఫిబ్రవరి 18 (నర్సాపూర్) :** పార్టీలకు అతీతంగా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నర్సాపూర్ నూతన మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ అన్నారు బుధవారం నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నర్సాపూర్ లో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు తనను కౌన్సిలర్‌గా గెలిపించిన 5 వార్డును ప్రజలకు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నుకున్న కౌన్సిలర్లకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్ అన్నారు అనంతరం మున్సిపల్ చైర్మన్ ను పలువురు కలిసి శాలువాలతో సన్మానం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

● అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**జడ్చర్ల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించద్దని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ జడ్చర్ల, బాలానగర్, రాజాపూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ పనులు, మున్సిపల్ సర్వేలు, ప్రభుత్వ విద్యా సంస్థల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. బాలానగర్, రాజాపూర్, జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయాల సందర్శనలో భాగంగా అదనపు కలెక్టర్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లతో నిరంతరం సమన్వయం చేసుకొని ఎస్.ఐ.ఆర్ 2025 మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, ముఖ్యమంత్రి, కలెక్టర్ ప్రజావాణి ద్వారా అందిన విన్నపాలను ఏమాత్రం జాప్యం చేయకుండా క్లియర్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న నక్ష సర్వే పురోగతిని కూడా అదనపు కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. మున్సిపాలిటీలోని మొత్తం 27 వార్డుల్లోని 202 బ్లాకులకు గాను, ప్రస్తుతం 22 బ్లాకుల్లో సర్వే ముమ్మరంగా సాగుతోంది. మొత్తం 18,679 ప్రాపర్టీస్ ఉండగా, ఇప్పటివరకు 2,192 ప్రాపర్టీలకు గ్రౌండ్ ట్రూతింగ్, 1,426 ప్రాపర్టీలకు డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన వార్డుల్లో కూడా సర్వేను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాలానగర్ కస్తూరిబాయి బాలికల విద్యాలయం, జడ్చర్ల ట్రైబల్ మినీ గురుకులాన్ని సందర్శించారు. బాలానగర్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులతో ముచ్చటించిన ఆయన, పదవ తరగతి అనేది ఉన్నత శిఖరాలకు పునాది వంటిదని, కావున విద్యార్థులందరూ పరీక్షలు బాగా వ్రాయాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి తెలిపారు. జడ్చర్ల ట్రైబల్ మినీ గురుకులంలో విద్యార్థినులతో కలిసి ప్రార్థనలో పాల్గొని, వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వంట గదిని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన తాజా కూరగాయలతో భోజనం అందించాలని, వంటశాలను నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మండలాల తాహాసిల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
19 ఫిబ్రవరి 2026

# దేవాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా..

**• డాక్టర్ మధుసూదన్ రెడ్డి**

**నారాయణపేట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** దేవాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నారాయణపేట కిడ్స్ ఆస్పత్రి డాక్టర్ గవినోల్ల మధుసూదన్ రెడ్డిఅన్నారు. బుధవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి రూ. 1.16 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి కోసం గవినోల్ల రాములమ్మ కుటుంబ సభ్యులు డాక్టర్ మధు సూదన్ రెడ్డి తమ వంతు సహకారం చేస్తామన్నారు. అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా ఆర్థిక సహాయాన్ని అందించి ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. గతంలో గ్రామంలోని మెయిన్ చౌరస్తాలో ఉన్న శ్రీ చౌడేశ్వరి మాత ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి మూడు లక్షల రూపాయలతో ఆలయం ముందు ధ్వజస్తంభానికి ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. గతంలో మండల పరిధిలోని అప్పిరె డ్డిపల్లి గ్రామంలో రామాలయ దేవాలయానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయ డంతో ఆలయ కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఆయా దేవాలయాల అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాబో యే రోజుల్లో దేవాలయాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, గవినోల్ల కుటుంబ సభ్యులు వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.


దేవాలయానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి

## మహిళా సమైక్య భవనాలను సద్వినియోగం చేసుకోవాలి

**• ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**హత్నూర, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** స్వయం సహాయక సంఘాల మహిళలు సమైక్య భవనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న మహిళా సమైక్య భవనానికి బుధవారం ఆమె భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యురాళ్ళు తీసుకునే బ్యాంకు రుణాలు,వాయిదా చెల్లింపులు,గ్రూపు చర్చలు,సమావేశాలు నిర్వహించుకునేందుకు సమైక్య భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షుడు రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పీటీసీ,ఎంపీపీ ఆంజనేయులు,నర్సింలు. లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలపై అవగాహన యాత్ర

**ప్రచార రథాన్ని ప్రారంభించిన రాజేందర్**




**నారాయణపేట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** నారాయణపేట వ్యాప్తంగా బాల్య వివాహల పై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణంలో ఆయన జెండా ఊపి జస్ట్ ఫర్ రైట్స్ విజన్ సంస్థ వందరోజుల ప్రచార రథాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుక బడిన నారాయణపేట ప్రాంతంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం విజన్ సంస్థ ఆధ్వర్యంలో వంద రోజులు జిల్లాలో ఉన్న 13 మండలా ల్లో ప్రతి గ్రామానికి వెళ్లి బాలల హక్కుల పైన అవగాహన కల్పిస్తారన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం విజన్ సంస్థ పాటు పడుతుందని తెలిపారు. బాల్య వివాహ రహిత నిర్మూలన జిల్లాగా నారాయణపేట జిల్లాను చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలి కోరారు. 18 సంవత్సరాల లోపు ఉన్న బాల, బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న 1098 కు కాల్ చేసి తెలియజే యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అశోక్ శ్యామల యాదయ్య, డిసిపిఓ కరిష్మా మేడం మరియు విజన్ సమస్త జిల్లా కోఆర్డి నేటర్ రవికుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ నర్సిం లు, మహిళా సాధికారత విభాగం అధికారి నర్సింలు, సఖి సిఏ క్రాంతి రేఖ అధికారులు పాల్గొన్నారు.

## యాంత్రీకరణ స్కీం రైతుల పాలిట వరం

**• దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్**



**దేవరకద్ర, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలు, రోటవేటర్, కల్టివేటర్, వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకద్ర జి. మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...సన్న, చిన్నకారు రైతులతో పాటు అన్ని వర్గాల రైతులకు ఎంతో మేలు చేసే వ్యవసాయ యాంత్రీకరణ స్కీంను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రద్దు చేసి, రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని అన్నారు. రైతులను ఆదుకునాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దాదాపు రూ. 100 కోట్ల రూపాయల నిధులతో ఈ నెల 9న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునర్ ప్రారంభించింది అన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైతులకు చిన్న, సన్నకారు, మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అర్హతను బట్టి వరి కోత యంత్రాలు, కలుపు మొక్కలు, విత్తనాలు, ఎరువులు కలిపి వేసే యంత్రాలు, గడ్డి కట్టలు కట్టే యంత్రాలు, రోటా వేటర్స్, బ్యాడరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్స్, మైజ్ షెల్లర్స్, పవర్ వీడర్తో పాటు ట్రాక్టర్లను అందిస్తుందని, రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.

# ఉప్పలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**• లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తాం**
**• బీఆర్ఎస్ నేతలపై కేసులకు ఆర్యవైశ్య సంఘాల ఆగ్రహం**

**కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్, ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాపిశెట్టి రామకృష్ణపై అక్రమంగా కేసులు నమోదు చేశారంటూ సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ వివాదం నెలకొంది. ఆమనగల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థి పత్యానాయక్కాం ను కాంగ్రెస్, బీజేపీ నేతలు కలిసి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని మున్సిపల్ చైర్మన్ పదవి అప్పగించారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించాయి. ప్రజలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా వ్యవహరించారని ఆగ్రహంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పత్యానాయక్ నివాసాన్ని ముట్టడించారు. ఈ ఘటన అనంతరం అధికార పార్టీ నేతల ప్రేరణతోనే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్, కౌన్సిలర్ పాపిశెట్టి రామకృష్ణపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆర్యవైశ్య సంఘం నాయకులు విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. తక్షణమే నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘాలు, అనుబంధ సంఘాలతో కలిసి రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**భూతపూర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** భూత్పూర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వృద్ధురాల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓ.పి.లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, ఔషధాలను, ప్రసూతి తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో డెలివరీల గురించి తెలుసుకున్నారు ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి చెకప్‌లు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈనెల ఎన్ని డెలివరీ అయ్యాయి? 4 డెలివరీలు అయినట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.



# బాల్యవివాహాలను, వరకట్నాన్ని నిర్మూలిద్దాం




**నర్సాపూర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** బాల్యవివాహాలను వరకట్నానికి పాల్పడితే చట్టరీత్యా శిక్షించబడతారని అన్నారు జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయమూర్తి హేమలత ఆదేశాల మేరకు పట్టణంలోని డాన్ బాస్కో హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, స్కూల్ డైరెక్టర్ నర్సిరెడ్డి ఆహ్వానించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సహాయ న్యాయవాది శ్రీధర్ రెడ్డి, నర్సాపూర్ ఎం ఈ ఓ తారా సింగ్, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి, ఏఎస్ఐ ఎండి ముజీబ్ హైమద్, హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరకట్నాని నిషేధించుటకు, వరకట్న నిషేధ చట్టంపై, బాల్య వివాహాల నిర్మూలన చట్టంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థిని విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండి మీ గ్రామాలలో కానీ మీ ఇంటి పక్క ఇండ్లలో కానీ వరకట్నా వ్యవస్థను నిర్మూలించే దిశగా విద్యార్థులు అవగాహన కల్పిస్తూ పూర్తిస్థాయిలో నియంత్రించాలని తెలియజేశారు, అదేవిధంగా చిన్నపిల్లలకు బాల్య వివాహాలు చేయవద్దని, బాల్యవివాహాలకు పాల్పడితే ఇరు కుటుంబాలను చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని అన్నారు, విద్యార్థిని విద్యార్థులకు గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ చట్టాల పైన న్యాయ విజ్ఞానాన్ని కల్పించడం కోసం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో హైమద్, న్యాయవాది ప్రభు, డాన్ బాస్కో స్కూల్ డైరెక్టర్ వి.నర్సిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ మేఘన, ఉపాధ్యాయులు లీగల్ సర్వీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో ఏకలవ్య కల్వకుర్తి గురుకుల విద్యార్థుల ప్రతిభ

**వెల్దండ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** జేఈఈ మెయిన్ – 2026 మొదటి విడత పరీక్షా ఫలితాల్లో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తి కి చెందిన విద్యార్థులు గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలను సాధించారు. గత సంవత్సరం ఇద్దరు ఎన్ఐటి లో సీటు సాధించారని, ఈ ఏడాది జేఈఈ (అడ్వాన్స్‌డ్) పరీక్షలో 10 మంది విద్యార్థులు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ సుమన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అత్యధిక పర్సంటైల్ సాధించి , తమ కుటుంబ పేదరికం విజయానికి అడ్డంకి కాదని నిరూపించారు. ఇందులో కొర్ర సాయి చరణ్ 84.62 పర్సంటైల్, ఇస్లావత్ రాజశేఖర్ 78.66, కేతావత్ మోహన్ 78.29, ముడావత్ గణేష్ 75.26 మరియు మొత్తం పదిమంది జేఈఈ (అడ్వాన్సుడ్) మెయిన్స్ లో అర్హత సాధించినందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



## మార్కెట్ సమస్యను పరిష్కరించాలి



**అమీన్‌పూర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** అమీన్పూర్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి రోడ్లపై జరుగుతున్న బుధవారం సంత సమస్యను పరిష్కరించాలని పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అమీన్పూర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ఏర్పాటు చేసిన వారాంతపు సంత తో ట్రాఫిక్ కి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేస్తామని ఐదు ఏళ్ళు అవుతుందన్నారు. పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం అధికారులు తగిన చర్యలు తీసుకొని సంత సమస్యను పరిష్కరించాలని కోరారు.

## సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం


**• ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ గృహ నిర్మాణ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందని, ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన, నిజమైన నిరుపేద కుటుంబాలకు ఈ ఇళ్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిరి ప్రసాద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గం కృషి

**• మున్సిపల్ చైర్మన్ రజిని రాఘవేంద్ర గౌడ్**



**తూప్రాన్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేస్తుందని అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రాఘవేంద్ర గౌడ్ తెలిపారు. తుపాన్ లో ఒకటో వార్డులో ఆమె ఇంటీరియర్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన సందర్భంగా మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామని అన్నారు. మాకు అండగా నిచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. మాజీ మున్సిపల్ చైర్మన రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అల్లాపూర్ బిజెపి కౌన్సిలర్ స్వామి ఇంటి పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన విలువను కాపాడుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు స్వామికి అండగా పాలకవర్గం ఉంటుందని డబ్బు మూటల అవినీతిని బయట పెట్టడానికి సిద్ధమని చిల్లర రాజకీయాలు మానుకొని అభివృద్ధి వైపు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మమతా కాకిరెడ్డి కౌన్సిలర్లుచెలిమెల రాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుని మృతికి కారణమైన విద్యుత్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**• రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు**
**• విద్యుత్ శాఖ జిల్లా యస్ఈకి వినతి పత్రం**

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** కంది మండలం బ్యాతోల్ గ్రామంలో విద్యుత్ షాక్ తో మరణించిన కల్లుగీత కార్మికుడు బోయిని సురేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని, నిర్లక్ష్యం గా వ్యవరించిన విద్యుత్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంగం, కల్లుగీత కార్మిక సంగం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ యస్ ఈ.సుదీర్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చనిపోయిన కల్లుగీత కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కలుగీత కార్మికుడు చనిపోవడానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని అందుకు బాధ్యులైన లైన్మెన్, ఏఈలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం లో రైతులు పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలు పరిస్కారం చేయటంలేదన్నారు. జిల్లా యస్ ఈ మాట్లాడుతూ బాధ్యత కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబంను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజయ్య, నాయకులు మాణిక్ రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, విద్యుత్ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.సిద్ధార్థ్ రెడ్డి



**ములుగు బ్యూరో, ఫిబ్రవరి18 (జనం సాక్షి):** ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.సిద్ధార్థ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈడిసి ఆధ్వర్యం లో ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.సిద్ధార్థ్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ.సిద్ధార్థ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని మరియు చిన్న తరహా వ్యాపారాలను ప్రోత్సహించడానికి ఈ పథకం ద్వారా ఎలాంటి గ్యారెంటీ పత్రాలు లేకుండానే కనిష్టంగా 50 వేల రూపాయల నుంచి గరిష్టంగా 20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు జిల్లా పరిశ్రమ కేంద్రం లో సంప్రదించవచ్చని, దీనికోసం అభ్యర్థుల ధృవీకరణ పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని, ఇలాంటి అవకాశాలను స్థానిక నిరుద్యోగ యువత చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలనుకునేవారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశ్వర్,లీడ్ బ్యాంక్ మేనేజర్ జయప్రకాష్, డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకన్న, ఈడిసి మేనేజర్ విక్రమ్,అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్,జూనియర్ అసిస్టెంట్ రామేందర్,రాధిక శిరీష పాల్గొన్నారు.

# ఒకరికి అన్యాయమైతే.. మరొకరికి న్యాయమా?

- జాతీయ రహదారి ప్రక్కన 11 కెవి కొత్త లైన్ పై భిన్నాభిప్రాయాలు



**శాయంపేట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** శాయంపేట మండలం మాందారి పేట గ్రామంలోని జాతీయ రహదారి ప్రక్కన కొత్తగా వస్తున్న 11 కెవి కొత్త లైన్ ను రోడ్డు ప్రక్కన నివాసం ఉంటున్న ప్రజలు మాకు వద్దు అని తిరస్కరిస్తున్నారు. ఇదివరకు పాత లైన్ వారికి కరెంటు షాక్ లతో ఇబ్బంది అయితే మాకు ఇబ్బంది కాదా అని విమర్శిస్తున్నారు. ఒకరికి అపాయమైనది మరొకరికి బాగుంటుందా, అని వాపోతున్నారు. రోడ్డు పక్కన ఉన్న ఇండ్ల లోకి వాహనాలు దూరినప్పుడు ఏం చేశారు. ప్రస్తుతం మీరు లైన్ వేస్తే ఆ కరెంటు స్తంభాలను వాహనాలు గుద్దితే మా పరిస్థితి ఏంటిది అని భయాందోళనలు చెందుతున్నారు. పాత లైన్ తో ఇబ్బంది పడ్డ వారి దగ్గర విద్యుత్ శాఖ అధికారులు కొంతమంది దగ్గర డబ్బులు తీసుకొని ఈ కొత్త లైన్ వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మాలాంటి పేద వాళ్లను ఇబ్బంది పెట్టడం మీకు తగదని కన్నీరు మున్నీరు పెడుతున్నారు. మాకు ఎమ్మెల్యే జాతీయ రహదారి ప్రక్కన 11 కె.వి లైన్ రాకుండా చూస్తామని ఎమ్మెల్యే చెప్పారని కాలనీవాసులు చెప్తున్నారు. ఎమ్మెల్యే చొరవ చూపి ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. స్థానిక ఎస్సై పరమేశ్వర్ సంఘటన స్థలం కి విద్యుత్ అధికారులతో వెళ్లి కాలనీవాసులను 11 కెవి వల్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు 11 కె.వి కరెంటు లైన్ వేస్తే జాతీయ రహదారిపై మేము నిరాహార దీక్షలకు సిద్ధమని అని అంటున్నారు.

# దొంగే దొంగా అన్నట్టుగా...

- కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తే బిఆర్ఎస్ నాయకులపై కేసులా?
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్..




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 18(జనంసాక్షి):** రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యవహారం దొంగే దొంగా అన్నట్టుగా ఉందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాల్టీలో చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక కోసం మున్సిపాలిటీ కార్యాలయానికి వస్తున్న మంత్రి కాన్వాయిపై కాంగ్రెస్ నాయకులే ప్రణాళిక ప్రకారం రాళ్లతో దాడి చేస్తే బిఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే హత్య చేసిన వివేక్ రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. క్యాతనపల్లిలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన మంత్రి వివేక్ అడ్డదారులు తొక్కుతూ బిఆర్ఎస్, సిపిఐ కూటమి కౌన్సిలర్లను భయబ్రాంతులకు గురి చేసి తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ఇప్పటికైనా మానుకోవాలని హెచ్చరిక జారీ చేశారు. కేవలం ఏడు గురు కౌన్సిలర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ పీఠం కోసం కూటమి కౌన్సిలర్ల బంధువుల ఇంటికి వెళ్లి పోలీసులు, కాంగ్రెస్ పార్టీల నాయకులతో బెదిరింపులు చేయిస్తూ మీ అయ్య కాకా వెంకటస్వామి ఇజ్జత్ తీస్తున్నావన్నారు. మహిళా కౌన్సిలర్లపై కాంగ్రెస్ కౌన్సిలర్లు దాడి చేసి అసభ్యకరంగా ప్రవర్తిస్తే నిమ్మకు నీరెత్తినట్లు నువ్వు, నీ కొడుకు వంశీకృష్ణ చేతులు కట్టుకొని చూస్తారా అని మండిపడ్డారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో జరిగిన దుశ్శాసన తీరుపై మహిళ కమిషన్, ఎన్నికల కమిషన్ కు కూటమి మహిళా కౌన్సిలర్లు ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా వాయిదా పడ్డ చైర్మెన్ ఎన్నిక పారదర్శకంగా జరిగేలా వివేక్ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, పల్లె భూమేష్, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో కాంగ్రెస్ దౌర్జన్యకాండ

- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :** జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యకాండ ప్రజలు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బుధవారం బీఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లిలో గుండాయిజం, దౌర్జన్యంతో మంత్రి వివేక్ వెంకటస్వామి అక్కడ ఎన్నికను అడ్డుకుంటున్నారన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి అరాచకాలు మరోసారి బయటపడ్డాయన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో 22 వార్డులకు గాను బీఆర్ఎస్ 14 స్థానాల్లో గెలిచిందన్నారు. బీఆర్ఎస్ అధికార కైవసానికి కాంగ్రెస్ అడ్డుపడుతుందని ఆరోపించారు. మంత్రి పోలీసులను ఉసిగొలిపి అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. ప్రజల తీర్పును ధిక్కరిస్తూ కాంగ్రెస్ గుండాయిజం, దౌర్జన్యంతో క్యాతనపల్లి ఎన్నిక వాయిదా పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గుండాయిజాన్నీ ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఈ అరాచకాలు ఎంతో కాలం సాగవని మండిపడ్డారు.

## బెల్లంపల్లిలో నైతిక విజయం మాదే..

బెల్లంపల్లి మున్సిపాలిటీలో నైతిక విజయం బీఆర్ఎస్ దే అని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 14 స్థానాల్లో గెలుపొందామన్నారు. కాంగ్రెస్తో పోటాపోటీగా విజయంలో గట్టి పోటీ ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధికార బలంతో బెల్లంపల్లిలో గుండాయిజం దౌర్జన్యాలకు దిగారన్నారు. తమకు మద్దతునిచ్చిన స్వతంత్ర సభ్యులను బెదిరింపులకు గురి చేశారన్నారు. తమకు మద్దతిచ్చిన స్వతంత్ర సభ్యుల ఇళ్లలకి వెళ్లి కాంగ్రెస్ గూండాలు, పోలీసులు బెదిరించారని ఆరోపించారు. బెదిరింపులు, మద్యం, డబ్బులను ఎరగా చూపి స్వతంత్ర సభ్యులను ప్రలోభాలకు గురిచేసి ఎత్తుకెళ్లారని ఆరోపించారు. అప్రజాస్వామికంగా బెల్లంపల్లి బల్దియా పగ్గాలను చేజిక్కించుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలు బెల్లంపల్లిలో శృతిమించిపోయాయన్నారు. అధికార అహంకారంతో విర్రవీగుతున్నారనీ ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మూల రాజిరెడ్డిలు అరెస్ట్

- మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత
- కార్యకర్తలు ,పోలీసుల మధ్య తోపులాట
- కోర్టులో హాజరు పరిచిన పోలీసులు.
- బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్






**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, బిఆర్ఎస్ నాయకులు మూల రాజిరెడ్డి లను పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టు చేసే క్రమంలో పోలీసులను అడ్డుకునే ప్రయత్నించిన కార్యకర్తలు పోలీసుల భారీ బందోబస్తు మధ్య బాల్క సుమన్, మూల రాజిరెడ్డి లకు వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో పోలీసులు హాజరపరిచారు. పోలీసులు బాల్క సుమన్ అరెస్టు చేసే క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు అనంతరం జరిగిన పరిణామ క్రమంలో మంగళవారం నాడు ఖ్యాతనపల్లి మున్సిపాలిటీలో లో కొత్తగా ఎంపికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకరోత్సవాలు, చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఖ్యాతినపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర దేవపూర్ ఎస్ఐ గంగారాం తన పోలీసు బలగాలతో బందోబస్తు విధులు నిర్వర్తిస్తుండగా మంచిర్యాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ మూల రాజిరెడ్డి కార్యకర్తలు క్యాతనపల్లి మున్సిపాలిటీకి వెళ్లే క్రమంలో పోలీసులు నిలిపివేయడం జరిగింది. అక్కడ బాల్క సుమన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు . పోలీసులతో బాల్క సుమన్ మరియు అతని అనుచరులు వాగ్వివాదానికి దిగారు . ఈ నేపథ్యంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కేతనపల్లి మున్సిపాలిటీ లో ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా తమ ఓటు హక్కును వినియోగించడానికి వెళుండగా టిఆర్ఎస్ శ్రేణులు భారీగా రావడం మంత్రికి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేయడం తో పాటు మంత్రికి అనుమతి ఎలా ఇస్తారని మాకు ఎందుకు ఇవ్వరని పోలీసులతో వాద్వివాదానికి దిగి అక్కడే స్థానికంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రాళ్లు దాడి చేయడంతో పాటు అక్కడే ఉన్న ట్రాఫిక్ కోన్ తో విసిరివేయడంతో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలైనవి. పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ కు తలకు గాయం కావడం అలాగే కోటపల్లి ఎస్సై రాజశేఖర్ కు ఏసీబీ వెంకటేశ్వర్లు చేతివేళ్ళకు గాయాలు అయినవని అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న దేవపూర్ ఎస్ఐ గంగారాం బాల్క సుమన్ తో పాటు పలువురుపై కేసు నమోదు చేశాడు. దేవపూర్ ఎస్ఐ గంగారం బాల్క సుమన్ మూల రాజిరెడ్డి రాజా రమేష్, అనిల్ ,గాజుల చంద్ర కిరణ్ మేడిపల్లి సంపత్ గోవుల రవీందర్ రెడ్డి పై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . ఈ మేరకు పోలీసులు బాల్క సుమన్ నివాసంలో అతనిని అరెస్టు చేసి వైద్య పరీక్షల నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు అనంతరం మంచిర్యాల కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో వాదనలు విన్న న్యాయస్థానం బాల్క సుమన్ కు మార్చి మూడవ తారీకు వరకు రిమాండ్ విధించినట్లు సమాచారం. 14 రోజులపాటు రిమాండ్ విధించినట్టు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ ను మూల రాజిరెడ్డిలను ఆదిలాబాద్ జైలుకు తరలిస్తున్నట్లు సమాచారం.

## నేడు మంచిర్యాల బంద్‌కు పిలుపు

జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ పోలీసులు అక్రమ అరెస్టు చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా బంద్ కు పిలుపునిచ్చారు. వర్తక, వాణిజ్య, హోటల్స్, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యాలయాలు, బ్యాంకులు, షాపులు ప్రజలు స్వచ్ఛందంగా బందులో పాల్గొని బాల్క సుమన్ మద్దతు ఇవ్వగలరని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు .

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి..




**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వ హణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 26 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం . జనరల్ 5210, ఒకేషనల్ 793 మొత్తం 6003 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5356, ఒకేషనల్ 807 మంది మొత్తం 6163 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది, బందోబస్తుకు సైతం ఏర్పాట్లు, వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.ఈ సవేశంలో జిల్లా రెవెన్యూ అధికారు విజయ లక్ష్మీ , జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి శ్రీధర్ సుమన్,వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# హాకీలో కమిషనరేట్ జట్టు ప్రతిభ

**వరంగల్ ఈస్ట్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** హైదరాబాదు లో నిర్వహించిన నాల్గవ తెలంగాణ స్టేట్ మీట్‌లో హాకీ క్రీడలో పాల్గొన్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ జట్టు విశిష్ట ప్రదర్శన కనబరిచి రెండవ స్థానం (రజత పతకం) సాధించింది.ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఏ. షుకూర్ నాయకత్వంలో జట్టు క్రీడాస్ఫూర్తితో, సమన్వయంతో ఆడుతూ ఫైనల్ వరకు చేరి రన్నరప్‌గా నిలిచింది. ఈ పోటీలలో మొదటి స్థానం (స్వర్ణ పతకం) హైదరాబాద్ జట్టు కైవసం చేసుకుంది. ఈ విజయం వరంగల్ కమిషనరేట్ పోలీసుల క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, జట్టు భావాన్ని ప్రతిబింబిస్తుంది.

# కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ ఛైర్మన్



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** ఇటీవల నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ ఛైర్మన్ బండారి అనూష బుదవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కలెక్టర్ రాజర్షిషా ను కోరారు.ఆమెతో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్యలు అన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆబర్ల కనకమ్మ - వెంకటయ్య, పుల్లా భాగ్య లక్ష్మి- సుధాకర్, మంద ఎల్లేంద్రా - భాస్కర్ ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గారు. నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకో లేని వారి కోసం ఒక కంపెనీ తో మాట్లాడను ఇండ్లు మంజూరైన ప్రతి ఒకరు ఇండ్లు కట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడు తూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు..పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకో వాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** లక్ష్మీ నరసింహా స్వామి జాతర బ్రహ్మోత్సవాలు, విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ అలాగే ఈనెల 26 నుండి మార్చి 5 వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12 కోట్ల రూపాయలతో కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని కాబట్టి భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, అందించాలని తెలిపారు. తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ద్వారా అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొడవటంచను కలుపుకొని ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విధుల నిర్వహణకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ట కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం మేళ తాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాతా శిశు కేంద్ర భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

- నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** మాతా శిశు కేంద్ర భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సూర్యాపేట మాత శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోదాడలో నవజాత శిశువును వదిలేసిన ఘటనపై జిల్లా కలెక్టర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆడ శిశువులను పుట్టగానే వదిలేయడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉయ్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైతే పిల్లలను వద్దనుకుంటారో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో శిశువును ఉంచాలని సూచించారు. కోదాడలో నవజాత శిశువును కాపాడిన ఏఎన్ఎంను కలెక్టర్ అభినందించారు. వచ్చే నెలలోపు మాత శిశు కేంద్రం పైన నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వచ్చే వారం మరోసారి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మాత శిశు కేంద్రంలో కావాల్సిన ఎక్విప్ మెంట్ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, నిత్యం హాస్పిటల్ లో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, సిఎస్ఆర్ఎమ్ఓ జనార్దన్ రెడ్డి, డాక్టర్స్, డిడబ్ల్యూఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల ఆర్థిక సాధికారతకు భారీ ఊతం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** రాష్ట్ర మైనారిటీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మైనారిటీలకు ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీ, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్, గురుకుల పాఠశాలల చైర్మన్ ఫయిమ్, ఎమ్మెల్సీలు ఇంఫెండీ, మీర్జా రహమత్ బేగ్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మైనారిటీల అభ్యున్నతికి చర్యలు చేపడుతుండగా ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన కింద 232 మందిని లక్ష్యంగా నిర్ణయించగా, ప్రస్తుతం ఎంపిక చేసిన 225 మందిలో 5 మందికి కలిపి రూ.1 కోటి 12 లక్షల 50 వేల చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి నిరుపేద మహిళకు రూ.50,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా రేవంత్ అన్న భరోసా పథకం కింద మైనారిటీలకు వాహనాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో 25 మందిని ఎంపిక చేయగా, ప్రస్తుతం 13 మందికి వాహనాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో వాహనం సుమారు రూ.1 లక్ష విలువ కలిగి ఉంటుందని తెలిపారు. మైనారిటీ వర్గాలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని నాయకులు సూచించారు.

## రీడింగ్ పోటీలు ఆరోగ్యానికి మేలు



**మొయినాబాద్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** గుర్రపు సారీ చేయడం వలన శారీరిక దారుఢ్యానికి మానవునికి ఎంతో ఆరోగ్యపరంగా దోహదపడతాయని తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు బుధవారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజిత్ నగర్ సమీపంలో గల హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ లో ఇంటర్నేషనల్ ఫోలో ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని విన్యాసాలను తొలగించి అభినందించారు ఆయన మాట్లాడుతూ ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు దేశంలో ప్రపంచవ్యాప్తంగా గుర్రపు సారి పోటీలు ఎంతో గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు ఇంటర్నేషనల్ పోలో ఛాంపియన్షిప్ పోటీలు తెలంగాణ రాష్ట్రంలోని అజిత్ నగర్ సమీపంలో గల హైదరాబాద్ పోలో రైడ్ క్లబ్లో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో. హైదరాబాద్ పోలో రెడ్ క్లబ్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్



**కల్లూరు, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** కల్లూరు మున్సిపాలిటీ పార్టీ ఎన్ఎస్పి క్యాంపస్ లో గల గిరిజన ఆశ్రమ బాలికల హై స్కూల్ ను కల్లూరు నూతన మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పలువురు మున్సిపల్ కమిషనర్లతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హై స్కూల్ విద్యార్థినిలతో కలసి సరదాగా గడిపారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హై స్కూల్ ,వసతి గృహ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థినిలతో కలిసి సామూహికంగా భోజనం చేయడం గిరిజన బిడ్డనైన తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల వసతిగృహంఅభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు తమకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తొలి పర్యటనలో భాగంగా మున్సిపల్ చైర్మన్ గా తన విజయాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బిస్కెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్లు దాసరిసుధారాణి, భూక్య రాంబాయి, పెద్ద బోయిన లక్ష్మీ నరసింహారావు, ఉబ్బన రాంబాబు,కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, యాస శ్రీకాంత్ , కిష్టంశెట్టి కొండలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యనే భవిష్యత్తుకు బలమైన పునాది

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**కనగల్లు, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** బాలికలు విద్య లో రాణించినప్పుడే వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని రోడ్లు భవనము లు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాల వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులు, కళాశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించాలని, వారి సామర్థ్యం, పట్టుదల తో ముందుకు ప్రయాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకొని విద్య నేర్పిన గురువులతోపాటు కన్న తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులను కేటాయించి అభివృద్ధి చేయడంలో కృతనిశ్చయంతో ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని కళాశాల తో పాటు ఇతర ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించి పేద విద్యార్థులకు కార్పొరేట స్థాయిలో మెరుగైన విద్యను అందించడమే తన చిరకాల స్వప్నమని మంత్రి పేర్కొన్నారు. నల్లగొండ నగరంలోని 38 వ, 41వ, డివిజన్లో మున్సిపల్ పార్కులు, పలు అభివృద్ధి పనుల కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రథమ కర్తవ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య యాదవ్, కలెక్టర్ బి .చంద్రశేఖర్, ఎస్పీ శరత్చంద్ర పవర్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి, ఆర్డీఓ అశోక్ రెడ్డి, 38,41 డివిజన్ల కార్పొరేటర్లు బొడ్డు లక్ష్మి, కేసాని వేణుగోపాల్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పునరావాస పనులు వేగవంతం

- ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కే.శివ కుమార్ నాయుడు



**జడ్చర్ల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ భూనిర్వాసితులకు పునరావాసం, పునర్నిర్మాణం కల్పించే పనులను ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కే.శివ కుమార్ నాయుడు ఐఏఎస్ సందర్శించి సమీక్షించారు. ఉదండాపూర్ గ్రామస్థులు, వల్లూరు, ఐదు తండాల భూనిర్వాసితుల కోసం తెలంగాణ ప్రభుత్వం 291 ఎకరాల భూమిని సేకరించిందనీ, ఈ పునరావాస కేంద్రం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 171.55 కోట్లను మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ పర్యవేక్షక ఇంజనీర్ ఉదయ్ శంకర్ పనుల పురోగతిని కమిషనర్కు వివరించారు. మొత్తం 2600 పీడీఎఫ్ లకు గాను ఇప్పటివరకు దాదాపు 2400 ప్లాట్ల పనులు పూర్తి చేయబడ్డాయనీ, వీటితో పాటు పాఠశాల భవనాలు, నీటి ట్యాంకులు, ఇంటింటికీ నల్లా కనెక్షన్లు, విద్యుత్ పనులు ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. భూ నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారం గురించి చర్చిస్తూ, ఇప్పటివరకు స్ట్రక్చర్ పేమెంట్లు, నగదు ప్రయోజనాల కింద రూ. 250 కోట్లు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఇంకా రూ. 430 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈ నిధులను త్వరగా మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. సమీక్షా కార్యక్రమంలో ఇరిగేషన్ సర్కిల్ 02 పర్యవేక్షక ఇంజనీర్, అధికారులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు శివాలయం సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మేళ్లచెరువు, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం మేళ్లచెరువు శివాలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు, చైర్మన్, దేవస్థానం ఈవో మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు తదుపరి ఎడ్ల పందెం పోటీలను ప్రారంభించి ప్రసంగించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేళ్లచెరువు జాతరకు ప్రభుత్వం తరపున కోటి రూపాయలు మంజూరు చేయించానని, ఇక్కడికి రావడం ఎడ్ల పందాల పోటీలను తిలకించడం చాలా సంతోషంగా ఉందని, జిల్లాలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని త్వరలో పూర్తి చేయించి జిల్లాను, ఈ ప్రాంతమును రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచుతానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పెల్లి లచ్చయ్య, దేవస్థానం ఈవో రామచంద్రరావు, దొంత గాని శ్రీనివాస్, నర్సిరెడ్డి, వీరారెడ్డి, భాస్కర్ రెడ్డి, అరుణ్ దేశ్ముకు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా..

- చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన కోడి శ్రీనివాసులు



**చండూరు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** చండూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన కోడి శ్రీనివాసులు బుధవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఆశీర్వదించి, ఘనంగా సన్మానించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులతో కలిసి అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ఉన్న తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్లు, అధికారులు మరియు ప్రజలందరినీ సమన్వయం చేసుకుంటూ.. చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, పారదర్శకమైన, అవినీతి రహిత పాలనను అందిస్తానని స్పష్టం చేశారు. తన విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు, ఆశీర్వదించిన పెద్దలకు మరియు అండగా నిలిచిన మిత్రులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలని, అందరి సహకారంతో చండూరును ప్రగతి పథంలో నడిపిస్తానని ఈ సందర్భంగా కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## ఫర్టిలైజర్స్ యాప్ ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**కల్లూరు, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** మండలంలో ఎరువుల దుకాణాల నిర్వహణ డీలర్స్ ఫర్టిలైజర్స్ యాప్ ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలనిఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తెలిపారు. బుధవారం కల్లూరు మండలంలోని కప్పలబంధం, కల్లూరు, చెన్నూరు గ్రామాలలో ఎరువుల దుకాణాలను ఆయన స్థానిక ఏవో మాదాబత్తుల రూపతో కలిసి తనిఖీ చేశారు . ఆయా గ్రామాల్లోని ఎరువుల నిల్వల గోడౌన్నును సందర్శించి స్టాక్ వివరాలు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. పోస్ మిషిన్ కు గ్రౌండింగ్ బ్యాలెన్స్ సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేయండం జరిగింది. అదేవిదంగా చెన్నూరులో రైతు గుర్తింపు కార్డు ఆన్లైన్ ప్రక్రియ కాంపెయిన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ఎం రూప వ్యవసాయ విస్తరణ అధికారులు పవన్ కళ్యాణ్ వెంకట లీల, సొసైటీల కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

### రాయితీపై వ్యవసాయ రోటావేటర్లు ట్రాక్టర్ పనిముట్లుకు దరఖాస్తులు ఆహ్వానం

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి,వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా కల్లూరు మండలానికి రాయితీపై 6 రోటావేటర్లు, 11 ట్రాక్టర్ పనిముట్లకు నిధులు విడుదలైనట్లు మండల వ్యవసాయ అధికారి మాదాబత్తుల రూప తెలిపారు. సబ్సిడీపై యంత్ర పరికరాలు కావలసిన అర్హులైన రైతులు ఈనెల 20 తేదీ సాయంత్రం 5 గంటలలోపు రైతు వేదిక కల్లూరు కార్యాలయం నందు, దరఖాస్తు ఫారంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్ సి అగ్రికల్చర్ పర్పస్), ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్.పాసుపోర్ట్ ఫోటోలు అందజేయాలని సూచించారు.

## పలు సమస్యలపై జిల్లా ఎస్పీని కలిసిన పోతిరెడ్డి



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ని బుధవారం లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలోని పలు సాంకేతిక, ప్రజాసమస్యలపట్ల ప్రత్యేకంగా దృష్టిసారించాలని, 3బిరాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలుగా, పారిశ్రామిక వాడలుగా పేరుగాంచిన ప్రముఖ సారపాక, లక్ష్మీపురం ప్రాంతాలలో పెరుగుతున్న వ్యాపార, వాణిజ్య,రవాణా, అధిక జనాభా దృష్ట్యా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, మినీ భారతదేశం గా మిలితమై ఉన్న సారపాక, గాంధీనగర్, పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ, అసాంఘిక ఘటనలు చోటుచేసుకోకుండా సమస్యాత్మాక ప్రాంతాలలో సీసీకెమెరాల నిఘా ఏర్పాటుకు కృషి చేయాలని, అందుకుగానూ సమాజ బాధ్యతగా, స్థానికులుగా మా వంతు తోడ్పాటు అందిస్తామని, ప్రజాశ్రేయస్సుకై నిత్యం ముందుంటామని మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి తెలియజేశారు. ఈ మేరకు ఎస్పీ స్పందిస్తూ త్వరలోనే స్వయంగా పరిశీలిస్తానని, తప్పకుండా జిల్లా పోలీస్ వ్యవస్థ నుండి ప్రజావసరాలకు అనుగుణంగా పటిష్టమైన చర్యలు చేపడతామని, అందుకు మన అందరి సమిష్టి కృషి వసరమని అన్నారు. అనంతరం లక్ష్మీపురం ప్రాంతంలో ఆర్గానిక్ పంటలను సాగుచేస్తూ ఆదర్శ రైతుగా నిలుస్తున్న యారం లక్ష్మీరెడ్డి ని ఎస్పీ కి పరిచయం చేసి, పలు విషయాలపై మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్,మేడిపల్లి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు విద్యా సంస్థలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**చండూరు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** చండూరు మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థలను జిల్లా విద్యాధికారి (డీఈవో) బొల్లారం బిక్షపతి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేజీబీవీ బాలికల పాఠశాల, చండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. బోధనలో నాణ్యత ఆధునిక పద్ధతులపై నొక్కి తరగతి గదులకు వెళ్లిన డీ.ఈ.ఓ, విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన పలు కీలక సూచనలు చేశారు విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా విద్యా బోధనా సామగ్రిని విరివిగా ఉపయోగించాలి. గుణాత్మక విద్య, కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా గుణాత్మక విద్యను అందించాలి. ఆధునిక పద్ధతులు: మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్నమైన మరియు ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం మరియు వసతుల పరిశీలన కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, విద్యార్థులకు పోషక విలువలతో కూడిన స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీ.ఈ.ఓ వెంట చండూరు మండల విద్యాధికారి (ఎంఈఓ) ఉట్కూరు సుధాకర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లి యాదగిరి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలను సాధించడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది.




## 'ఆంథ్రోపిక్ Xఆంథ్రోపిక్'.. భారత కంపెనీ న్యాయపోరాటం

**న్యూఢిల్లీ:**ఐటీ రంగంలో కృత్రిమ మేధ సంస్థ 'ఆంథ్రోపిక్' సృష్టించిన అలజడి అంతా ఇంతా కాదు. టెక్ కంపెనీలను భయపెట్టిన ఈ అమెరికా స్టార్టప్‌కు ఇప్పుడు భారత్‌లో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. కంపెనీ పేరే అందుక్కారణం..! ఇదే 'ఆంథ్రోపిక్ పేరుతో ఇప్పటికే కర్ణాటకలో ఓ కంపెనీ కొనసాగుతోంది. తాజా స్టార్టప్ మూలంగా తమ వ్యాపారం దెబ్బతింటోందని ఆరోపిస్తూ భారత కంపెనీ యజమాని న్యాయపోరాటానికి దిగారు.అమెరికా ఏఐ కంపెనీ ట్రేడ్‌మార్క్ నిబంధనలను ఉల్లంఘిస్తోందంటూ భారత్‌కు చెందిన 'ఆంథ్రోపిక్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అయ్యజ్ ముల్లా కోర్టును ఆశ్రయించారు. బెళగావిలోని కమర్షియల్ డివిజన్ అండ్ డిస్ట్రిక్ట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 16న కోర్టుకు రావాలని అమెరికా 'ఆంథ్రోపిక్' సంస్థ ప్రతినిధులను ఆదేశించింది. వారు గైర్హాజరవడంతో మార్చి 9న రావాలని మరోసారి సమన్లు జారీ చేసింది.'ఆంథ్రోపిక్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్' కంపెనీని 2017లో స్థాపించారు. అప్పటినుంచి ఐటీ రంగంలో ఈ సంస్థ సేవలందిస్తోంది. తాజా పరిణామాలపై ఈ కంపెనీ ఎండీ అయ్యజ్ ముల్లా మాట్లాడుతూ.. "మాది చిన్న సంస్థే కావొచ్చు. కానీ ఈ బ్రాండ్ పేరును మేమే ముందునుంచీ వినియోగిస్తున్నాం. విద్య, కనెక్టివిటీ, సేఫ్టీ వంటి రంగాల్లో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను అభివృద్ధి చేశాం. జీనిబిష్త్రతీనీజూతిఇ.తిని పేరుతో మా కార్యకలాపాలు సాగిస్తున్నాం. మా కస్టమర్లకూ ఈ పేరే తెలుసు. ఇక, అమెరికా ఏఐ కంపెనీ 'ఆంథ్రోపిక్' 2021లో ప్రారంభమైంది. మా పేరునే ఉపయోగించి వారు స్టార్టప్‌ను ఏర్పాటుచేశారు. సోషల్ మీడియాలోనూ అదే పేరును వినియోగిస్తున్నారు. దీంతో ఇప్పుడు మా కస్టమర్లు ఆంథ్రోపిక్ గురించి నెట్టింట వెతికితే జీనిబిష్త్రతీనీజూతిఇ.ఇనీఎ డొమైన్‌కు వెళ్తోంది. దీనివల్ల మా వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడుతోంది. మేం నష్టపోవాల్సి వస్తోంది" అని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల అమెరికా స్టార్టప్ 'ఆంథ్రోపిక్' విడుదల చేసిన కొత్త క్లాడ్ ఏఐ టూల్స్‌తో టెక్ రంగం కుదేలైన సంగతి తెలిసిందే. దీంతో ఈ పేరు నెట్టింట మార్మోగింది. అంతేకాదు.. ఈ సంస్థ భారత్‌లోనూ అడుగుపెట్టడం చర్చనీయాంశమైంది. ఇటీవలే బెంగళూరులో తన తొలి కార్యాలయాన్ని ప్రారంభించింది. మరోవైపు ఈ ఏఐ స్టార్టప్‌తో భారత టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ జట్టు కట్టింది.




# ఆఖర్లో కొనుగోళ్లు..

## మూడో రోజూ లాభాల్లో సూచీలు




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. ముఖ్యంగా మెటల్, ప్రభుత్వరంగ బ్యాంక్ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగియగా.. నిఫ్టీ 25800 ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 83,553.59 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,450.96) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 83,163.62 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. తర్వాత మళ్లీ లాభాల బాట పట్టింది. చివరికి 283.29 పాయింట్ల లాభంతో 83,734.25 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 93.95 పాయింట్ల లాభంతో 25,819.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఎటర్నల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4922 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## యూట్యూబ్ డౌన్..

### లక్షలాది మంది యూజర్ల ఫిర్యాదు

**న్యూఢిల్లీ:**ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో బుధవారం కొంతసేపు అంతరాయం నెలకొంది. వీడియోలు ప్లే కాకపోవడం, లాగిన్ అవకపోవడం వంటి సమస్యలు తలెత్తాయి. దీంతో లక్షలాది మంది యూజర్లు సామాజిక మాధ్యమాల వేదికగా ఫిర్యాదులు చేశారు. అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్య తలెత్తినట్లు డౌన్‌డిటెక్టర్ వెల్లడించింది. దాదాపు మూడు లక్షల మందికి పైగా యూట్యూబ్‌పై ఫిర్యాదులు చేసినట్లు తెలిపింది. ముఖ్యంగా యాప్‌లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో పాటు వెబ్‌సైట్, యూట్యూబ్ టీవీ సేవల్లోనూ అంతరాయం నెలకొంది. దీనిపై యూట్యూబ్ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ""రికమెండేషన్ సిస్టమ్‌లో సమస్య వల్ల యూట్యూబ్ హోంపేజీ, యాప్, యూట్యూబ్ కిడ్స్, మ్యూజిక్‌లో వీడియోలు రావట్లేదు. లాగిన్ అవలేకపోతున్నామని కూడా కొందరు చెబుతున్నారు. ఇది విస్తృత సమస్య" అని యూట్యూబ్ వెల్లడించింది. ఈ సమస్యను పరిష్కరించామని, ప్రస్తుతం అన్ని సేవలు యథావిధిగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది.




## తగ్గిన బంగారం దిగుమతులు ... తగ్గేదేలే అంటున్న వెండి..!

అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నా.. దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు మాత్రం పెద్ద మొత్తంలో కొనసాగుతున్నాయి. అయితే, బంగారం విషయంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో దీని దిగుమతులు తగ్గుముఖం పట్టగా.. వెండి కొనుగోళ్లు మాత్రం భారీగా పెరిగాయి. ఈ మేరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గత 9 నెలల గణాంకాలను వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.ఏప్రిల్- డిసెంబర్ మధ్య దేశంలో బంగారం ధరలు సగటున 25 శాతం మేర పెరిగాయి. ధరలు భారీగా పెరగడంతో దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. 9 నెలల కాలంలో దిగుమతులు 18.3 శాతం తగ్గి 522 టన్నులకు పరిమితమైంది. విలువ పరంగా చూసినప్పుడు పసిడి దిగుమతుల బిల్లు 1.8 శాతం పెరిగి 49.4 బిలియన్ డాలర్లుగా నమోదైందని వాణిజ్య మంత్రిత్వశాఖ పేర్కొంది.మరోవైపు వెండి ధరలు సగటున 46.7 శాతం మేర పెరిగాయి. అయినా దిగుమతులు ఏకంగా 56 శాతం పెరిగి 5,727 టన్నులు భారత్‌లోకి వచ్చింది. విలువపరంగా చూస్తే ఈ మొత్తం 7.8 బిలియన్ డాలర్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే 9 నెలల కాలంలో నమోదైన 3.4 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఈ మొత్తం రెట్టింపు కావడం గమనార్హం. పసిడిని కేవలం పెట్టుబడి సాధనంగా భావిస్తుండగా.. వెండికి అటు ప్రజల నుంచి ఇటు పరిశ్రమల నుంచి డిమాండ్ ఉండటం ఈ పరిస్థితి కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.


## వన్‌టైమ్ స్క్రీన్ రీప్లేస్‌మెంట్‌తో ఇన్ఫినిక్స్ నుంచి కొత్త ఫోన్

**న్యూఢిల్లీ:**చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ ఇన్ఫినిక్స్ దేశీయ మార్కెట్‌లోకి కొత్త ఫోన్ విడుదల చేసింది. నోట్ ఎడ్జ్ 5జీ (ఎనిటతినితిలీ ఔనీబివ ఇటణవ 5ఉ) పేరిట దీన్ని లాంచ్ చేసింది. 1.5ఎ డిస్‌ప్లే, 6,500ఎంష్త్ర, 45చి ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో వస్తోంది. దేశీయ మార్కెట్‌లోకి ఈ ఏడాది ఇన్ఫినిక్స్ నుంచి వస్తున్న తొలి ఫోన్ ఇదే కావడం గమనార్హం. లాంచ్ ఆఫర్‌లో భాగంగా 12 నెలల సాధారణ వారెంటీతో పాటు 12 నెలల ఎక్స్‌టెండెడ్ వారెంటీ సదుపాయాన్ని కంపెనీ కల్పిస్తోంది. వన్‌టైమ్ స్క్రీన్ రీప్లేస్‌మెంట్ ఆఫర్‌ను కూడా అందిస్తోంది.ఇన్ఫినిక్స్ నోట్ ఎడ్జ్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 6జీబీ+128 జీబీ వేరియంట్ ధర రూ.21,999గా నిర్ణయించారు. 8జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ. 23,999, 8జీబీ+256 జీబీ వేరియంట్ ధర రూ.25,999గా కంపెనీ పేర్కొంది. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ ఆఫర్లతో రూ.2000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. 12 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐని కూడా ఆఫర్ చేస్తున్నారు.



**ఫోన్ ప్రత్యేకతలు**

ఈ ఫోన్‌లో 6.78 అంగుళాలు, 1.5ఐ అమోలెడ్ 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే ఇచ్చారు. ఇది 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 120ఊశి రిఫ్రెష్ రేటుతో వస్తోంది. 7ఐ గోరిల్లా గ్లాస్‌ను అమర్చారు. ఐపీ 65 రేటింగ్‌తో వస్తోంది. 50 ఎంపీ ప్రధాన కెమెరా, 50 ఎంపీ సెకండరీ కెమెరా ఉన్నాయి. 13 ఎంపీ సెల్ఫీ కెమెరాను అమర్చారు. మీడియాటెక్ డైమెన్‌సిటీ 7100 ప్రాసెసర్‌ను అమర్చారు. ఫోన్ ఆండ్రాయిడ్ 16 ఆధారిత ఎక్స్‌ఓఎస్ 16తో పనిచేస్తుంది. మూడేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, 5 ఏళ్ల వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ హామీ ఇస్తోంది. ఈ ఫోన్ సిల్క్ ఫైబర్ ఫినిష్, స్టెల్లార్ బ్లూ, లూనర్ టైటానియం రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఇన్ఫినిక్స్ వెబ్‌సైట్, రిటైల్ స్టోర్లలో నేటి నుంచే విక్రయించనున్నారు.




# కిమ్ రాజ్యంలో 'అత్తాకోడళ్ల' పోరు?



నిరంకుశ పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే కిమ్ రాజ్యంలో కుటుంబ పోరుకు తెర లేచిందా? అధికార పగ్గాల కోసం అత్తా కోడళ్లు పోటీ పడనున్నారా? ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే ఇలాంటి ప్రశ్నలే ఎదురవుతున్నాయి. ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన వారసత్వ పగ్గాలను 13 ఏళ్ల తన కుమార్తె కిమ్ జు యేకు అప్పగించే అవకాశం ఉన్నట్లు ఇటీవల దక్షిణ కొరియా స్పై ఏజెన్సీ వెల్లడించింది. అదే జరిగితే కిమ్ కు తన సోదరి నుంచి సవాలు ఎదురయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**కుమార్తెకు పట్టం..**

కిమ్ జోంగ్ ఉన్ తన రాజకీయ వారసురాలిగా కుమార్తె కిమ్ జు యే(ఐతిఎ ఏబీ ంవ)ను ప్రకటించే అవకాశాలున్నట్లు దక్షిణ కొరియా నిఘా సంస్థ నేషనల్ ఇంటెలిజెన్స్ సర్వీస్(ఎన్ఐఎస్) అంచనా వేసింది. ఈ నెలాఖరులో కిమ్‌కు చెందిన వర్కర్స్ పార్టీ సదస్సు జరగనుంది. ఇదే వేదికగా ఆయన తన వారసత్వ ప్రణాళికలకు పార్టీ పరంగా ఆమోదముద్ర వేసుకునే అవకాశం ఉందని తెలిపింది. 13 ఏళ్ల కిమ్ జు యే 2022లో తొలిసారిగా ప్రపంచానికి కనిపించింది. ఆ తర్వాత ఆయుధ పరీక్షల నుంచి మిలిటరీ పరేడ్‌ల వరకు పలు అధికారిక, కీలక కార్యక్రమాల్లో తండ్రి వెంట హాజరైంది. వాస్తవానికి ఉత్తరకొరియా పురుషాధిక్య నాయకత్వ క్రమాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆమెకు వారసత్వ బాధ్యతలు అప్పగించే అవకాశాలు తక్కువనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కానీ, గతేడాది సెప్టెంబరులో కిమ్ జోంగ్ ఉన్‌తో కలిసి బీజింగ్ పర్యటనకు వెళ్లడంతో ప్రపంచం దృష్టి ఆమెపై పడింది. కిమ్ రాజకీయ వారసురాలు ఆమెనే అనే అంచనాలు నాటినుంచే బలపడ్డాయి.

**సోదరీ.. శక్తిమంతమైన నాయకురాలే**

అయితే, వారసత్వ పగ్గాల బదిలీ విషయంలో కిమ్ జోంగ్ ఉన్‌కు తన సోదరి కిమ్ యో జోంగ్ నుంచి ప్రతిఘటన ఎదురయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. 38 ఏళ్ల యో జోంగ్ ప్రస్తుతం దేశంలోనే రెండో అత్యంత శక్తిమంతమైన నాయకురాలిగా పేరొందారు. కొరియా వర్కర్స్ పార్టీ సెంట్రల్ కమిటీలో సీనియర్ హోదాలో ఆమె కొనసాగుతున్నారు. ఆమెకు దేశం లోపలా, వెలుపలా మంచి పాపులారిటీ ఉంది. సోదరుడి కిమ్ జోంగ్ ఉన్ పాలన పైనా ఆమె ప్రభావం చూపించగలరని చెబుతారు. 2022లో దక్షిణ కొరియా రక్షణమంత్రిని టార్గెట్ చేస్తూ కిమ్ యో జోంగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. దక్షిణ కొరియా వినాశనం తప్పదంటూ ఆమె నాడు తీవ్రంగా బెదిరించారు. ఆ తర్వాత కూడా పలుమార్లు అమెరికా, జపాన్ వంటి దేశాలను హెచ్చరిస్తూ వార్తల్లో నిలిచారు. కిమ్ జోంగ్ ఉన్‌కు హఠాత్తుగా ఏమైనా జరిగితే అధికార బాధ్యతలు అందుకునేది అతని సోదరి అని గతంలో అంచనాలు వెలువడ్డాయి. రాజకీయంగానే గాక.. ఆమెకు మిలిటరీ మద్దతు కూడా ఉంది. అవకాశం వస్తే దేశ నాయకత్వ పగ్గాలను అందుకోవడానికి అన్నివిధాలా ఆమె సిద్ధంగా ఉన్నారంటూ దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ మాజీ అధికారి ఒకరు ఆ మధ్య అంచనా వేశారు.

**కిమ్ కుటుంబంలో 'రక్తచరిత్ర'..**

కిమ్ కుటుంబంలో ఇలాంటి తగాదాలు కొత్తేం కాదు. రాజకీయంగా తన ఎదుగుదలకు అడ్డు అని భావించిన వారిని కిమ్ చాకచక్యంగా తప్పిస్తారనే ప్రచారం ఉంది. అధికారంలోకి వచ్చిన కొన్నేళ్ల తర్వాత 2013లో తన బంధువు, మెంటార్ అయిన జాంగ్ సోంగ్ థేక్‌కు మరణశిక్ష అమలు చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై కిమ్ ఈ చర్యలు తీసుకున్నట్లు నాడు వార్తలు వచ్చాయి. ఇక, కిమ్ సవతి సోదరుడు కిమ్ జోంగ్ నామ్ 2017లో మలేసియా ఎయిర్‌పోర్టులో హత్యకు గురయ్యారు. ఆ ఘటన వెనక కిమ్ హస్తం ఉందని ఆరోపణలు ఉన్నాయి.

## చలామణిలో రూ.40 లక్షల కోట్ల నగదు

### ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక

**హైదరాబాద్:** దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవం కొనసాగుతున్నా, ప్రజల చేతుల్లో నగదు వినియోగమూ అదే స్థాయిలో పెరుగుతోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీల సంఖ్య-విలువ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నా, 2026 జనవరి చివరికి చలామణిలో ఉన్న నగదు పరిమాణమూ జీవనకాల గరిష్ఠమైన రూ.40 లక్షల కోట్లకు చేరినట్లు ఎస్‌బీఐ రీసెర్చ్ తాజా నివేదిక వెల్లడించింది. అయితే అయిదేళ్ల వ్యవధిలో స్థూల దేశీయోత్పత్తితో పోలిస్తే, నగదు నిష్పత్తి 14.4% నుంచి 11 శాతానికి తగ్గడం, ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులను అద్దం పడుతోంది. ఈ నివేదిక ప్రకారం..తెలుగు రాష్ట్రాల్లో అధికంగా రూ.100 నోట్ల వినియోగం: కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణ పెరుగుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో క్రమంగా తగ్గుతోంది. 2022-23లో ఏపీలో ఒక్కో ఏటీఎం నుంచి సగటున నెలకు రూ.1.57 కోట్లు విత్‌డ్రా అయ్యేవి. 2025-26 డిసెంబరుకు ఇది రూ.1.34 కోట్లకు తగ్గింది. అంటే డిజిటల్ లావాదేవీలు అధికమయ్యాయి. సాధారణంగా డిజిటల్ చెల్లింపులు పెరిగాక, తక్కువ విలువైన నోట్ల వినియోగం తగ్గుతుంది. కానీ, తెలంగాణ, ఏపీలో రూ.100 నోట్ల వినియోగం పెరుగుతోంది. తమిళనాడులో రూ.200 నోట్ల వినియోగం అధికంగా ఉంది. కర్ణాటక వాణిజ్య పన్నుల శాఖ చిన్న వ్యాపారులు, విక్రేతలకు దాదాపు 18,000కు పైగా జీఎస్టీ నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామం వ్యాపారులను డిజిటల్ చెల్లింపుల నుంచి నగదు వైపు మళ్లేలా చేసింది. బంగారం, వెండి ధరలు విపరీతంగా పెరగడం.. మార్కెట్లో నగదు లభ్యత పెరగడానికి ఒక కారణం. గృహస్థులు తమ వద్ద ఉన్న పాత ఆభరణాలను విక్రయించి, నగదుగా మార్చుకుంటున్నారు. రూ.500 నోట్లదే ఆధిపత్యం: 'యూపీఐ ప్రధానంగా చిన్న మొత్తాల నోట్లకు (రూ.100, రూ.200) ప్రత్యామ్నాయంగా మారింది. పెద్ద నోట్లకు (రూ.500) కాదు. రూ.500 కంటే తక్కువ విలువైన లావాదేవీలే యూపీఐలో 86% వాటా కలిగి ఉన్నాయి. అందుకే, మార్కెట్లో రూ.500 నోట్ల ఆధిపత్యం కొనసాగుతోంద'ని నివేదిక తెలిపింది.

## చాకు విక్రయాలు.. బ్లింకిట్‌పై కేసు నమోదు

క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్‌పై దిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో ఫోల్డింగ్ పాకెట్ చాకులను విక్రయించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల దేశరాజధానిలో జరిగిన రెండు వేర్వేరు హత్య కేసుల్లో నిందితులు ఉపయోగించిన కత్తులను బ్లింకిట్ నుంచి కొనుగోలు చేసినట్లు తేలడంతో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, 7.62 సెం.మీ పొడవు, 1.72 సెం.మీ వెడల్పు గల బ్లేడ్లు ఉన్న ఫోల్డింగ్ పాకెట్ చాకులను మాత్రమే ఆన్‌లైన్‌లో విక్రయించాలి. కాగా నిందితులు వినియోగించిన చాకులు 8సెం.మీ పొడవు, 2.5సెం.మీ వెడల్పుతో ఉన్నాయి. దీంతో ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా వీటిని విక్రయిస్తున్నందుకు ఆయుధ చట్ట ఉల్లంఘన కింద పోలీసులు బ్లింకిట్‌పై కేసు నమోదు చేశారు. అనంతరం దిల్లీలోని అన్ని బ్లింకిట్ స్టోర్లపై దాడి చేసి..55కి పైగా చాకులను స్వాధీనం చేసుకున్నారు.

blinkit
India's Last Minute App

## ఇండియా ఏఐ సదస్సు మరో రోజు పొడిగింపు




భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సును మరో రోజుకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సదస్సుకు భారీగా ప్రదర్శనకారులు, సందర్శకులు తరలివస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దిల్లీలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు మొదట కేంద్రం పేర్కొంది. కాగా దీనికి విపరీతమైన స్పందన వస్తుండడంతో 21వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. ప్రజల సౌలభ్యం కోసం ఎక్స్‌పో సమయాన్ని సాయంత్రం 6 గంటలకు బదులుగా రాత్రి 8 గంటల వరకు పొడిగించామంది. సమిట్‌లో భాగంగా గురువారం పలు అధికారిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో భారత్ మండపంలోకి రేపు ప్రజలను అనుమతించరని నిర్వాహకులు తెలిపారు. 21 వరకు ఈ సమిట్ కొనసాగుతుంది. సదస్సు కోసం 3 లక్షల మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు 2.5 లక్షల మంది ఇందులో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమానికి యువత అధికంగా హాజరవుతుండడం వారిలో ఏఐపై పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తోందన్నారు. ఇదీ చదవండి: భారత ఏఐ ప్రయాణంలో మేం కూడా..: గూగుల్ సీఈఓ

## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ కుమ్మక్కయ్యారు

న్యూఢిల్లీ(జనంసాక్షి):కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు.

## ఇమ్రాన్ హత్యకు నఖ్వీ కుట్ర

### పాక్ మాజీ ప్రధాని సోదరీమణుల ఆరోపణ



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్యంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని పలువురు క్రికెట్ దిగ్గజాలు పాక్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ తోబుట్టువులు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆసిమ్ మునీర్, పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ తమ సోదరుడి హత్యకు కుట్ర పన్నుతున్నారంటూ ఆరోపించారు. ఈ కుట్ర గురించి ఇటీవల ఇమ్రాన్ తమకు చెప్పారని పేర్కొన్నారు. "వారు నన్ను చంపుతారు. నన్ను చంపడానికి పథకం వేశారు" అని తమ సోదరుడితో జరిగిన సంభాషణను ఉజ్మా ఖాన్, అలీమాఖాన్ మీడియాకు వెల్లడించారు. "మోసిన్ మమ్మల్ని బెదిరిస్తున్నాడు. మా సోదరుడికి కానీ, మాకు కానీ ఏమైనా జరిగితే.. ఎవరినీ వదిలిపెట్టం" అని హెచ్చరించారు. జైలు గదిలో సుదీర్ఘకాలంగా ఒంటరిగా ఉంచడంతో ఇమ్రాన్ కంటిచూపు కోల్పోతున్నారని, ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తోందని పాక్ (ఖజీనితిబబిజీని) సుప్రీంకోర్టు నియమించిన న్యాయవాది పరిశీలనలో వెల్లడైన సంగతి తెలిసిందే. ఆయన కుడికన్ను చూపు 85% కోల్పోయినట్లు వార్తలు వచ్చాయి. వెంటనే ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

# ప్రతి నాయకులను మించి అధికారుల తీరు

## ప్రశాంతమైన ఖమ్మం జిల్లాలో బుసలు కొడుతున్న విషనాగులు

- ఐక్యతను పెంచేచోట అనైక్యతకు పునాదులు
- దేశాన్ని ఇంకెంత ఆగం చేయాలని..?
- ఉన్నతాధికారుల చర్యల లోపం
- సమదృష్టి వీడి విద్వేష పూరిత స్టేటస్‌లు
- హేట్ స్పీచ్ చట్టం అమలుకు డిమాండ్



భారతదేశం భౌగోళికంగా, సాంస్కృతికంగా విభిన్నంగా ఉన్నప్పటికీ, అంతర్గతంగా ఐక్యంగా ఉంది. బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందడానికి వివిధ ప్రాంతాల ప్రజలు, మతాల వారు కలిసికట్టుగా పోరాడారు, ఇది ప్రజల మధ్య ఐక్యతను పెంచింది. భారత రాజ్యాంగం లౌకిక విధానాన్ని పాటిస్తూ, అన్ని ప్రాంతాలు, మతాల వారికి సమాన హక్కులు, భద్రతను కల్పిస్తుంది. ప్రజా ఐక్యత భారత రాజ్యాంగం, దేశ సమగ్రతకు ప్రాతిపదికగా నిలుస్తుంది. గంగా జమున తెహజీబ్ అంటే ఉత్తర భారతదేశంలో, ముఖ్యంగా గంగా-యమునా నదుల పరివాహక ప్రాంతాల్లోని హిందూ-ముస్లిం సంస్కృతుల సమ్మేళనం. చదువుకున్న ప్రతి ఒక్కరు శాంతిని , సామరస్యాన్ని , ఐక్యతను, పరస్పర గౌరవ మర్యాదలను కలిగి ఉంటారు.

**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** ఖమ్మంలో కొన్ని విష నాగులు బయటకు వస్తున్నాయి. విష సంస్కృతిని పెంచి పోషించేందుకు ప్రభుత్వాధికారుల అవతారం ఎత్తుతున్నారు. ప్రభుత్వ అధికారి అంటే దేశంలో, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు చెల్లించిన పన్నులతో సేవకుడిగా ఉండి ప్రభుత్వం ద్వారా పరిష్కారం అయ్యే కష్టాలు, సమస్యలు తీర్చడానికి నియమించబడిన బాధ్యతాయుత వ్యక్తి. అలాంటి వారిలో మతం, కులం అనే విషం అధికమవుతుంది. సోషల్ మీడియా వేదికగా ఇష్టారీతిన విద్వేషాలు రెచ్చగొట్టడానికి పూనుకుంటున్నారు. అధికారులు ప్రజా సేవకులు అనే విషయాన్ని మరిచి వ్యవహరిస్తున్నారు. ఓ కులం వారిని, మతం వారిని టార్గెట్ చేయడం దాంతో రాక్షస ఆనందం పొందడం వంటి అంశాలకు తావిస్తున్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్య వ్యవస్థలతో సంబంధం కలిగి ఉన్న ఉద్యోగులు వింత పోకడలు పోతున్నారు.

**ఇతర వర్గాల వారిపై విషం**

మంత్రి పొంగులేటి ఇలాఖాలోని తిరుమలాయపాలెంలో కొత్తగా నియమింపబడిన ఓ వార్డెన్ ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి తన వాట్సప్ స్టేటస్ ల ద్వారా ఇతర వర్గాల వారిపై విషం చిమ్ముతున్నది. గతంలో క్రమ శిక్షణకు మారు పేరైన పోలీస్ శాఖలో పనిచేసిన ఈమె ప్రస్తుతం వార్డెన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నది. చేతినిండా పని లేక ఇప్పుడు ఆమె కొత్త పని పెట్టుకుంది. ఆమెకు ఇప్పుడే ఓ వర్గం హక్కులు, మరో వర్గం విధులు గుర్తొచ్చాయి. అంతగా హక్కుల సాధన కోసం పరితపించే తాను ఉద్యోగానికి రాజీనామా చేసి వీధుల్లో రాజకీయం చేసుకుంటే ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేదు, ఉండదు. కాని అన్నివర్గాలు చెల్లించే పన్నుల ద్వారా వేతనం తీసుకుంటూ ఓ వర్గానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా పోస్టింగులు పెట్టుకోవడం సరైంది కాదనే విషయాన్ని మరిచింది. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉంటారు. సూర్యోదయం కంటే ముందు తిని సూర్యస్తమయం వరకు ఏమి తినరు, తాగరు. అనేకమంది చిరు వ్యాపారులు సైతం నిష్టగా ఉపవాసాలు ఉండి. అనేక మందిని కలిసి ఇఫ్తార్ విందులు ఇస్తారు. దేశ ఐక్యతకు ఈ మాసం చిహ్నంగా నిలుస్తుంది. సోదర భావం వెదజల్లుతుంది. రంజాన్ మాసంలో దేశవ్యాప్తంగా ఇంచుమించుగా వేల కోట్ల వ్యాపారం జరుగుతుంది. మొత్తంగా, రంజాన్ మాసం దేశవ్యాప్తంగా వ్యాపార రంగాని కి, ముఖ్యంగా రిటైల్, ఆహార పరిశ్రమలకు లాభదాయకమైన సమయంగా అందరికి తెలిసిందే. ఆ సమయంలో అన్ని వర్గాల ప్రజల ఆదాయం పెరుగుతుంది. వ్యాపారాల్లో అన్నివర్గాల ప్రజలు ఉంటారనే విషయాన్ని సదరు మతోన్మాద మూఢత్వం ఉన్న వారు తెలుసుకోవాలి.

**ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి ప్రభుత్వంపైనే..**

రంజాన్ నెలలో ఉపవాసం ఉన్న వారికి ప్రత్యేకమైన వస్త్రధారణ ఉండదు. కాబట్టి వారికి అభ్యంతరం ఏమి ఉండదు. అయ్యప్ప స్వాములకు భిక్షకు, పూజలకు సంబంధించిన అనుమతి ప్రతి ప్రభుత్వం ఇస్తుంది. మాల ధరించి విధులు నిర్వర్తించేవారు అనేకం ఉన్నారు. మైనారిటీ వర్గాలు, బలహీనవర్గా లు పండుగ జరుపుకుంటుంటే సహకరించే వారు అధిక శాతం హిందువులే. అయ్యప్ప మాల వేస్తే సస్పెండ్ చేసారని నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తుంది. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీపై ప్రతి పక్షాల మాదిరిగా విరుచుకుపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి ప్రభుత్వంపైనే విషం చిమ్ముతున్న సదరు మహిళ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పైన బిజేపి భావజాలం మారుతుంది. అన్నివర్గాల ప్రజలను కలుపుకొని పోవాలని మతోన్మాద పార్టీల్లో సైతం చర్చ జరుగుతుంది. దేశాభివృద్ధిలో అందరి పాత్ర ఉండేలా దేశాన్ని తల ఎత్తుకుని ముందుకు నడిపే విధంగా అన్ని పార్టీలు యోచిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఓ వర్గానికి మేము మా పార్టీ వ్యతిరేకం కాదని, ఓ పార్టీకి మాత్రమే వ్యతిరేకం అని స్టేట్మెంట్ ఇచ్చి, ఆ వర్గానికి కార్పోరేట్ టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నారు. రాజకీయ పార్టీలకు లేని దురద ఖమ్మంలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కువైంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, అశాంతి నెలకొల్పి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. సదరు ఉద్యోగిని విధుల్లో నుంచి తొలగించి ఇతరులకు హెచ్చరికలు జారీచేయాలి.



# కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్‌లో విలీనం చేయాలి

- ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ డిమాండ్
- బోర్డు మీటింగ్‌ను బహిష్కరించిన ఎమ్మెల్యే
- రిలే దీక్షకు ప్రజల మద్దతు... కేంద్ర బీజేపీ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** కంటోన్మెంట్ బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ డిమాండ్ చేశారు. గత 6 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ వ్యవస్థతో నడుస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. బుధవారం నామినేటెడ్ సభ్యురాలి ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన కంటోన్మెంట్ బోర్డు సమావేశాన్ని బహిష్కరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ... కంటోన్మెంట్ మెర్జర్ మూవ్‌మెంట్ నినాదంతో ఇటీవల 8 రోజుల రిలే నిరాహార దీక్ష చేశానని, దానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారని చెప్పారు.
దీక్ష అనంతరం నియోజకవర్గంలోని మేధావులు, కాలనీ-బస్తీల పెద్దలు, కవులు, కళాకారులతో సమావేశమై వారి అభిప్రాయాలు సేకరించామని, ఆ సమావేశంలోనే జాక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ మెర్జర్ మూవ్‌మెంట్ వివిధ రూపాల్లో కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజల బలమైన కోరికను బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్‌ను కలిసి కేంద్ర ప్రభుత్వం, రక్షణ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పానని, కంటోన్మెంట్ ప్రజల ప్రాథమిక హక్కైన ఓటు హక్కును వినియోగించుకునేలా బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్‌తో వినతిపత్రం అందజేసి బోర్డు సమావేశాన్ని బహిష్కరించానని ఎమ్మెల్యే వివరించారు.

# కార్మిక సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ

**గంభీరావుపేట ఫిబ్రవరి 18(జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం బుధవారం రోజు ముచ్చర్ల గ్రామం లోని కార్మిక సిబ్బందికి సబ్బులు సరుపులు కొబ్బరి నూనె షాంపు లు డెటాల్ మొదలగు నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ ఉపసర్పంచ్ కొల రాజు వార్డ్ సభ్యులు గొండ్లే తిరుపతి, గాడిచర్ల రాకేష్, అవునూరి కృష్ణ, గాధం శ్రీ విద్య గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొనడం జరిగింది




# గీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో వున్న కల్లుగీత కార్మిక కుటుంబాలను ఆదుకునేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, తక్షణమే గీత కార్మికు లు, కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందిచాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఐదు లక్షలకు పైగా కల్లుగీత కార్మిక కుటుంబాలు ఉన్నాయనీ, గత రెండు సంవత్సరాల కాలంలో చెట్లెక్కి కిందపడి వృత్తికి దూరమైన కార్మికులు 850 మంది ఉన్నారనీ అన్నారు. అందులో 140 మంది చనిపోయారనీ, మరో 170 మంది శాశ్వతంగా వికలాంగులయ్యారని చెప్పారు. ప్రభుత్వం వారికి ఇస్తామన్న ఐదు లక్షల రూపాయలు ఇప్పటివరకు అందించలేదని మొత్తంగా14 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ హామీ ప్రకారం ఎక్స్‌గ్రేషియా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామన్న నేటికీ అమలు చేయడం లేదనీ అన్నారు. దీంతోపాటుగా నీరాకేఫ్‌ను అభివృద్ధి చేసి ఆ కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే బాధ్యతను నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. మంగళవారం రోజు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున దీక్షా కార్యక్రమం నిర్వహించి ఆందోళన చేశారనీ, కార్మికుల పోరాటానికి సిపిఎం మద్దతు తెలియజేస్తుంద న్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ఐదు లక్షల నుండి పది లక్షల ఎక్స్ గ్రేషియా అమలు చేయాలని, 14 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రు.4000 కు పెంచాలన్నారు. నీరా, తాటి, ఈత ఉత్పత్తులను అభివృద్ధి చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ బడ్జెట్లో 5000 కోట్ల రూపాయలు కేటాయించడానికి ముఖ్యమంత్రి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో కార్మికులు చేసే పోరాటాలకు పూర్తిగా మద్దతునిస్తూ.. అవసరమైతే ప్రత్యక్ష పోరాటాలకు సిపిఎం పార్టీ సిద్ధమవుతుందని తెలిపారు.

## సైబరాబాద్‌లో 4వ తెలంగాణ పోలీస్ క్రీడోత్సవాలు వైభవంగా

# 33 జిల్లాల నుంచి 2,532 క్రీడాకారులు





- డీజీపీ శివధర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభం
- అరైవ్ అలైవ్, మహిళా ప్రాతినిధ్యం ప్రత్యేక ఆకర్షణ
- జాతీయ స్థాయి విజేతలకు భారీ బహుమతులు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర 'పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026' శుక్రవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసు అధికారులు, క్రీడాకారుల నుండి గౌరవ వందనం అందుకు న్నారు. సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించారు. డీజీపీ గాలిలోకి గన్ ఫైర్ చేసి, బెలూన్లు ఎగురవేశారు. డీజీపీ మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ-మున్సిపల్ ఎన్నికల బందోబస్తు, సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు నిబద్ధతతో నిర్వహించారని గుర్తు చేశారు. క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు నాయకత్వ లక్షణాలు, క్రీడా స్ఫూర్తి, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం పెరగాలని, గెలుపోటములకంటే క్రీడాస్ఫూర్తి, పరస్పర గౌరవం ముఖ్యమని పేర్కొన్నారు. సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ 33 జిల్లాల నుంచి 2,532 మంది క్రీడాకారులు (300 మంది మహిళలు) పాల్గొనడం గర్వకారణమన్నారు. వచ్చే నెల సైబరాబాద్ వేదికగా అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం వహిస్తుందని తెలిపారు. 31 క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని, మహిళలకు 14 ఈవెంట్స్ ఉన్నాయ న్నారు. జాతీయ స్థాయి విజేతలకు గోల్డ్ మెడల్‌కు 3 లక్షలు, సిల్వర్‌కు 2 లక్షలు, బ్రాంజ్‌కు లక్ష నగదుతోపాటు ఇంక్రిమెంట్లు అందజేస్తున్నట్లు వివరించారు. స్పోర్ట్స్ ఐజి డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ అంతర్జాతీ య వేదికలపై రాణించిన పి. కృష్ణారావు, డి. సంజీవ్ కుమార్, గోపాల్ కృష్ణ, ఎం.డి. బాబా, అవెను గోపాల్, ఎస్. జయరాం (అర్జున అవార్డు గ్రహీత), కె. లావణ్యలను పతకాలతో సన్మానించారు. జోగులాంబ, చార్మినార్, యాదాద్రి, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి, కాళేశ్వరం జోన్లు, హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, మల్కాజిగిరి కమిషనరేట్లు, ఈగిల్ ఫోర్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, సిఐడి, ఐటీ అండ్ కమ్యూనికేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ తదితర విభాగాలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా, అగ్నిమాపక డిజి విక్రమ్ సింగ్ మాన్, లా అండ్ ఆర్డర్ ఏడిజిపి మహేష్ మురళి భగవత్, ఆపరేషన్ గ్రేహౌండ్స్ ఏడిజిపి డాక్టర్ అనిల్ కుమార్, ఇంటలిజెన్స్ ఏడిజిపి విజయ్‌కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ పౌర సేవలు ఇక ఒకే వేదికపై

# 'మైక్యూర్' యాప్ ప్రారంభం

- అన్ని ఫిర్యాదులకు ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫారం
- రియల్‌టైమ్ ట్రాకింగ్‌తో వేగవంతమైన పరిష్కారం
- పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలనకు కొత్త అడుగు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18(జనం సాక్షి) :** సాంకేతికత దన్నుగా నగర పాలనను మరింత బలోపేతం చేస్తూ, పౌర కేంద్రిత సేవలకు ప్రాధాన్యం ఇస్తూ జీహెచ్ఎంసీ 'మైక్యూర్' (వీఎజఖ=జు) యాప్‌ను ప్రారంభించింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న 'మైజీహెచ్ఎంసీ' యాప్‌కు బదులుగా రూపొందించిన ఈ యాప్ ద్వారా అన్ని పౌర ఫిర్యాదు సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొచ్చారు. సానిటేషన్ నుంచి టౌన్‌ప్లానింగ్ వరకు అన్ని సేవలు ఈ యాప్‌లో లభిస్తాయి. వినియోగదారులకు అనుకూలమైన ఇంటర్‌ఫేస్, ఫిర్యాదులపై తక్షణ స్థితిగతుల సమాచారం, పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం వంటి సదుపాయాలతో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పడమే లక్ష్యమని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. పౌరులు నేరుగా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. వాటి పరిష్కార స్థితిని యాప్ ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకునే వీలుంటుంది. ఫీల్డ్ స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయం సాధించేలా బ్యాక్‌ఎండ్ వ్యవస్థను అనుసంధానించారు. కేంద్రీకృత డ్యాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షణ సులభమవడంతో పాటు పనితీరు అంచనా వేయడంలో ఇది దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇది 'వన్ స్టాప్ సొల్యూషన్'గా పనిచేస్తుందని, కార్యాలయాలకు ప్రత్యక్షంగా వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని వివరించారు. నగర ప్రజలు 'మైక్యూర్' యాప్‌ను ఆండ్రాయిడ్ (గూగుల్ ప్లే స్టోర్), ఐఓఎస్ (యాప్ స్టోర్) వేదికలపై డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలు నమోదు చేసి వేగవంతమైన, పారదర్శక పరిష్కారానికి సహకరించాలని జీహెచ్ఎంసీ కోరింది.

*హైదరాబాద్ : వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రీన్ సిటీ కాలనీలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళను కత్తులతో మాజీ కిరాతకంగా పొట్టనపెట్టుకున్నాడు. వనస్థిలిపురంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న వివాహితను మహేష్ అనే వ్యక్తి కత్తితో పొడిచి చంపాడు. అడ్డుకునేందుకు వెళ్లిన స్థానికులను పెట్రోల్ పోసి అంటిస్తానని బెదిరించాడు.*



# టిడబ్ల్యూజేఎఫ్ స్టేట్ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టీడబ్ల్యూజెఎఫ్)స్టేట్ డైరీని బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కన్వింగ్ కమిటీ సభ్యులు మిద్దెల సత్యనారాయణ,ఫెడరేషన్ నాయకులు మల్లేష్, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు కుల పత్రంతో గెలిచిన

# నీలం శ్వేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- నీలం శ్వేతా బాలకిషన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ 23వ అభ్యర్థి చెనమోని చంద్రకళ యాదగిరి ముదిరాజ్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18(జనం సాక్షి) :** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి తప్పుడు కుల పత్రంతో ఇబ్రహింపట్నం మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన నీలం శ్వేత బాలకిషన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని చెనమోని చంద్రకళ యాదగిరి ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు, ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ కు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికలలో 23వ వార్డు బిసి మహిళ కు రిజర్వేషన్ కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ ఎన్నికలలో నాతో పాటు 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన నీలం స్వేత భర్త బాలకిషన్ ఈ అభ్యర్థి అసలు కులం ఒసి కాపు సామాజిక వర్గానికి చెందిన కుటుంబం పొలనాటి స్వేత తండ్రి లేట్.పి.డి.ప్రసాద్, తల్లి పేరు పొలనాటి వెంకట లక్ష్మి, ఈ అభ్యర్థి పేరు నీలం స్వేత ఇబ్రహింపట్నం నివాసి, ఈ అభ్యర్థి ప్రేమించి బిసి కులస్థుడిని కులాంతర వివాహం చేసుకున్నది. ఆమె అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా ఉద్దేశపూర్వకంగా బిసి కుల దృవీకరణ పత్రం పత్రం పొంది, ఎన్నికలలో పోటీ చేయడం జరిగింది. ఈ వ్యవహారంలో పురపాలక స్థాయిలో ఎటువంటి విచారణ చేయకుండా, బిసి కుల దృవీకరణ పత్రం ఇచ్చిన అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని భారత రాజ్యాంగం పరిధిలో పని చేసే ఎన్నికల అధికారులను తప్పు దోవ పట్టించి తప్పుడు పత్రాలతో గెలుపొంది రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన వీరిపై తక్షణమే విచారణ జరపి పదవి నుండి తొలగించి ఆ స్థానంలో నన్ను ఇబ్రహింపట్నం మున్సిపాలిటి 23వ వార్డు కౌన్సిలర్ గా అధికారికంగా ప్రకటించగలరని తెలిపారు. అప్పటి వరకు వీరి ద్వారా ఇబ్రహింపట్నం మున్సిపాలిటిలో 23వ వార్డు పరిధిలో ఎటువంటి అధికారిక వ్యవహారాలు జరుపకుండా తక్షణమే ఆదేశాలు ఇవ్వగలరని, అలాగే వీరు చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడినందున వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం కోరారు.

# జైత్వారం ప్రాధమిక పాఠశాలలో చెట్లు నరికివేత

## చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి : జైత్వారం గ్రామస్థులు



**మహేశ్వరం, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రజలకు,విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. దీనికి విరుద్ధంగా కందుకూరు మండలం జైత్వారం ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఉన్న పచ్చని చెట్లు నేలమట్టం అయ్యాయి.పచ్చని చెట్లపై గొడ్డలి వేటు పడింది.స్థానిక సర్పంచ్ బైరి కొండల్ రెడ్డి ప్రధానోపాధ్యాయుడికి ఎలాంటి సమాచారం అందించకుండానే ప్రైవేట్ వ్యక్తుల చేత భారీ చెట్లను నరికి వేశారాని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.బుధవారం నేలమట్టం చేసిన చెట్లను ట్రాక్టర్లో తరలిస్తుండగా జైత్వారం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు పాఠశాలకు చేరుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి అనుమతులు లేకుండా భారీ వృక్షాలను కొట్టివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డిని వివరణ కోరగా... పాఠశాల ఆవరణలో ఉన్న చెట్ల వల్ల పురుగులు వస్తున్నాయని,విద్యార్థులు మధ్యా హ్న భోజనం చేసి పురుగులు పడుతున్నాయని ప్రధానోపాధ్యాయుడు సమాచారం తెలిపారన్నారు. ప్రధానోపాధ్యాయుడు సమాచారం అందించడంతోనే చెట్లను నేలమట్టం చేశామని జైత్వారం సర్పంచ్ బైరి కొండల్ రెడ్డి అన్నారు.ఎంఈవో నర్సింహను వివరణ కోరగా తనకు చెట్ల కొట్టివేతపై ఎటువంటి సమాచారం లేదు.ప్రధానోపాధ్యాయుడు అందుబాటులో లేడు, లీవులో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న చెట్లను ఎవ్వరు కూడా నరకకూడదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరికిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పుల్లారెడ్డి, వెంకటేష్, బక్కరాజు, ఓర్సు శంకర్, సిద్దు, పాండు, మహేష్, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును అంధకారంగా మార్చొద్దు





- ప్రైవేట్ బ్యాంకుకు డిఆర్‌టితో నోటీసులు ఇచ్చాం
- విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దు
- మీడియా ముఖంగా సెయింట్ పాల్స్ యాజమాన్యం ఎనోక్ పాల్ స్పష్టం

**ఆర్మూర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేయొద్దని సెయింట్ పాల్ హై స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.ఓ ప్రైవేట్ బ్యాంకు లోన్ రికవరీ పేరిట పాఠశాల భవనాన్ని జప్తు చేస్తున్నారన్న విషయం తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చేరుకున్నారు.పాఠశాల యాజమాన్యం, ప్రైవేట్ బ్యాంకు ఆర్థిక లావాదేవీలు కోర్టులో చూసుకోవాలని విద్యార్థులకు పరీక్షల సమయం సమీపిస్తున్నందున విద్యార్థుల జోలికి రాకూడదని తల్లిదండ్రులు నిరసన చేపట్టారు.పేదలకు అండగా నిలుస్తున్న సెయింట్ పాల్ స్కూల్ కు తాళం వేయడం సరికాదన్నారు.విద్యార్థులు,హాస్టల్ పిల్లలు ఉంటున్న స్కూల్ ప్రాంగణంలోకి పోలీసులు చేరుకోవడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు.


**విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన గురి కావద్దు :**

క్రెడిట్ స్కోర్ ఆధారంగా అవసరంలేని మొత్తాన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ లోన్ ఇచ్చిందని సెయింట్ పాల్స్ స్కూల్ యాజమాన్యం ఎనోక్ పాల్ స్పష్టం చేశారు.వాయిదాల వారీగా చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లిస్తున్నప్పటికీ ప్రైవేట్ బ్యాంకు ఫ్లోటింగ్ రేటు వడ్డీతో అదనపు డబ్బులను వసూలు చేసిందని చెప్పారు.ఇదే విషయాన్ని ప్రైవేట్ బ్యాంకు వారిని వివరాలు కోరగా దాటా వేస్తూ ఉండడంతో పొంతన లేని సమాధానాలు చెబుతూ ఇబ్బందులకు గురి చేశారని మాట్లాడారు. ప్రైవేట్ బ్యాంకు ఆగడాలను చట్టపరంగా ఎదుర్కొనందుకే రుణ రికవరీ ట్రిబ్యునల్ కోర్టులో పిటిషన్ వేశామన్నారు. రుణ రికవరీ ట్రిబ్యునల్ కోర్టు ప్రైవేటు బ్యాంకుకు మార్చి 12 లోపు హాజరుకావాలని నోటీసులు జారీ చేసామన్నారుడిఆర్టి ఇచ్చిన నోటీసులను ప్రైవేట్ బ్యాంకు వారు బేఖాతరు చేస్తూ,అనవసర రాద్ధాంతం చేసేందుకు తప్పుడు ఆధారాలతో కోర్టు నోటీసులు ఉన్నాయని చెప్పి స్కూల్ ను సీజ్ చేసేందుకు ప్రయత్నించారన్నారు.ముందస్తు సమాచారం ఇవ్వకుండా పదిహేను రోజుల ముందు తమకు నోటీసులు జారీ చేయకుండా పాఠశాల కార్యాలయానికి తాళం వేశారన్నారు.ఈ విషయంలో అనవసర రాద్ధాంతం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వమని వారు వివరించారు. ఈ సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ భానోదయ, పాఠశాల కుటుంబ సభ్యులు సేసిలియా ఎనోక్, కేథరిన్ పాల్ ఉన్నారు.





# జడ్పీ పీఠంపై వినయ్‌రెడ్డి గురి?



**ఆర్మూర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**

నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లో ఎప్పుడు హాట్ టాపిక్‌గా ఉండే ఆర్మూర్ ప్రాంతంలో మరొక కొత్త చర్చ కొనసాగుతోంది. జిల్లా రాజకీయాలకు కేంద్ర బిందువైనా ఆర్మూర్ నుండి మరో నేత జిల్లా పరిషత్ పీఠం మీద కన్ను వేసినట్టు తెలుస్తుంది. గత మూడు పర్యాయాలు వివిధ పార్టీల నుంచి స్థానికంగా ఎమ్మెల్యే బరిలో నిలిచిన ప్రస్తుత ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తాజాగా రానున్న పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ పీఠంపై కన్నేసినట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు.ఇదే క్రమంలో అధిష్టానాన్ని ఒప్పించేందుకు అగ్రస్థాయి నేతలను సైతం వినయ్ రెడ్డి ప్రసన్నం చేసుకుం టున్నట్లు పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తన వర్గానికి చెందిన నేతలను బరిలో కి దించేందుకు పావులు కలుపుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సైతం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏ నియోజకవర్గంలో లేనంతటి స్థాయిలో ఆర్మూర్ నియోజకవర్గంలో అత్యధిక సర్పంచులను గెలిపించి పైచేయి సాధించిన వినయ్ రెడ్డి రానున్న పరిషత్ ఎన్నికలపై కూడా ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్టు సమాచా రం. ఇదే తరుణంలో గ్రామస్థాయిలో ఎంపీటీసీ సభ్యులను గెలిపించేందుకు ఓవైపు గెలుపు గుర్రాలను పరిశీలిస్తున్న సమయంలో ఆర్మూర్ మండలం నుండి జిల్లా పరిషత్ సభ్యులు ఎలాగైనా అధిష్టానం ఆశీస్సులతో జిల్లా పీఠంపై బాగా వేసేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం వినయ్ రెడ్డి తన సతీమణి బరిలో దించి మున్సిపల్ చైర్మన్ యోచించినప్పటి కీ అందుకు రాజకీయ సమీకరణలు తారుమారు కావడం తో ఎలాగైనా జిల్లా పరిషత్ కైవసాన్ని చేసుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు రాజకీయ చర్చ కొనసాగుతోంది.మరి వినయ్ రెడ్డి భవిష్యత్తులో ఎలా అడుగు వేసి విజయం సాధిస్తారో వేచి చూడాల్సిందే.

# భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**ఆర్మూర్,ఫిబ్రవరి 18 ( జనంసాక్షి):** ఆర్మూర్, నందిపేట్ మండల కేంద్రాలలో గల భవిత సెంటర్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంను తనిఖీ చేసి, నిర్వహణ తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి కరచాలనం చేస్తూ, వారికి చాక్లెట్లు పంచి పెట్టారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని గాయపర్చే పదునైన వస్తువులు వంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. యాక్టివిటీ రూమ్, థెరపీ రూమ్, టాయిలెట్స్, ఆఫీసు గదితో పాటు భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నందిపేట్ మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న భవిత సెంటర్ ను సందర్శించారు. పనులను వేగంగా, నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాంపు వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు జి.రవి, ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.


# రంజాన్ శాంతియుతంగా జరుపుకోవాలి

- కేసు ఫైళ్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ
- వేసవి గస్తీ ముమ్మరం - ఆస్తి రక్షణే లక్ష్యం
- అరైవ్ అలైవ్‌తో రోడ్డు ప్రమాదాల నివారణ





**కామారెడ్డి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యమని, నేరాల నియంత్రణే ధ్యేయంగా పనిచేస్తామని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో కలిసి సమీక్షించారు. కేసు ఫైళ్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ తీవ్ర నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, పారదర్శక విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల ఆస్తి రక్షణే లక్ష్యంగా రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని, దొంగతనాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్‌లను గుర్తించి సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను సరిదిద్దాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. రానున్న రంజాన్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్‌హెచ్‌ఓలు ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలు తెలుసుకోవాలని, విలేజ్ పోలీస్ అధికారులు ముందస్తు సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచి, బ్లూకోల్ట్స్, నైట్ పెట్రోలింగ్ సిబ్బంది పాపిలోన్ డివైస్ ద్వారా అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని ఆదేశించారు. మహిళా భద్రత, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీసీయస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధ భరించ లేక వ్యక్తి ఆత్మహత్య

**సైదాపూర్ ఎస్ఐ కొప్పుల స్వాతి**

**సైదాపూర్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సైదాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై కొప్పుల స్వాతి తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బత్తుల రమేష్(45) కూతురు చదువు కొరకు, ఇంటి అడుగు స్థలం కొరకు అప్పులు తీసుకొచ్చాడు.అప్పులు ఎక్కువ కావడంతో . ఈ విషయాన్ని తరచూ తన కుటుంబసభ్యులతో చెబుతూ బాధపడేవాడు. మంగళవారం రాత్రి పది గంటల సమయాన బయటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు బుధవారం ఉదయం 7:30 గం లకు గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు రమేష్ కుటుంబసభ్యులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# 50వ డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిది

**డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తా : కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 ( జనంసాక్షి) :** కరీంనగర్ కార్పొరేషన్ 50 వ డివిజన్ ప్రజలు తనపై విశ్వాసం, నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో అందించిన విజయం జీవితంలో మర్చిపోలేనిదని, డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం కృషిచేసి ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తానని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఎన్నికల్లో విజయాన్ని అందించిన 50వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. బుధవారం రోజున కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలు ప్రాంతాల్లో ప్రముఖులు బోయిన్పల్లి ప్రవీణ్ రావును అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ... 50వ డివిజన్ ప్రజలు ఎన్నికల్లో తనపై చూపిన ప్రేమ, అభిమానం స్పష్టంగా ఎన్నికల్లో కనిపించిందని, ప్రజలు ఆశీర్వదిస్తేనే కార్పొరేటర్‌గా విజయం సాధించానని తెలిపారు. డివిజన్ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఆన్‌లైన్ బుకింగ్ ఇబ్బందులు

# రైతుల నిరసన

- స్మార్ట్‌ఫోన్, ఓటీపీలతో ఆగం అవుతున్న అన్నదాతలు
- సర్వర్ సమస్యలు, పొద్దాంతా వేచి ఉండాల్సిన పరిస్థితి

**గంభీరావుపేట, ఫిబ్రవరి 18:** గతంలో మాదిరిగా పంటలకు ఎరువుల దుకాణంలో నేరుగా యూరియా బస్తాలు అందించాలని బుధవారం గంభీరావుపేట మన్ గ్రోమోర్ దుకాణం వద్ద రైతులు నిరసన తెలిపారు. స్మార్ట్‌ఫోన్, బుకింగ్, ఓటీపీ పేరిట అన్నదాతలు ఆగం అవుతున్నారని వాపోయారు. నేరుగా దుకాణం వద్దకు వచ్చి ఆటోలో యూరియా తీసుకెళ్లే సౌలభ్యం ఎటు పోయిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటి, రెండు బస్తాల కోసం స్మార్ట్ ఫోన్ పట్టుకుని ఓటీపీ వచ్చిన తర్వాత మండలంలో స్టాక్ ఉన్నా దుకాణాన్ని ఎంచుకుని బుక్ చేయాల్సిన కష్టాలు రైతులకు దూరం చేస్తున్నాయని విమర్శించారు. బుక్ చేసుకున్న ఐడీ నంబర్ ఆధారంగా దుకాణానికి వెళ్తే సర్వర్ సమస్యలు, ఆన్‌లైన్ రాకపోతే పొద్దాంతా అక్కడే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని రైతులు మొరపెట్టుకున్నారు. ప్రకృతిని నమ్ముకుని ఆరుగాలం కష్టపడుతున్న అన్నదాతలకు ఆన్‌లైన్ కాకుండా ఆఫ్‌లైన్ పద్ధతిలో యూరియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసనలో రైతులు గట్టిగా ఆందోళన వ్యక్తం చేస్తూ ఆఫ్‌లైన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్.



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని, ఆయన కృషి వల్లే నగర మేయర్ పీఠం దక్కిందని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ అన్నారు. నగరంలోని గీతాభవన్లో బుధవారం రోజు సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బండి సంజయ్ పై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరొపణలను ఖండించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమై అడ్డంకులు సృష్టించిన నగర ప్రజలు బీజేపికే అవకాశం ఇచ్చారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను నగర ప్రజలు తీరస్కరించడం వల్లే అడ్డంకులు సృష్టించిన నగర ప్రజలు బీజేపికే అవకాశం ఇచ్చారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను నగర ప్రజలు తీరస్కరించడం వల్లే 3వేల మెజార్టీతో బయట పడ్డారని మున్సిపల్ ఎన్నికల్లోను ఈ పార్టీని ప్రజలు ఆదరించడంలేదనడానికి ఫలితాలే నిదర్శనం అన్నారు. అవినీతి అక్రమాలకు పెంచి పోశిస్తున్న గంగులతో పాటు బీఆర్ఎస్ దుకాణం మూతపడ్డట్లేనని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మంజూరు చేసిన స్మార్ట్ సిటీ నిధులతో డిప్యూటీ మేయర్ సునీల్రావు నగరాన్ని అభివృద్ధి చేసారని అన్నారు. నగరాన్ని మరింత అభివృద్ధి చేయడానికి బీజేపి కార్పోరేటర్లు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సోమిడి వేణుప్రసాద్, వంగల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఫిబ్రవరి 28 వరకు పన్నులు

# పూర్తిగా వసులు చేయండి

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు,నల్ల పన్నుల వసూళ్లలో వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటి స్థానం నిలిచిందని, అదే మాదిరిగా ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెల 28వరకు పన్నుల వసూళ్లు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ జమ్మికుంట మున్సిపాలిటీ టాప్ 5 స్థానంలో ఉందని ఈ నెల 28వరకు కష్టపడితే పన్నులు వసూళ్ళు పూర్తి చేయవచ్చన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో మూడు కోట్ల ఇంటి పన్ను వసూళ్లు చేసినందుకు గాను సి.డి.ఏం.ఎ నుండి నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పుడు అదే మాదిరిగా పన్నులు వసూళ్ళు చేసి మరికొన్ని నిధులు మంజూరు చేసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు.గతంలో ప్రజలు, మున్సిపల్ సిబ్బంది,ప్రజా ప్రతినిధుల సహకారంతో పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచామని, ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేయడంలో ప్రజలు,ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.అనంతరం పన్నుల వసూళ్ళు 100శాతం పూర్తి చేసిన మొదటి వార్డు ఆఫీసర్ జి.పోచంను ఆయన అభినందించారు. పన్నుల వసూళ్లలో సహకరిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ వికాస్,జె.ఏ.ఓ రాజశేఖర్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్,రాజ్ కుమార్,దీపిక,రెవెన్యూ అధికారి భాస్కర్,సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

**కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, అక్క వివాహం ఆందోళనతో తీవ్ర మనస్తాపం**

**బోయినపల్లి, ఫిబ్రవరి 18 (జనం సాక్షి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామ అమ్లెట్ గ్రామం దుబ్బపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. రామంచ సంజయ్ (18) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంజయ్ హైదరాబాద్‌లోని అవంతి కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో కళాశాల ఫీజులు చెల్లించలేక గత మూడు నెలలుగా ఇంటి వద్దే ఉన్నట్లు తెలిసింది. కుటుంబ ఆర్థిక సమస్యలు, అక్క వివాహం విషయమై తీవ్ర మనస్తాపానికి లోనవుతున్నాడని తండ్రి రామంచ అశోక్ తెలిపారు.ఈ క్రమంలో బుధవారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో చిన్న విషయంపై తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురైన సంజయ్ ఇంట్లో ఫ్యాన్‌కు టవల్ కట్టి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడనీ. కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి రామంచ అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

# కరీంనగర్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

- బాధ్యతతో పని చేస్తాం... కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం
- వారంలో ఒక రోజు డివిజన్‌లో పర్యటిస్తా..
- 66వ డివిజన్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మేయర్ కోలగని శ్రీనివాస్ వ్యాఖ్యలు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** బిజెపి పై నమ్మకంతో కరీంనగర్ నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పజెప్పిన పట్టణ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తు న్నామని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో పనిచేస్తామని, డివిజన్ సమస్యల పరిష్కారం కోసం వారంలో ఒక రోజు డివిజన్ లో పర్యటిస్తనని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మేయర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ పట్టణం 66 డివిజన్లో 13.5 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ వంగల పవన్ లతో కలిసి మేయర్ కోలగని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ... కరీంనగర్ ప్రజలు తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. నగర అభివృద్ధి కోసం కరీంనగర్ పట్టణ ప్రముఖులు, ప్రజల సూచనలు, అభిప్రాయాలను, సలహాలను పరిగణలోకి తీసుకొని ముందుకు కొనసాగుతామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో నగరాన్ని మరింత అభివృద్ధి చేసే ఆలోచనతో ఉన్నామని, గతం కంటే మెరుగైన స్థితిలో కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి దిశలోకి తీసుకు వెళ్లడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థలోని 66 డివిజన్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని, ప్రజలకు రోడ్లు, డ్రైనేజీల సమస్య లకు విముక్తి కల్పించే లక్ష్యంతో సంకల్పంతో ఉన్నామన్నారు. కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలో నెలకొన్న సమస్యలపై ప్రధాన దృష్టి సారించి, సాధ్యమైనంతవరకు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. చెత్త సేకరణ, పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి డివిజన్ కు తాగునీటి కొరత రాకుండా చూస్తామన్నారు. నగరపాలక సంస్థలో ప్రజలకు అవసరమయ్యే పనులు త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు వంగల పవన్, గుగ్గిలపు రమేష్, సోమిడి వేణు ప్రసాద్, బండ రమణారెడ్డి, కె పీ చంద్ర, శ్రీనివాస్, తాటి ప్రభావతి, కన్న కృష్ణ, బిజెపి మీడియా కన్వీనర్ కటకంలోకేష్, నాయకులు చిట్టి కరుణాకర్ సురేష్, లడ్డు ముందడ, తనకు సాయి కృష్ణ , కైలాస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లక్ష్మిగూడలో చదరపు గజం రూ.51 వేలు

- హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన
- హాట్ కేకుల్లా అమ్ముడైన 14 ప్లాట్లు
- హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల ఆదాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మిగూడలోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన లభించింది. ఇక్కడి 14 ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు ఈ నెల 2 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 49 మంది కొనుగోలుదారులు పాల్గొనగా ప్లాట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. ఈ భూముల చదరపు గజానికి రూ. 32 వేల ను కనీస ధరగా నిర్ధారించగా, వేలం పాటలో గరిష్టంగా చదరపు గజం రూ.51 వేలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 14 ప్లాట్ల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల మేర ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు. హౌసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జుక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ భూముల విక్రయాల్లో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలకగా, సగటున చదరపు గజం భూమి రూ. 44,285 ధర పలికింది.

# రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

- రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్
- రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం
- 2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా
- అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని, స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా..తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

# 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి
- 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

# వనస్థలిపురంలో దారుణ ఘటన

- విడాకులు తీసుకున్న భార్యను హత్య చేసిన దుండగుడు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : హైదరాబాద్ వనస్థలిపురం గ్రీన్ సిటీ కాలనీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సునీత (30)ను ఆమె మాజీ భర్త మహేష్ అత్యంత కిరాతకంగా హత్య చేయడం కలకలానికి గురిచేసింది. పోలీసులు కథనం ప్రకారం.. సునీత కొన్ని రోజుల క్రితమే మహేష్‌కు విడాకులు ఇచ్చి రెండో వివాహం చేసుకుంది. దీంతో మాజీ భర్త లేపేసేందుకు ప్లాన్ వేశాడు. దీంతో తాజాగా మహేష్ రెండు కత్తులు, పెట్రోల్ డబ్బాతో సునీత ఇంట్లోకి చొరబడ్డాడు. ముందుగా ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం కత్తులతో తీవ్రంగా గాయపరిచాడు. పూలకుండీతో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. సునీత రక్తపు మడుగులో పడిఉండగా, మహేష్ అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. పరారీలో ఉన్న మహేష్‌ను కొద్ది గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. విడాకులు తీసుకుని మరో వివాహం చేసుకోవడాన్ని సహించలేకపోయిన మహేష్ ఈ హత్యకు పాల్పడ్డాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

# నగరంలో పారిశుధ్యానికి పెద్దపీట

- పటిష్టంగా చెత్తసేకరణ పనులు
- ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



హైదరాబాద్, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయా నుసారంగా నివేది కలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు**

రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ఈ మేరకు సచివాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఐ.టి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కమిషనర్ శశాంక, ఐటి శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు పూర్తి స్థాయిలో తగు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. ఇప్పటికే, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పలు మార్లు డేటా సెంటర్ల ఏర్పాటుపై సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేశారని అన్నారు. డేటా కేంద్రాల ఏర్పాటుకు పొరుగు రాష్ట్రాలను మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ లతో పాటు ఉత్తరప్రదేశ్ లలో ఇస్తున్న రాయితీలపై చర్చించారు. డాటా సెంటర్ల ఏర్పాటుకు 100 శాతం గ్రీన్ ఎనర్జీ సోర్స్ సౌకర్యం, కావాల్సిన విద్యుత్ ను బహిరంగ సేకరణ ద్వారా పొందడం, డెడికెటెడ్ పవర్ సప్లై నెట్వర్క్ ఎస్.జి.ఎస్.టి రీ-ఇంబర్సుమెంట్ తదితర అభ్యర్థనలు డేటా సెంటర్ల ఇన్వెస్టర్లు కోరుతున్నందున, ఈ అంశాలపై అధ్యయనం చేయాలని సి.ఎస్ సూచించారు.

# ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

- పునరావాసం కల్పిస్తాం : అల్లూరి జిల్లా ఎస్పీ



పాడేరు, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ- డివిజినల్ ఏరియా కమిటీ మెంటర్ , బద్సే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. s అలాగే సిద్ధాంతాలపై విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్ధాంతాలపై నిరాశ పెరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో తమ కార్యకలాపాల తీవ్రంగా బలహీనపడ్డాయని చెప్పారు. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు - ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చామన్నారు.

# యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

- పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్యయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

# నర్సింగ్ సిబ్బందిని క్రెడిట్ పాయింట్ల పేరుతో వేధించొద్దు

- రిజిస్ట్రేషన్ల రెన్యూవల్ కు 150 క్రెడిట్ పాయింట్ల విధానం రద్దు చేయాలి
- నర్స్ లకు కనీస వేతనం రూ.20 వేలు అమలు చేయాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ (జనంసాక్షి) : నర్సింగ్ సిబ్బంది మనో వేదనను అర్థం చేసుకోవాలని, క్రెడిట్ పాయింట్ల పేరుతో వారిని వేధింపులకు గురి చేయొద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. క్వాలిఫైడ్ నర్స్ ల రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కు ఐదేళ్లలో 150 క్రెడిట్ పాయింట్లు సాధించి ఉండాలని కొర్రీలు పెట్టడం సరికాదన్నారు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఈ నిబంధనలు తెచ్చిన తర్వాత తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ వాటిపై కనీస అవగాహన కల్పించే ప్రయత్నాలు చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో 80 వేల మంది నర్సింగ్ సిబ్బంది తమ రిజిస్ట్రేషన్ల రెన్యూవల్ కు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. క్వాలిఫైడ్ నర్స్ లు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి ఐదేళ్లలో 150 గంటల కంటిన్యూయింగ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ క్రెడిట్ అవర్స్ కలిగి ఉండాలనే నిబంధన తెచ్చినట్టు కూడా చాలా మందికి అవగాహన లేదన్నారు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ తీసుకువచ్చిన ఈ కొత్త నిబంధనపై తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ అవగాహన కల్పించలేదని తనను కలిసిన పలువురు నర్సింగ్ సిబ్బంది వాపోయారని తెలిపారు. 150 రిజిస్ట్రేషన్ లు రెన్యూవల్ చేస్తామంటూ తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ ఉత్తర్వులు ఇవ్వడం పూర్తిగా ఏకపక్షమే. నర్సింగ్ కేవలం వృత్తి మాత్రమే కాదు సేవ చేయడం. కరోనా కాలంలో నర్సింగ్ కాన్ఫరెన్స్ లు నిర్వహించలేదనే విషయం తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఐదేళ్లకు 150 క్రెడిట్ పాయింట్ల విధానంపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో పని చేస్తున్న నర్స్ లకు కనీస వేతనం రూ.20 వేలు అమలు చేస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నర్సింగ్ సిబ్బందిపై వేధింపులు ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# కొలంబోకు సొంత దుడ్లతోనే వెళ్లా

- వైకాపా ఆరోపణలను తిప్పికొట్టిన లోకేశ్

అమరావతి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనకు అంతటి దుస్థితి పట్టలేదన్నారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగతమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్? అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు. శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని తెలిపారు.

# మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ
- క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా ఏర్పాట్లు
- పోటీల ఏర్పాట్లపై అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి టెలికాన్ఫరెన్స్



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కప్-2026లో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. కబడ్డీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దిశానిర్దేశర చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు కబడ్డీ పోటీలు జరుగనుండటంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు సీరియస్‌గా తీసుకోని పనిచేయాలని ఆదేశించారు. మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నిర్వహణ ఉండాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అతిథ్యం, స్టేడియం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు 33 జిల్లాలనుంచి క్రీడాకారులు రానుండటంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే వారికి వసతులు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా చూసుకోవాలని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులను కబడ్డీ పోటీల్లో భాగస్వాములను చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఈ కబడ్డీ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అతిథులుగా హాజరవుతున్నారని, వారందరిని గౌరవించుకోవాలని సూచించారు. పోలీస్, స్పోర్ట్స్, శానిటరీ, మున్సిపల్, విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడూ జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ కబడ్డీ పోటీలను విజయవంతానికి కృషిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా కబడ్డీ పోటీలను సవాల్‌గా తీసుకోని అధికారులతో కలిసి ముందుకుపోవాలని మంత్రి చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా క్రీడల అధికారి, విద్యుత్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవో అధికారులు, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370